

పురాతనమైన సమస్తరోగాలకు
**ఆయుర్వేద చికిత్స**
మూల వ్యాధి, తెల్లమచ్చలు, పక్షవాతములతోపాటు అన్ని రకాల నొప్పులకు వనమూలికలతో వైద్యసేవలు.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాశ్రమాలయము
నారాయణపేట రోడ్డు, ఊట్కూర్ మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తా తరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :25 సంచిక :42 సంపాదకులు: కోటకొండ ఎల్ల విజయరాజు శనివారం 20 జూన్ 2026 పేజీలు :12 వెల రూ5 /-



# నోరు తెస్తున్న..తంటా...

## తలనొప్పిగా మారుతున్న రేవంత్ మాటలు....



**హైదరాబాద్, జూన్ 19:**తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమర్థుడైన వ్యూహకర్త, అంతకుమించి అద్భుతమైన వాగ్ధాటి గల నేత అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్నా, తెలంగాణలో అధికార పగ్గాలు చేపట్టినా.. ప్రత్యర్థులపై తన మాటల ఈటెలతో విరుచుకుపడటంలో ఆయన శైలే వేరు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజకీయ చాతుర్యానికి, వాక్చాతుర్యానికి సమతూగగల ఏకైక నేతగా రేవంత్ రెడ్డి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే, ఇటీవల కాలంలో ఆయన చేస్తున్న కొన్ని వ్యాఖ్యలు, ప్రసంగాలు ఊహించని విధంగా మిస్ ఫైర్ అవుతూ సొంత పార్టీకే ఇరకాటాన్ని తెచ్చిపెడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దూకుడు స్వభావంతో ప్రత్యర్థులను అణచివేయాలని చూసే క్రమంలో కొన్నిసార్లు వివాదాస్పద పోలికలను తెరపైకి తెస్తున్నారు. హైడ్రా విషయంలో హిట్లర్ ప్రస్తావన తీసుకురావడం జాతీయ స్థాయిలో కలకలం రేపింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఒక ముఖ్యమంత్రి, క్రూరత్వానికి మారుపేరైన హిట్లర్ స్ఫూర్తిగా హైడ్రాను ఏర్పాటు చేశానని చెప్పడం అటు ప్రతిపక్షాలు, ఇటు సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ అధిష్టానం సైతం అప్రమత్తమై నష్టనివారణ చర్యలు చేపట్టాల్సి వచ్చింది. చివరికి ఈ వ్యాఖ్యలపై సీఎం వివరణ ఇచ్చుకుంటూ నాలిక్కరుచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా మాట్లాడే క్రమంలో రేవంత్ రెడ్డి కొన్నిసార్లు - మిగతా3లో

# మ్యారేజ్ పై వార్ ఎఫెక్ట్....



**హైదరాబాద్, జూన్ 19:**తెలుగు రాష్ట్రాల్లో శుభకార్యాల సీజన్ మళ్లీ మొదలైంది. అధిక జేష్ట మాసం ముగిసింది. దీంతో శుభకార్యాలు మొదలయ్యాయి. జూలై 9 వరకు వివాహాలు, గృహప్రవేశాలు, శంకుస్థాపనలకు సంబంధించి అనుకూలమైన ముహూర్తాలు ఉన్నాయి. దాదాపు నెల రోజుల తర్వాత మళ్లీ శుభకార్యాల సీజన్ మొదలైంది. ఈనెల 15 నుంచి జూలై 9 వరకు పరిమిత శుభ ముహూర్తాలు ఉండడంతో.. వివాహాలు, గృహప్రవేశాలకు ముహూర్తాలు డిసైడ్ చేస్తున్నారు. జూలై 15 నుంచి ఆషాడమాసం, గురు మూఢం ప్రారంభం అవుతుంది. మళ్లీ ఆగస్టు 15 వరకు ముహూర్తాలు లేవు. మళ్లీ శ్రావణమాసంలోనే ముహూర్తాలు ఉన్నాయి.జూలై 9లోపు వేలాది వివాహాలు నిశ్చయం అయినట్లు తెలుస్తోంది తెలుగు రాష్ట్రాల్లో. జూన్ తో పాటు జూలై నెలలో ఈ ముహూర్తాలు కొనసాగనున్నాయి. ప్రధానంగా జూన్ 19, 20, 21, 22, 24, 25, 26, 27, 28 తేదీల్లో ముహూర్తాలు ఉన్నాయి. మరోవైపు జూలైలో 1, 6, 7, 9 తేదీలు కూడా ముహూర్తాలు ఉన్నట్లు పండితులు చెబుతున్నారు. పరిమిత ముహూర్తాలు కావడంతో అటు పురోహితులు, ఫంక్షన్ హాల్, క్యాటరింగ్ కు విపరీతమైన డిమాండ్ ఉంది. ముఖ్యంగా పురోహితులను ముందే మాట్లాడుకుంటున్నారు.మార్కెట్లో అన్ని రకాల ధరలు పెరిగాయి. దానికి కారణం యుద్ధం గా చూపుతున్నారు. ఇప్పుడు వివాహాలకు సంబంధించిన అన్ని రకాల ధరల పెరుగుదలకు యుద్ధం కారణమని చెబుతున్నారు. డెకరేషన్ తో పాటు ఇతర ఖర్చులు కూడా పెరిగాయి. డీజిల్ తో పాటు పెట్రోల్ ధరలు పెరగడంతో వాహనాల కిరాయి పెంచేశారు. నిత్యవసర వస్తువులతో పాటు కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలు పెరగడంతో.. క్యాటరింగ్ నిర్వాహకులు తమ ధరలను పెంచేశారు. ఇక ప్లేటు భోజనం ధర కూడా పెరిగింది. గతంలో - మిగతా3లో

## రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా

# నవ భారత నిర్మాణం జరగాల్సి ఉంది

**రాహుల్ జన్మదినం సందర్భంగా గాంధీ భవన్ లో కేక్ కట్ చేసిన మహేశ్ గౌడ్**

**నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే రాహుల్ లక్ష్యమని వెల్లడి**

**కార్పొరేట్ పెత్తందారుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తోందని విమర్శ**



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నాంపల్లిలోని కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం 'గాంధీ భవన్'లో వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ భారీ కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ... దేశంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి, సమాన అవకాశాలు కల్పించడమే రాహుల్ గాంధీ ప్రధాన రాజకీయ లక్ష్యమని అన్నారు. "దేశంలో నిరుద్యోగం, - మిగతా3లో

## ఘనంగా యంగ్ ఇండియా

# వెల్కమ్ కిట్స్ పంపిణీ కార్యక్రమం..



**హైదరాబాద్:** ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా వెల్కమ్ కిట్స్ పంపిణీ, డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడంతో పాటు కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రూ.50.73కోట్లతో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అందులో రూ.36.65కోట్లతో వివిధ జిల్లాల్లో మినీ స్టేడియాల నిర్మాణం, క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. రూ.14.08కోట్లతో గచ్చిబౌలి, ఎల్బీ స్టేడియాల్లో బాలబాలికల క్రీడా శిక్షణకు వివిధ అకాడమీలను రేవంత్ ప్రారంభించారు.

**శంకుస్థాపనల వివరాలు..**

రూ.10కోట్లతో రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండల కేంద్రంలో మినీ స్టేడియం నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.10కోట్లతో సంగారెడ్డిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియం ఆధునికీకరణకు కొబ్బరికాయ కొట్టారు. అలాగే రూ.4కోట్లతో నారాయణపేట్ జిల్లా నర్వ - మిగతా3లో

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్:**మినిస్టర్ క్వార్టర్స్ లో కాంగ్రెస్ అగ్ర నాయకులు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించారు. కాంగ్రెస్ నాయకు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి పొన్నం మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే ఒక రాజకీయ నాయకుడు గా మానవతా హృదయం కలిగిన రాహుల్ గాంధీ కు జన్మదిన శుభాకాంక్షలు. భారత్ జోడోయాత్ర ద్వారా దేశ వ్యాప్తంగా అందరూ కలిసి ప్రజాస్వామికంగా ఉండాలని న్యాయ్ చోడో భారత్ జోడో అని ఎటువంటి విద్వేషాలతో బతకద్దని పిలుపునిచ్చిన వ్యక్తి. రాహుల్ గాంధీ గారు బావి భారత జన్ జడ్ ఆకాంక్షల ఘనంగా ప్రధాని కావాలి. రాహుల్ గాంధీ గారు భారతదేశానికి దిశా దశ మారుస్తారు. జిత్నే అబాది ఉత్నే ఇసెదరి అని దేశవ్యాప్తంగా బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని ఆశతో ఎదురు చూస్తున్న సందర్భంలో రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ గారికి జన్మదిన సందర్భంగా వారికి ఆ భగవంతుడు అన్ని రకాల శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. ..

## మధ్యలోకి వస్తే ఖబడ్దార్..

# మళ్లీ వెంటబడి ఓడిస్తాం



**మంత్రి శ్రీధర్ బాబుకు కవిత మాస్ వార్నింగ్**

**సింగరేణి బాయిబాట కార్యక్రమంలో పాల్గొన్న కవిత**

**కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుతామని భరోసా**

**కార్మికులను కలవకుండా పోలీసులు ఆంక్షలు పెడుతున్నారని మండిపాటు**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహించిన సింగరేణి 'బాయిబాట' కార్యక్రమం తీవ్ర రాజకీయ వేడిని రగిల్చింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును టార్గెట్ చేస్తూ తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కార్మికులకు, మాకు మధ్య రావాలని చూస్తే ఖబద్దార్. గతంలో చేసిన తప్పులకే నిన్ను వెంటబడి ఓడించాం. మళ్లీ అదే పునరావృతమైతే వచ్చే ఎన్నికల్లోనూ నిన్ను వెంటాడి మరీ ఓడిస్తాం" అంటూ మంత్రి శ్రీధర్ బాబుకు ఆమె మాస్ వార్నింగ్ ఇచ్చారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా కల్వకుంట్ల కవిత అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు అండర్‌గ్రౌండ్ మైన్‌లోకి దిగి కార్మికులతో ముఖాముఖి మాట్లాడారు. నల్లబొగ్గు బావుల్లో కార్మికులు పడుతున్న కష్టాలను, ప్రాణసంకట పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక కార్మికుడు తను అనుభవిస్తున్న ఇబ్బందులను వివరిస్తుండగా కవిత తీవ్ర చలనానికి లోనై మైన్ లోపలే కంటతడి పెట్టారు. కార్మికులకు తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, హక్కుల సాధన కోసం పోరాడుతామని భరోసానిచ్చారు. అనంతరం బొగ్గు గని వద్ద నిర్వహించిన భారీ గేట్ మీటింగ్‌లో కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, సింగరేణి యాజమాన్యంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర తెలంగాణకు ఆర్థిక వెన్నెముకగా నిలిచిన సింగరేణి సంస్థకు ప్రస్తుత ప్రభుత్వమే పెద్ద విద్రోహిగా మారిందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి దాదాపు రూ. 50 వేల కోట్ల బకాయిలు పెట్టడం వల్లే సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. అధికారులకు ప్రొడక్షన్ టార్గెట్లు పెంచడంపై ఉన్న శ్రద్ధ... - మిగతా3లో

# కార్యకర్తలకు అండగా ఉంటాం : కేటీఆర్



**హైదరాబాద్** : మల్కాజ్‌గిరి లో రౌడీయిజానికి పాల్పడుతున్న నాయకుడికి బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. శుక్రవారం మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్కాజ్‌గిరిలో ఒకడు నేను గూండాను, రౌడీని అంటున్నాడు. నిన్ను కొట్టే రౌడీలు, గూండాలు మా దగ్గర కూడా చాలా మంది ఉన్నారని స్పష్టం చేశారు. ఏ రౌడీ వచ్చినా భయపడ వద్దని అవసరమైతే తానే అక్కడికి వస్తానని భరోసా ఇచ్చారు. పొరపాటున నాయకులు, కార్యకర్తలపై ఏ చిన్న కేసు పెట్టినా విడిపించుకుంటామని కార్యకర్తల్లో జోష్ నింపారు. అడ్డగోలు మాటలు చెప్పి నోటికొచ్చిన హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, 100 రోజుల్లోనే 420 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి 900 రోజులు అయింది. హామీల అమలు ఇంకెప్పుడు చేస్తారని నిలదీశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూసీ రివర్ ఫ్రంట్ కు

# కేంద్రం అనుమతి..

**ధన్యవాదాలు తెలిపిన రేవంత్ రెడ్డి**

**రక్షణ శాఖ భూములు వినియోగించుకునేందుకు కేంద్రం అనుమతి**

**83.81 ఎకరాల డిఫెన్స్ భూమి వినియోగించుకోవడానికి క్లియరెన్స్ ఇచ్చిన కేంద్రం**

**వేగవంతం కానున్న మూసీ ఫేజ్-1 పనులు**



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్టులో ఒక కీలక ముందడుగు పడింది. హైదరాబాద్‌లోని బాపూఘాట్‌ను 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుగా అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే రక్షణ శాఖ భూములను వినియోగించుకునేందుకు వీలుగా కేంద్రం పని అనుమతులు - మిగతా3లో

## సంపాదకీయం

# మళ్లీ తెరపైకి డిలిమిటేషన్

జనాభా ఆధారిత డీలిమిటేషన్ ఫార్ములాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. జనాభా నియంత్రణను పక్కాగా అమలు చేసి, దేశ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నందుకు తమకు సీట్లను తగ్గించి శిక్షిస్తారా? అని చంద్రబాబు నాయుడు, స్టాలిన్ వంటి నేతలు ఇప్పటికే బహిరంగంగానే ప్రశ్నించారు. ఒకవేళ కేంద్రం 50 శాతం పెంపు ఫార్ములాను మొండిగా ముందుకు తీసుకెళ్తే దక్షిణాది పార్టీలు ఖచ్చితంగా వ్యతిరేకిస్తాయి. అయితే, ఒకవేళ ప్రధాని ఆర్థిక సలహా మండలి ప్రతిపాదించిన 'టార్గెటెడ్ అండ్ వెయిటెడ్' పద్ధతిని ప్రవేశపెట్టి.. జనాభా నియంత్రించిన రాష్ట్రాలకు ప్రత్యేక వెయిటేజీ ఇస్తే మాత్రం దక్షిణాది పార్టీలు ఆ ఫార్ములాకు ఓటేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టంగా మారినప్పటికీ, అది అమలు కావాలంటే డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తి కావడం సాంకేతికంగా అత్యంత కీలకం. ఉత్తరాదిలోని ఎస్పీ, ఆర్జేడీ వంటి పార్టీలు కోటాలో కోటా ఓబీసీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ డిమాండ్ చేస్తున్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే డీలిమిటేషన్ బిల్లు, ఒక దేశం, ఒక ఎన్నిక బిల్లు రెండింటికీ పార్లమెంటరీ ఆమోదం పొందాలని ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తున్నది. డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపచేయడానికి ప్రభుత్వం గతంలో చేసిన ప్రయత్నానికి పార్లమెంట్‌లో అవసరమైన మద్దతు లభించకపోవడంతో ఈ అంశం మళ్లీ వెలుగులోకి వచ్చింది.అయితే, పార్లమెంట్‌లో ఎన్డీఏ బలం పెరుగుతున్న తరుణంలో, మహిళా ఓటర్ల మద్దతును పూర్తిగా స్వంతం చేసుకోవడానికి కేంద్రం ఈ రెండు బిల్లులను ఒకేసారి ముడిపెట్టి ఆమోదించే వ్యూహంతో ముందుకు వెళ్తోందిరాబోయే రోజుల్లో డీలిమిటేషన్ చర్చ కేవలం సీట్ల సంఖ్యకు పరిమితం కాకుండా.. భారతదేశ సమాఖ్య స్ఫూర్తి కి ఒక పెద్ద పరీక్షగా మారబోతోంది. మోదీ ప్రభుత్వం పార్లమెంట్‌లో లభించిన 2/3 వంతు మెజార్టీతో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటుందా, లేదా దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని ఆర్థిక సలహా మండలి సూచించిన సమతుల్య ఫార్ములా వైపు మొగ్గు చూపుతుందా అనేది తేలాల్సి ఉంద దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన , మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుపై రాజకీయ సమీకరణాలు అత్యంత వేగంగా మారుతున్నాయి. గతంలో ఎన్డీఏ కూటమికి పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మెజార్టీ లేకపోవడం వల్ల ఈ రాజ్యాంగ సవరణల ప్రక్రియ సాధ్యం కాదనే చర్చ నడిచింది. అయితే, లోక్‌సభలో అనూహ్యంగా తృణమూల్ కాంగ్రెస్ కి చెందిన సుమారు 20 మంది ఎంపీలు ప్రభుత్వానికి మద్దతుగా నిలవడం, ఇండీ కూటమిలోని సమాజ్‌వాదీ పార్టీ వంటి కొన్ని ప్రాంతీయ పార్టీలు కూడా మహిళా రిజర్వేషన్ల క్రెడిట్ కోసం సానుకూల సంకేతాలు ఇస్తుండటంతో మోదీ–షా ద్వయానికి అవసరమైన సంఖ్యాబలం సమకూరుతున్నట్లు స్పష్టమవుతోంది. అసలు డీలిమిటేషన్ ఏ ప్రాతిపదికన జరగబోతోంది? దక్షిణాది రాష్ట్రాల భవిష్యత్తు ఏంటి? ఈ ఫార్ములా ప్రకారం.. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ సీట్ల సంఖ్యను నేరుగా దాదాపు 50 శాతం పెంచుతారు. కొత్త పార్లమెంట్ భవనాన్ని కూడా ఇదే సంఖ్యాబలానికి అనుగుణంగా నిర్మించారు. కేవలం జనాభా ప్రాతిపదికన సీట్లను పెంచితే, జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలకు భారీగా సీట్లు పెరుగుతాయి. ఇటీవల పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాజకీయ సమీకరణాలు గణనీయంగా మారిపోయాయి. తమిళనాడు ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్–డీఎంకే కూటమి విచ్ఛిన్నమైందన్న వార్తలు చర్చనీయాంశంగా ఉన్న కీలక పరిణామాల్లో ఒకటి. బిల్లుకు విస్తృత మద్దతు కూడగట్టే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వం డీఎంకేను సంప్రదించే ప్రయత్నాలను ప్రారంభించినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. అదే సమయంలో తృణమూల్ కాంగ్రెస్‌లోని పరిణామాలను కూడా నిశితంగా గమనిస్తున్నారు. ఒకవేళ గణనీయ సంఖ్యలో ఎంపీలు టీఎంసీ నుంచి విడిపోతే అది పార్లమెంటరీ సమీకరణాలను మార్చివేసి బిల్లు ఆమోదానికి అవసరమైన మద్దతును కూడగట్టడంలో ప్రభుత్వానికి సులభతరం చేస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.పోయినసారి డీలిమిటేషన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టినపుడు దాని ఆమోదం పొందేందుకు ప్రభుత్వానికి మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరమైంది. అంటే బిల్లుకు అనుకూలంగా కనీసం 362 ఓట్లు అవసరం. అయితే బిల్లుకు 298 మంది సభ్యుల మద్దతు మాత్రమే లభించింది. బిల్లుకు వ్యతిరేకంగా 230 మంది ఎంపీలు ఓటు వేశారు. ఫలితంగా బిల్లుకు అవసరమైన సంఖ్యాబలం దక్కక సభలో వీగిపోయింది.జనాభా ప్రాతిపదికన మాత్రమే సీట్లు పెంచితే దేశ సమగ్రతకు, సమాఖ్య స్ఫూర్తికి నష్టం వాటిల్లుతుందని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఒక ప్రత్యామ్నాయాన్ని సూచించింది. కేవలం జనాభాయే కాకుండా.. భౌగోళిక విస్తీర్ణం, ఆర్థిక వృద్ధి, అక్షరాస్యత వంటి వివిధ సూచీలను పరిగణనలోకి తీసుకుని 'టార్గెటెడ్ నియోజకవర్గాల విభజన' చేయాలని ప్రతిపాదించింది. దీనివల్ల ఉత్తరాదికి సీట్లు పెరిగినప్పటికీ, దక్షిణాది రాష్ట్రాలు మరీ ఘోరంగా నష్టపోకుండా ఒక సమతుల్యత సాధ్యమవుతుంది.

## దేశంలో కార్ టెక్నాలజీ

# రోడ్డు ప్రమాదాలకు చెక్...

**ముంబై, జూన్ 19:**భారతదేశంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఆటోమొబైల్ రంగంలో మరో విప్లవాత్మక అడుగు వేసింది. రహదారులపై ప్రయాణించే వాహనాలు ఒకదానితో ఒకటి నేరుగా సమాచారాన్ని పంచుకునే సరికొత్త 'వాహనం-వాహనం కమ్యూనికేషన్' వ్యవస్థ అమలు చేసేందుకు సిద్ధమైంది. ఈ అత్యాధునిక టెక్నాలజీకి సంబంధించిన ముసాయిదా నిబంధనలను కేంద్రం తాజాగా విడుదల చేసింది.ఈ సాంకేతికత ద్వారా రోడ్డుపై వెళ్తున్న వాహనాలు ఒక ప్రత్యేకమైన రేడియో ఫ్రీక్వెన్సీ ద్వారా అనుసంధానమై ఉంటాయి. వాహనాలు తమ వేగం, ప్రయాణిస్తున్న దిశ (లొకేషన్), బ్రేకింగ్ పరిస్థితి వంటి కీలక సమాచారాన్ని ఎప్పటికప్పుడు సమీపంలోని ఇతర వాహనాలకు చేరవేస్తాయి. ముందు వెళ్తున్న వాహనం అకస్మాత్తుగా బ్రేక్ వేసినా, రోడ్డుపై మలుపుల వద్ద ఏదైనా వాహనం నిలిచిపోయినా.. ఈ సిస్టమ్ వెంటనే వెనుక వస్తున్న డ్రైవర్‌ను అప్రమత్తం చేస్తుంది. వాతావరణం అనుకూలించని సమయాల్లో (పొగమంచు/భారీ వర్షం) లేదా డ్రైవర్ కంటికి కనిపించని (బ్లైండ్ స్పాట్స్)



ప్రమాదాలను కూడా ముందుగానే పసిగట్టి ఇది అలర్ట్ ఇస్తుంది. దీనికోసం టెలికమ్యూనికేషన్స్ శాఖ ఇప్పటికే ఈ వాహనాల కమ్యూనికేషన్ కోసం ఒక ప్రత్యేకమైన రేడియో ఫ్రీక్వెన్సీని కేటాయించడం గమనార్హం.ఈ సరికొత్త సేఫ్టీ టెక్నాలజీ భారతీయ రవాణా రంగంలో ఒక 'విప్లవాత్మక మార్పు' అని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అభివర్ణించారు. ఈ వీ2వీ కమ్యూనికేషన్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తే.. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను ఏకంగా 80 శాతం వరకు తగ్గించే అద్భుతమైన సామర్థ్యం దీనికి ఉందని చెప్పారు.

**అంచనా వ్యయం**

ఈ పరికరాన్ని (డివైజ్) ముందుగా కొత్తగా తయారయ్యే కార్లు, బస్సులు, ట్రక్కులతో పాటు ద్విచక్ర (టూ-వీలర్) వాహనాల్లో అమర్చడాన్ని కేంద్రం తప్పనిసరి చేసే అవకాశముంది. తొలిదశ విజయవంతమైన అనంతరం, రోడ్లపై ఇప్పటికే తిరుగుతున్న పాత వాహనాల్లో కూడా ఈ టెక్నాలజీని అమర్చేందుకు వీలుగా ప్రభుత్వం భవిష్యత్తులో ప్రత్యేక నిబంధనలను తీసుకురానుంది. ఒక్కో వీ2వీ పరికరం తయారీ, అమర్చడానికి సుమారు రూ. 5,000 నుంచి రూ. 7,000 మధ్య ఖర్చవుతుందని ప్రాథమిక అంచనా. రాబోయే సంవత్సరాల్లో రోడ్డు భద్రతా ప్రమాణాలను పెంచడంలో ఈ నిర్ణయం ఒక కీలక మలుపుగా మారనుందని ఆటోమొబైల్ రంగ నిపుణులు భావిస్తున్నారు.

# 60 ఏళ్లలో ఆరు చీలికలు....

**ముంబై, జూన్ 19:**శివసేన స్థాపించి 60 సంవత్సరాలు నిండబోతోంది. సరిగ్గా 60 వ వ్యవస్థాపక దినోత్సవం దగ్గరపడుతున్న వేళ పార్టీ చీలిక అనే ముప్పును తీవ్రంగా ఎదుర్కొంటోంది. తన వర్గ ప్రజా ప్రతినిధులను పదిలంగా వుంచుకోవడానికి ఉద్ధవ్ నానా కష్టాలూ పడుతున్నారు. 1966లో బాల్ థాకరే దీనిని స్థాపించినప్పటి నుండి, శివసేన తన దూకుడు హిందుత్వ, ప్రాంతీయ గుర్తింపు రాజకీయాలకు ప్రసిద్ధి చెందింది. కానీ అంతర్గత కలహాలు, అగ్ర నాయకుల నిష్క్రమణ పార్టీకి సవాల్ గా మారాయి.1991 నుండి 2022 వరకు శివసేన ప్రతి దశాబ్దంలోనూ భారీ ఎదురుదెబ్బలను ఎదుర్కొంది.

**1991 ఛగన్ భుజ్ బల్ సారథ్యంలో తిరుగుబాటు...**

1991 ఛగన్ భుజ్ బల్ సారథ్యంలో శివసేన అతిపెద్ద తిరుగుబాటును ఎదుర్కొంది. యన 17 మంది ఎమ్మెల్యేలతో కలిసి పార్టీని వీడి, శరద్ పవార్ వర్గంలో చేరారు. తర్వాతి కాలంలో, కాంగ్రెస్–ఎన్‌సీపీ ప్రభుత్వాలలో ఉప ముఖ్యమంత్రి మరియు హోం మంత్రి వంటి కీలక పదవులను ఆయన చేపట్టారు.ఆయన నిష్క్రమణ తర్వాత సంస్థాగతంగా పార్టీకి సవాల్ గా నిలిచింది.

**1999 లో గణేష్ నాయక్...**

నవీ ముంబైలో బలమైన పట్టు కలిగిన గణేష్ నాయక్, వ్యక్తిగత ఆశయాల కారణంగా శివసేనను వీడి ఎన్‌సీపీలో చేరారు. ఎన్‌సీపీలో దాదాపు రెండు దశాబ్దాల పాటు కొనసాగిన తర్వాత, 2019లో ఆయన బీజేపీలో చేరారు; ఇప్పటికీ నవీ ముంబై రాజకీయాల్లో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు.

**2004: నారాయణ్ రాణే...**

ఉద్ధవ్ థాకరేతో విభేదాల కారణంగా మాజీ ముఖ్యమంత్రి నారాయణ్ రాణే శివసేనను వీడారు. కాంగ్రెస్ మరియు తన సొంత పార్టీ అయిన 'స్వాభిమాన్ పార్టీ'లో కొంతకాలం కొనసాగిన తర్వాత, చివరకు ఆయన బీజేపీలో చేరారు. ప్రస్తుతం కొంకణ్ ప్రాంతంలో బీజేపీకి ఆయన ఒక బలమైన నాయకుడిగా ఉన్నారు.

**2007 రాజ్ థాకరే...**

ఇది నష్టం నేరుగా థాకరే కుటుంబానికే తగిలింది.బాల్ థాకరే క్రియాశీల రాజకీయాల నుండి తప్పుకుని, శివసేనను తన కుమారుడు ఉద్ధవ్ థాకరేకు అప్పగించడంతో, మేనల్లుడు రాజ్ థాకరే తిరుగుబాటు చేశారు. కుటుంబంలోని అంతర్గత విభేదాలు, ఉద్ధవ్ థాకరే పెరుగుతున్న ప్రాబల్యం పట్ల అసంతృప్తితో, రాజ్ థాకరే శివసేనను వీడి మహారాష్ట్ర నవనిర్మాణ సేన (వీమీూ)ను స్థాపించారు.ఆరంభంలో ఎన్నికలలో విజయం సాధించినప్పటికీ, పార్టీ తన రాజకీయ పట్టును నిలబెట్టుకోవడంలో విఫలమై, ప్రస్తుతం ఎన్నికల పరంగా నామమాత్రపు పార్టీగా మిగిలిపోయింది. రాజ్ నిష్క్రమణను శివసేన కీలక బలాన్ని చీల్చిన సైద్ధాంతిక మరియు కుటుంబ విభేదంగా పరిగణించారు.

**2022: ఏక్‌నాథ్ షిండే....**

ఏకనాథ్ షిండే కేవలం తిరుగుబాటే చేయలేదు. ఏకంగా పార్టీని చీల్చేశారు. శివసేనను రెండుగా చీల్చేశారు.2022లో ఏక్‌నాథ్ షిండే పార్టీని అధికారికంగా విభజించారు. అత్యధిక సంఖ్యలో ఎమ్మెల్యేలు, ఎంపీలు షిండేతో కలిసి బయటకు వచ్చారు. గతంలో జరిగిన ఇలాంటి పరిణామాలన్నింటితో పోలిస్తే, షిండే తిరుగుబాటు ప్రభావం చాలా లోతైనదిగా ఉంది.ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేనను న్యాయపరమైన మరియు సంస్థాగత సంక్షోభంలోకి నెట్టివేసింది.తిరుగుబాటు ఉధృతంగా ఉన్న సమయంలో, షిండేతో పాటు 40 నుండి 46 మంది ఎమ్మెల్యేలు గౌహతిలో బస చేశారు. షిండే వర్గం బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా, అధికారిక శివసేనగా గుర్తింపు పొంది, పార్టీ పేరు మరియు 'విల్లు–బాణం' ఎన్నికల గుర్తును దక్కించుకుంది.

**2026 లో........??**

ఉద్ధవ్ థాకరేను వీడి ఏక్‌నాథ్ షిండే వైపు ఎంపీలు వెళ్లడం ద్వారా 2022 నాటి పరిస్థితులు పునరావృతమవుతాయా? లేక ఆ సంక్షోభాన్ని ఉద్ధవ్ థాకరే అడ్డుకోగలరా? వేచి చూడాల్సిందే

# తమిళనాడులో అప్పుల భారం

**ప్రతి చిన్నారిపై లక్షా 28 వేలు**

**చెన్నై, జూన్ 19:**తమిళనాడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది. గత డీఎంకే ప్రభుత్వ హయాంలో రాష్ట్రం తీవ్ర అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆర్థిక మంత్రి మేరీ విల్సన్ ఈ పత్రంలో వెల్లడించారు. ఒకవైపు రాష్ట్ర ఆర్థిక దుస్థితిని వివరిస్తూనే, మరోవైపు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ రుణమాఫీని సీఎం విజయ్ ప్రకటించారు.రాష్ట్ర ఖజానా పరిస్థితి ఎంత దారుణంగా ఉందో వివరిస్తూ ప్రభుత్వం పలు సంచలన గణాంకాలను బయటపెట్టింది:భారీగా అప్పులు: రాష్ట్ర మొత్తం అప్పులు రికార్డు స్థాయిలో రూ.13.18 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇందులో డైరెక్ట్ (ప్రత్యక్ష) రుణాలే ఏకంగా రూ.10 లక్షల కోట్ల వరకు ఉన్నాయి. రెట్టింపైన రుణాలు: ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని గత ఐదేళ్ల పాలనలోనే అప్పులు దాదాపు రెట్టింపయ్యాయి. డీఎంకే అధికారంలోకి రాకముందు రూ.4.8 లక్షల కోట్లుగా ఉన్న ప్రత్యక్ష రుణాలు, కేవలం ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్లకు పైగా పెరిగాయి. చిన్నారిపై




భారం: అప్పుల పెరుగుదల కారణంగా.. ప్రస్తుతం తమిళనాడులో పుట్టే ప్రతి పిల్లాడి తలపై సగటున రూ.1.28 లక్షల రుణ భారం ఉంది.అభివృద్ధి శూన్యం: గత ఆరు దశాబ్దాల్లో చేసిన అప్పులకంటే ఈ ఐదేళ్లలోనే ఎక్కువ అప్పులు చేశారని, వాటిని మౌలిక సదుపాయాల కల్పనకు కాకుండా కేవలం రోజువారీ ఖర్చులకే వినియోగించారని ఆర్థిక మంత్రి మేరీ విల్సన్ తీవ్రంగా విమర్శించారు. బడ్జెటేతర రుణాలు, ప్రభుత్వ గ్యారంటీలు అన్నీ కలుపుకుంటేనే మొత్తం అప్పు రూ.13.18 లక్షల కోట్లకు చేరిందని ఆయన స్పష్టం చేశారు.

**అన్నదాతలకు ఊరట**

రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి విజయ్ రైతులకు భారీ ఊరటనిచ్చే నిర్ణయం తీసుకున్నారు. సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో నిర్వహించిన కీలక సమావేశం అనంతరం రుణమాఫీని అధికారికంగా ప్రకటించారు. గతేడాది మే 1 నుంచి ఈ ఏడాది (2026) ఫిబ్రవరి 28 మధ్య సహకార బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్న రైతులకు ఈ మాఫీ వర్తిస్తుంది. వాస్తవానికి గత నెలలో రూ.50 వేల లోపు రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే పలు రైతు సంఘాలు ముఖ్యమంత్రిని కలిసి చేసిన విజ్ఞప్తి మేరకు ఆ పరిమితిని రూ.75 వేలకు పెంచుతూ కొత్త ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవేళ రూ.75 వేల కంటే ఎక్కువ రుణం తీసుకున్న రైతులు ఉంటే, వారికి సైతం ఏకమొత్తంగా రూ.35 వేల వరకు రుణాన్ని మాఫీ చేస్తారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 14.43 లక్షల మంది రైతులుకు లబ్ది చేకూరనుంది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై అదనంగా సుమారు రూ.5,932 కోట్ల భారం పడనుంది.

# సమాజ్ వాదీ పార్టీ లో చీలిక తప్పదా..?

**లక్నో, జూన్ 19:**తృణమూల్ కాంగ్రెస్ లో చీలికలు, శివసేన ఉద్ధవ్ వర్గంలో చీలికలు.. తాజాగా మరో పార్టీ కూడా చీలిక దిశగా ప్రయాణిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే సమాజ్ వాదీ పార్టీ. యూపీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ వార్త పెద్ద సంచలనం రేపుతోంది.సమాజ్ వాదీ ఎంపీలంతా బీజేపీ వైపు చూస్తున్నట్లు మంత్రి ఓం ప్రకాశ్ రాజ్ భర్ పెద్ద బాంబు పేల్చారు. దీంతో దేశ రాజకీయాలు ఆసక్తిగా మారాయి.సమాజ్ వాదీ పార్టీలో భారీ చీలిక తప్పదని, ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు ఇప్పటికే బీజేపీ వైపు వెళ్లేందుకు సిద్ధంగా వున్నారంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. మహారాష్ట్రపైనే దృష్టి పెట్టొద్దని, ఇప్పుడు యూపీ వంతు వచ్చిందంటూ వ్యాఖ్యానించారు. ఎవరైనా కొనుగోలు కావడానికి సిద్ధంగా వుంటేనే వారిని ఎవరైనా కొనుగోలు చేస్తారు. మహారాష్ట్ర గురించే కాకుండా యూపీ పై కూడా దృష్టి నిలపాలని మంత్రి అందులో పేర్కొన్నారు.సమాజ్‌వాదీ పార్టీ సీనియర్ నాయకుడు, అఖిలేష్ యాదవ్ బాబాయి అయిన రామ్ గోపాల్ యాదవ్ ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి ఒక లేఖను అందజేశారని, ఆ లేఖ పార్టీలోని ఒక వర్గం బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉందనే సంకేతాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ విషయంపై సమాజ్‌వాదీ పార్టీ నుండి బీజేపీ నుంచి ఎటువంటి స్పష్టతా రాలేదు.తృణమూల్ కాంగ్రెస్ శివసేన లో



జరిగినట్లుగా, ఉత్తరప్రదేశ్‌లోని ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన సమాజ్‌వాదీ పార్టీలో ప్రస్తుతం చీలిక వచ్చే అవకాశం లేదని అక్కడి రాజకీయ పరిశీలకులు మరియు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఇటీవల కొన్ని అంతర్గత విభేదాలు మాత్రం వున్నట్లు సమాచారం.027 ఎన్నికలకు ముందు టికెట్ల కేటాయింపు విషయంలో కొందరు నాయకుల మధ్య అసంతృప్తి తలెత్తే అవకాశం ఉందని, ఇది పార్టీ మరియు అఖిలేష్ ప్రణాళికలకు విఘాతం కలిగించవచ్చని వారు భావిస్తున్నారు. గత రాజ్యసభ ఎన్నికల్లో జరిగిన క్రాస్–వోటింగ్ ఉదంతాలతో కూడా పరిశీలకులు దీనిని ముడిపెడుతున్నారు. సమాజ్ వాదీ పార్టీ తక్షణమే చీలిక వచ్చే సూచనలేవీ కనిపించనప్పటికీ, రాజ్‌భర్ చేసిన వ్యాఖ్యలు మాత్రం ఖచ్చితంగా ఒక రకమైన ప్రకంపనలను రేకెత్తించాయి. ఏది ఏమైనా, రాజకీయాల్లో ఏం జరుగుతుందో అంచనా వేయడం కష్టం; ఎప్పుడు మిత్రులు అకస్మాత్తుగా శత్రువులుగా మారుతారో, లేదా ఎప్పుడు చిరకాల రాజకీయ ప్రత్యర్థులు ఊహించని విధంగా మిత్రులుగా మారతారో ఎవరూ చెప్పలేం.అయితే, ఒకవేళ ఎస్పీ లో చీలిక ఏర్పడితే, దాని ప్రభావం ప్రధానంగా వచ్చే ఏడాది---అంటే 2027లో---జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై పడుతుంది. అంతేకాకుండా, పార్లమెంటరీ సమీకరణాలు కూడా మారవచ్చు. ప్రస్తుతం రాజ్యసభలో ఎస్పీ ప్రధాన ప్రతిపక్ష పార్టీలలో ఒకటిగా ఉంది, అలాగే రామ్ గోపాల్ యాదవ్ ఆ పార్టీకి చెందిన ప్రముఖ వ్యక్తి మరియు బలమైన గొంతుకగా ఉన్నారు. రాజ్యసభలో సమాజ్‌వాదీ పార్టీకి మొత్తం నలుగురు ఎంపీలు ఉన్నారు. ఒకవేళ పెద్ద సంఖ్యలో రాజ్యసభ ఎంపీలు పార్టీ మారితే, సభలో ప్రతిపక్షం బలహీనపడి, ప్రభుత్వం తన బిల్లులను సులభంగా ఆమోదించుకునే అవకాశం ఏర్పడుతుంది.

# ప్రమాదకరంగా క్యాట్ ఫిష్

**మహబూబ్ నగర్, జూన్ 19:**ప్రజారోగ్యానికి తీవ్ర హాని కలిగించే క్యాట్‌ఫిష్ పెంపకంపై ప్రభుత్వ నిషేధం ఉన్నప్పటికీ వనపర్తి జిల్లాలో ఈ దందా యథేచ్ఛగా సాగుతోంది. ఒక్క పెబ్బేరు మండలంలోనే 30కి పైగా అక్రమ చెరువులు వెలిసినట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. వీటికి కుళ్లిన చికెన్ వేస్టేజీని ఆహారంగా వేస్తుండటంతో చుట్టుపక్కల పొలాలు దుర్వాసనతో నిండిపోతున్నాయి. తక్కువ ఖర్చుతో కోట్లు సంపాదించవచ్చుననే ఆశతో ఏపీకి చెందిన కొందరు వ్యాపారులు ఇక్కడ చేపలను పెంచి విజయవాడ, వైజాగ్, బెంగళూరులకు తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.మానవ ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర ముప్పు తెచ్చిపెడుతుందనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్యాట్‌ఫిష్ (ఆఫ్రికన్ మాగుర్) పెంపకంపై దేశవ్యాప్తంగా కఠినమైన నిషేధం విధించాయి. అయితే.. చట్టాల పట్ల ఏమాత్రం భయం లేకుండా, అధికారుల కళ్లు గప్పి వనపర్తి జిల్లాలో క్యాట్ ఫిష్ అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాన్ని ఆసరాగా చేసుకుని.. కేవలం ఒక్క పెబ్బేరు మండలంలోనే 30కి పైగా క్యాట్‌ఫిష్ పెంపకం చెరువులను ఏర్పాటు చేశారు. దీంతో పాటు నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లోనూ ఈ రకమైన నిషేధిత చేపల చెరువులు జోరుగా సాగుతున్నాయి. గతంలో మత్స్యశాఖ



అధికారులు నామమాత్రంగా కొన్ని చెరువులను ధ్వంసం చేసి చేతులు దులుపుకోవడంతో నిర్వాహకులు మళ్లీ వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు.వనపర్తి, కొత్తకోట, ఆత్మకూరు, పెబ్బేరు మున్సిపాలిటీల పరిధిలోని చికెన్ సెంటర్ల నుంచి సేకరించే వ్యర్థాలను ఈ క్యాట్‌ఫిష్‌లకు ప్రధాన ఆహారంగా వాడుతున్నారు. వనపర్తి జిల్లా కేంద్రం నుంచే ప్రతిరోజూ దాదాపు 15 మెట్రిక్ టన్నుల చికెన్ వ్యర్థాలను సేకరించేందుకు టెండర్లు దక్కించుకున్న వ్యాపారులు, ఆ చెత్తను మున్సిపల్ యార్డులకు తరలించకుండా ఈ అక్రమ పెంపకందారులకు అమ్మేస్తున్నారు. సాధారణ దాణా కంటే ఈ కుళ్లిన మాంసాన్ని తినడం వల్ల క్యాట్‌ఫిష్‌లు చాలా తక్కువ కాలంలోనే ఊహించని విధంగా బరువు పెరుగుతాయి. ఇతర రకాల చేపలేవీ ఈ మాంస వ్యర్థాలను ముట్టవు. అయితే.. టన్నుల కొద్దీ చికెన్ వ్యర్థాలను చెరువుల వద్ద కుప్పలుగా వేస్తుండటంతో చుట్టుపక్కల ప్రాంతాలు నరకప్రాయంగా మారుతున్నాయి. తీవ్రమైన దుర్వాసనతో ఊపిరి పీల్చుకోలేకపోతున్నామని, పంట పొలాల్లో పనులు చేసుకోలేకపోతున్నామని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ అక్రమ దందాను నడిపిస్తోంది పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు బడా ఆక్వా వ్యాపారులని సమాచారం. వనపర్తిలోనే పదుల సంఖ్యలో చెరువులను లీజుకు తీసుకుని స్థానిక యంత్రాంగాన్ని మేనేజ్ చేస్తూ వీరు కోట్లాది రూపాయలు గడిస్తున్నారు. సాధారణ చేపలు మార్కెట్లో కిలో రూ. 150 వరకు పలుకుతుండగా.. ఈ క్యాట్‌ఫిష్‌లను హోల్‌సేల్‌గానే కిలో రూ. 100 పైచిలుకు ధరకు అమ్ముతున్నారు. ఇక్కడ పెంచిన చేపలను విజయవాడ, విశాఖపట్నం, రాయలసీమ జిల్లాలతో పాటు బెంగళూరు మహానగరానికి భారీ కంటైనర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. క్యాట్‌ఫిష్‌లను తినడం వల్ల మానవులలో క్యాన్సర్, కాలేయ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి టాస్క్‌ఫోర్స్ రంగాన్ని రంగంలోకి దింపి ఈ చెరువులను శాశ్వతంగా మూసివేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# అధికారంలో ఉన్నవాళ్లను కంగారు పెడుతుందేంటీ..?

**హైదరాబాద్, జూన్ 19:**సమస్యల పరిష్కారం కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్ దగ్గరకు ఎందుకు క్యూ కడుతున్నారు,,? ఇంకా మూడేళ్ళ పాలన మిగిలి ఉండగానే ఏంటీ పరిస్థితి మనం ప్రతి రోజు అర్జీలు తీసుకుంటున్నాఎందుకు ఇలా జరుగుతోంది ఎక్కడ తేడా కొడుతోంది? అంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం కూటమి వర్గాల్లో ఈ తరహా చర్చలు పెరిగిపోతున్నాయట. సమస్యలు ఉంటే పరిష్కారం కోసం అధికారంలో ఉన్నవాళ్ళ దగ్గరికి రావాలిగానీ ప్రతిపక్ష పార్టీ అధ్యక్షుడిని కలిసి విన్నవించుకోవడం ఏంటంటూ కూటమి నాయకులు ఆలోచనలో పడ్డట్టు తెలుస్తోంది. ఇప్పటికి అయ్యింది.. రెండేళ్ళు మాత్రమే. ఇంకా మూడేళ్ళ పాలన మిగిలే ఉంది. అయినా సరే ఇంత త్వరగా ఎందుకు రియాక్ట్ అవుతున్నారు, వాళ్లకు జగన్ ఎందుకు గుర్తుకు వస్తున్నాడంటూ ప్రభుత్వ పెద్దలు తర్జనభర్జన పడుతున్నట్టు సమాచారం. మొన్నటిదాకా అధికారంలో ఉన్న పార్టీ, ప్రస్తుతం పోరుబాట పడుతోంద కాబట్టి ఏవో చిన్నా చితకా ఇబ్బందుల గురించి చెప్పుకుంటే సరేగానీ రకరకాల సమస్యల పేరుతో బాధితులంతా వరుసబెట్టి జగన్‌ను ఎందుకు కలుస్తున్నారంటూ ఆరా తీయడం మొదలైందని చెప్పుకుంటున్నారు.ముందు అమరావతి రైతులు, తర్వాత



ఆరోగ్య శ్రీ నిధులపై ఆశా యూనియన్, డీఎస్సీ 2026 పరీక్ష రాసి ఉద్యోగాలు రాని అభ్యర్థులు, రాజమండ్రి కల్తీ పాల బాధితులు, తాజాగా ఆక్వా రైతులు ఇలా సమస్యలు ఉన్నవారంతా వరుసగా జగన్‌ను కలవడం తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. అటు డీఎస్సీ విషయంలో వైసీపీ దూకుడుగా వెళ్తోందా.. అనే చర్చ కూడా కూటమిలో జరుగుతోందట. ప్రతి వారం.. టీడీపీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు, లోకేష్ అర్జీలు తీసుకుంటున్నారని... అదే విధంగా మంత్రులు ఎవరో ఒకరు అందుబాటులో ఉంటున్నారని..అయినాసరే ఇదేం పరిస్థితి అని మాట్లాడుకుంటున్నట్టు సమాచారం. ఒకవేళ జగన్ పిలిపించుకుని మాట్లాడుతున్నారని అనుకుందామనుకున్నా.. ఇలా వరసగా అంతా వెళ్లడాన్ని మాత్రం ప్రత్యేకంగానే చూడాలంటున్నాయి కూటమి వర్గాలు.రెండేళ్ళకే పరిస్థితి ఇలా ఉంటే.. ముందు ముందు ఇంకెలా మారుతుందన్న చర్చలు సైతం నడుస్తున్నాయి. వైసీపీ నిర్వహించి వెన్నుపోటుకు రెండేళ్ళు కార్యక్రమం విజయవంతం అయిందని కూడా కూటమిలో గుసగుసలాడుకుంటున్నారట. వైసీపీ క్యాడర్ పెద్ద సంఖ్యలో బయటకు రావడం, కొన్ని నియోజకవర్గాల్లో కార్యక్రమం సక్సెస్ అవడం తమకు ఇబ్బందేనని మాట్లాడుకుంటున్నట్టు సమాచారం. ఒకవైపు ప్రతిపక్షం నిర్వహించిన కార్యక్రమం సక్సెస్ అవడం, మరోవైపు వివిధ వర్గాల బాధితులు జగన్‌ను కలవడం కూటమి నేతల్ని ఆలోచనలో పడేస్తోందట. జగన్ దగ్గరకు ఇలాగే బాధితులు క్యూ కడుతుంటే. సమస్యల పరిష్కారం సంగతి తర్వాతగానీ అసలు రాష్ట్రంలో ఇన్ని ప్రాబ్లమ్స్ ఉన్నాయా అన్న చర్చ మొదలవుతుందని, అంతిమంగా అది తమకు నష్టం చేస్తుందన్నది కూటమి నాయకుల భయంగా తెలుస్తోంది

## రాహుల్ గాంధీ పుట్టినరోజు నాడే కాంగ్రెస్ 'రైతు డిక్లరేషన్'ను రేవంత్ సర్కార్ బొంద పెట్టింది..

*-మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు*

**సిద్దిపేట:**మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు గారు సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ కేబినెట్ తీసుకున్న వ్యవసాయ వ్యతిరేక నిర్ణయాలను, అసంపూర్తిగా ఉన్న రైతుబంధు, నిలిచిపోయిన రైతుబీమా తదితర అంశాలను ఆయన తీవ్రంగా మండిపడ్డారు.మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డిరు రాహుల్ గాంధీ జన్మదినం రోజే కాంగ్రెస్ 'రైతు డిక్లరేషన్'ను బొందపెట్టారు. వరంగల్లో రాహుల్ గాంధీ ప్రకటించిన డిక్లరేషన్లో అన్ని పంటలకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించారు. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి గారు బోనస్ లేదు, అన్ని పంటలను రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరకు కూడా కొనుగోలు చెయ్యదు అని తేల్చి చెప్పారు. కేంద్రం ఏ పంట కొనమంటే ఆ పంట, ఎంత కొనమంటే అంతే కొంటామని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేయడం రాహుల్ గాంధీ జన్మదినం సాక్షిగా రైతు డిక్లరేషన్కు బొంద పెట్టడమే. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలు గతంలో మాట్లాడుతూ ఎంతైనా వడ్లు పండించండి, పండించిందంతా మేమే కొంటాం అని రైతులను నమ్మబలికారు. నిన్న కేబినెట్ మీటింగ్ తర్వాత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, పేపర్ మీద రాసుకొచ్చినదాన్ని జాగ్రత్తగా చదివి వినిపిస్తూ.. కేంద్రం మద్దతు ధర నిర్ణయించిన పంటలు ఎంత కొనమంటే, ఏది కొనమంటే అంతే కొంటామని చెప్పారు. ఇది పేపర్ల కేబినెట్ కాదు.. ఇది 'ఫెయిల్యూర్' కేబినెట్. రైతుల పట్ల ఏమాత్రం విశ్వాసం, నమ్మకం లేని విశ్వాస ఘాతకమైన కేబినెట్. ఎన్నికల ముందు చివరి గింజ వరకూ కొంటాం, రూ. 500 బోనస్ ఇస్తాం అని నమ్మించి, ఇప్పుడు బోనస్ లేదు, పంటలు కొనం అని కాంగ్రెస్



ప్రకటించడం రైతులను దారుణంగా మోసం చేయడమేనని అన్నారు.ఈ నిర్ణయానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్ల విషయంలో తన బాధ్యతల నుండి పూర్తిగా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నది. కేసీఆర్ రు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్రం కొన్నా, కొనకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే అన్ని పంటలూ కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఈ రైతు వ్యతిరేక నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. వెంటనే ఈ నిర్ణయాన్ని బేషరతుగా ఉపసంహరించుకోవాలని రాష్ట్ర రైతాంగం పక్షాన డిమాండ్ చేస్తున్నాం.ఉత్తమ్ మాటల ప్రకారం కేంద్ర ప్రభుత్వం జొన్నలు, మక్కలు కొనదు. అంటే వచ్చే వానాకాలం నుంచి రాష్ట్ర ప్రభుత్వం కూడా మక్కలు, జొన్నలు కొనమని చేతులెత్తేసినట్టే. కానీ కేసీఆర్ ప్రభుత్వం మక్కలు, జొన్నలు కొని అండగా నిలిచింది.పప్పు దినుసులు, నూనె విత్తనాలైన కందులు, పెసలు, శనగలు, సన్ఫువర్ లాంటి పంటలను కేంద్రం కేవలం 25 శాతం మాత్రమే కొనుగోలు చేస్తుంది. ఒక రైతుకు ఎకరాకు 12 క్వింటాళ్ల కందులు పండితే, అందులో మీరు 2.5 క్వింటాళ్లు కొని, మిగతా 9.5 క్వింటాళ్లను రైతు బయట మార్కెట్లో అమ్ముకోవాలా? పెసర్లు ఎకరాకు 6 క్వింటాళ్లు వస్తే కేవలం 2 క్వింటాళ్లు కొని మిగతాది రైతు బయట అమ్ముకోవాలా? సన్ఫువర్ ఎకరాకు 8-10 క్వింటాళ్లు వస్తే రెండు మూడు క్వింటాళ్లు కొని మిగతావి బయట అమ్ముకోమంటావా? రైతుల కష్టాన్ని దళారుల పాలు చేయాలని చూస్తున్నావా రేవంత్ రెడ్డి? మన దగ్గర వరి విపరీతంగా పండుతుంది. 2021-22 లో కేసీఆర్ గారి హయాంలో రికార్డు స్థాయిలో 92 లక్షల టన్నులు పండితే, కేంద్రం కొనకపోయినా ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి కొనుగోలు చేసింది. ఈ సంవత్సరం కేంద్రం 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొంటామని ప్రకటించింది. అంటే వచ్చే సంవత్సరం నువ్వు అంతే కొని వదిలేస్తావా? రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను తడిగుడ్డతో గొంతు కోసి దారుణంగా మోసం చేసిందని ఆరోపించారు.మీకు కనీసం కాసింత రైతుల పట్ల ప్రేమ ఉన్నా, మీరు నిజమైన రైతు బిడ్డ అయితే తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. యూరియా విషయంలో అటు కేంద్రంలోని బీజేపీ, ఇటు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. ఎకరాకు రెండు యూరియా బస్తాలే ఇస్తామని కొత్తగా యాప్ పెట్టి, సర్క్యులర్ జారీ చేసి ఆ రెండు బస్తాల కోసం రైతులను అష్టకష్టాలు పెడుతున్నారు. కనీసం యూరియా సక్రమంగా ఇచ్చే తెలివి కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతులంటే ఎందుకింత చిన్నచూపు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో మిర్చి పంట పండుతుంది. దానికి ఎకరాకు ఐదారు బస్తాల యూరియా పడుతుంది.

# మూసీ రివర్ ఫ్రంట్ కు కేంద్రం అనుమతి..

- మొదటి పేజీ తరువాయి
మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అనుమతుల ప్రకారం... ఆర్టిలరీ సెంటర్ గోల్కొండ పరిధిలోని సుమారు రూ. 533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల రక్షణ శాఖ భూమిని గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ అభివృద్ధి పనుల కోసం వినియోగించుకోవడానికి కేంద్రం క్లియరెన్స్ ఇచ్చింది. లీగల్, డిఫెన్స్ నిబంధనల ప్రకారం ఇరు ప్రభుత్వాల మధ్య జరిగిన సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం ఈ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ ప్రక్రియకు కేంద్ర రక్షణ శాఖ తుది ఆమోదం తెలిపింది. దీంతో బాపూఘాట్ పరిసరాల్లో ప్రతిపాదిత అంతర్జాతీయ స్థాయి స్మారక చిహ్నాలు, పర్యాటక హంగుల నిర్మాణానికి ఉన్న ప్రధాన లీగల్ అడ్డంకులు తొలగిపోయాయి. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అనుమతులు లభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. "మూసీ పునరుజ్జీవం, రివర్ ఫ్రంట్ అభివృద్ధికి సంబంధించి మా ప్రభుత్వం పెట్టుకున్న సుదూర లక్ష్యాలు సాధించడంలో ఇదో చారిత్రాత్మక మైలురాయి. మూసీ పరివాహక ప్రాంతాన్ని కేవలం కాంక్రీట్ కట్టడాలుగా కాకుండా.. పర్యావరణ, సాంస్కృతిక, అద్భుతమైన ప్రజా ఆస్తిగా మార్చడమే మా ప్రభుత్వ ప్రధాన సంకల్పం" అని సీఎం స్పష్టం చేశారు. కేంద్రం ఇచ్చిన క్లియరెన్స్‌తో మూసీ ఫేజ్-1 పనులు మరింత వేగవంతం కానున్నాయి.

## నోరు తెస్తున్న...తంటా...

- మొదటి పేజీ తరువాయి
ఉత్తరాది వర్సెస్ దక్షిణాది వివాదాన్ని రాజేస్తున్నారు. కేంద్ర నిధుల పంపిణీలో దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడం వరకు సరే.. కానీ, దానిని తీవ్రమైన ప్రాంతీయ వాదంగా మార్చడం వల్ల దిల్లీలోని కాంగ్రెస్ అగ్రనాయకత్వానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జాతీయ పార్టీగా దేశవ్యాప్తంగా ఓట్లు రాబట్టాలని చూస్తున్న కాంగ్రెస్‌కు, ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఇలాంటి తీవ్ర వ్యాఖ్యలు చేయడం ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రతికూల వాతావరణాన్ని సృష్టిస్తోంది. ప్రాంతీయ పార్టీల తరహాలో సీఎం మాట్లాడటం జాతీయ పార్టీ సిద్ధాంతాలకే సమస్యగా మారుతోంది.రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటల్లో అత్యంత వివాదాస్పదమైనది బీహార్ వలస కార్మికులు, అక్కడి నేతలపై చేసిన వ్యాఖ్యలు. బీహారీ డీఎన్ఏ ను ప్రస్తావిస్తూ ఆయన చేసిన కామెంట్స్ జాతీయ మీడియాలో హెడ్‌లైన్స్‌గా మారాయి. ఈ వ్యాఖ్యలతో అటు బీహార్‌తో పాటు ఉత్తర భారత దేశంలో కాంగ్రెస్ మిత్రపక్షాలైన ఆర్జేడీ, జేడీయూ వంటి పార్టీలు కూడా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశాయి. ఇండియా కూటమిని బలోపేతం చేయాలని మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రయత్నిస్తుంటే.. రేవంత్ వ్యాఖ్యలు ఆ కూటమి ఐక్యతనే దెబ్బతీసేలా ఉన్నాయని సొంత పార్టీ నేతలే గుసగుసలాడుకున్నారు. తెలంగాణ సరిహద్దులు దాటి పక్క రాష్ట్రాల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం కూడా రేవంత్‌కు కొత్త చిక్కులు తెచ్చిపెడుతోంది. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం నగరాన్ని ఉద్దేశించి ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో దుమారం రేపాయి. తెలంగాణ అభివృద్ధిని చూపిస్తూ పొరుగు రాష్ట్రాన్ని తక్కువ చేసి మాట్లాడటం వల్ల ఏపీలోని కాంగ్రెస్ క్యాడర్‌కు ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికే ఏపీలో ఉనికి కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు మరింత నష్టం చేకూరుస్తున్నాయని అక్కడి నేతలు హైకమాండ్‌కు ఫిర్యాదు చేసే వరకు పరిస్థితి వెళ్లింది.రేవంత్ రెడ్డి కంఫర్ట్ జోన్ ఎప్పుడూ తెలంగాణ సెంటిమెంట్, రైతులు, పేదల సంక్షేమం, కేసీఆర్ మార్క్ పాలనపై విమర్శల చుట్టూనే ఉంటుంది. ఈ పిచ్‌పై రేవంత్ సిక్సర్లు కొట్టగలరు. కానీ, ఎప్పుడైతే ఆయన ఈ పరిధి దాటి అంతర్జాతీయ, జాతీయ సామాజిక సమీకరణాలు, ఇతర రాష్ట్రాల సంస్కృతులపై మాట్లాడుతున్నారో అప్పుడే సెల్ఫ్ గోల్స్ అవుతున్నాయి. కేసీఆర్‌ను ఢీకొట్టే క్రమంలో తన మాటల పదును తగ్గకూడదనే తాపత్రయమే ఆయన్ని అనవసర పరిధి దాటిన రాజకీయాల్లోకి నెడుతోందని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఖరిపై ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ క్యాడర్‌లోనూ అంతర్గత మథనం మొదలైంది. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలు, పారిశ్రామిక అభివృద్ధి, హైదరాబాద్ గ్లోబల్ ఇమేజ్‌ను పెంచడం వంటి కీలక బాధ్యతలు సీఎంపై ఉన్నాయి. ఇలాంటి తరుణంలో అనవసరమైన వ్యాఖ్యలతో జాతీయ మీడియాలో ప్రతికూల వార్తల్లో నిలవడం కంటే.. రాష్ట్ర పాలనపైనే పూర్తి దృష్టి పెట్టాలని పార్టీ శ్రేణులు కోరుకుంటున్నాయి.

## మ్యారేజ్ పై వార్ ఎఫెక్ట్...

- మొదటి పేజీ తరువాయి
ఐదు లక్షల రూపాయల వరకు ఖర్చు చేసేవారు. ఇప్పుడు పది లక్షల రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది. శుభకార్యాలు అంటేనే ప్రధానంగా బంగారం కీలక పాత్ర పోషిస్తూ వస్తోంది. కానీ సామాన్యులు కొనలేని స్థితిలో బంగారం ధరలు ఉన్నాయి. సాధారణంగా ఒక వివాహానికి ఐదు నుంచి పది తులాల బంగారం కొనుగోలు చేస్తుంటారు. ఆ లెక్కన కూడా దాదాపు 20 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుంది వివాహాలకు. ఇలా ఎలా చూసుకున్నా శుభకార్యాలకు సైతం యుద్ధం ఎఫెక్ట్ తప్పడం లేదు.

## ఘనంగా యంగ్ ఇండియా వెల్కమ్ కిట్స్ పంపిణీ కార్యక్రమం..

- మొదటి పేజీ తరువాయి
మండల కేంద్రంలో మినీ స్టేడియం నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.4కోట్లతో వనపర్తి జిల్లా ఆత్మకూర్‌లో మల్టీ పర్పస్ స్టేడియం, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో కోర్టుల నిర్మాణం, క్రికెట్ గ్రౌండ్, వాకింగ్ ట్రాక్ అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. రూ.3.50కోట్లతో కామారెడ్డి జిల్లా గాంధారి, రూ.2.65కోట్లతో మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మినీ స్టేడియాలకు భూమిపూజ చేశారు. అలాగే రూ.2.50కోట్లతో నారాయణపేట్ జిల్లా మక్తల్ మండలం ఉట్కూరులో వాలీబాల్, కబడ్డీ కోర్టుల నిర్మాణానికీ కొబ్బరికాయ కొట్టారు సీఎం రేవంత్.

**ప్రారంభోత్సవాల వివరాలు..**

రూ.5.70 కోట్లతో బాలికల కోసం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన ***FIFA AIFF*** తెలంగాణ టాలెంట్ అకాడమీ ప్రారంభం

రూ.5.70 కోట్లతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన **FIFA AIFF** తెలంగాణ టాలెంట్ అకాడమీ ప్రారంభం

రూ.35.95 లక్షలతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్ అకాడమీ ప్రారంభం

రూ.35.94 లక్షలతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్ అకాడమీ ప్రారంభం

రూ.44.50 లక్షలతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ అకాడమీ ప్రారంభం

రూ.44.50 లక్షలతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ అకాడమీ ప్రారంభం

రూ.58.50 లక్షలతో బాలుర కోసం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఫుట్ బాల్ అకాడమీ ప్రారంభం

రూ.49 లక్షలతో బాలుర కోసం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన హ్యాండ్ బాల్ అకాడమీ ప్రారంభం కాగా, ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా నవ భారత నిర్మాణం జరగాల్సి ఉంది

- మొదటి పేజీ తరువాయి
నిత్యావసరాల ధరల పెరుగుదల వంటి కీలక సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ. దేశవ్యాప్తంగా వివిధ ఉద్యోగ నియామక పరీక్షల్లో తరచూ జరుగుతున్న పేపర్ లీకేజీల వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. యువతకు సరైన ఉపాధి అవకాశాలు దక్కాలంటే కేంద్ర ప్రభుత్వ విధానాల్లో స్పష్టమైన మార్పు రావాలి" అని చెప్పారు. రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, యువత సాధికారతతో కూడిన నవ భారత నిర్మాణం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం కేవలం కొద్దిమంది కార్పొరేట్ పెత్తందారుల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. సామాన్య ప్రజలు, రైతులు, కార్మికులు, నిరుద్యోగుల హక్కుల రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం క్షేత్రస్థాయిలో పోరాడుతుందని స్పష్టం చేశారు. దేశ ప్రజలకు మరింత సేవలందించేందుకు రాహుల్ గాంధీకి భగవంతుడు దీర్ఘాయుష్షును, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## మధ్యలోకి వస్తే ఖబడ్దార్.. మళ్లీ వెంటబడి ఓడిస్తాం

- మొదటి పేజీ తరువాయి
కార్మికులకు కనీస సౌకర్యాలు, ఆధునిక పనిముట్లు కల్పించడంపై లేదని మండిపడ్డారు. "అండర్‌గ్రౌండ్ మైనింగ్‌లో మెషినరీని అప్‌గ్రేడ్ చేయడం లేదు. మ్యాన్ చైర్ మీద 45 నిమిషాల పాటు ప్రయాణించడం వల్ల కార్మికులు తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడుతున్నారు. సింగరేణిలో ఇప్పటికీ బ్రిటిష్ కాలం నాటి దోపిడీ వ్యవస్థ నడుస్తోంది. జేఎంఇటీ లో ఉన్న వారికి తొమ్మిదేళ్లు గడుస్తున్నా ప్రమోషన్లు ఇవ్వకుండా అధికారులు వేధిస్తున్నారు" అని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను సింగరేణి కార్మికులను కలవకుండా ఉండేందుకు గత నాలుగు రోజులుగా పోలీసులు ఆంక్షలు పెడుతూ అడ్డుకుంటున్నారని కవిత ఆరోపించారు. అసలు సింగరేణి పరిధిలోకి పోలీసులకు అనుమతే లేదని, గేట్ మీటింగ్‌కు వస్తే కార్మికుల జీతాలు కట్ చేస్తామని యాజమాన్యం బెదిరించడం దుర్మార్గమన్నారు. ఒక్క కార్మికుడి జీతం కట్ చేసినా తాను ఇక్కడే గని ముందే ధర్నాకు కూర్చుంటానని హెచ్చరించారు.

వార్తాతరంగాలు

శనివారం 20 జూన్ 2026

## " సీఎం ప్రజావాణి " లో ప్రజల సమస్యల పరిష్కారం బాగుంది

**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కితాబు**



**హైదరాబాద్:**బేగంపేట్ లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో జరుగుతున్న " సీఎం ప్రజావాణి, ప్రవాసి ప్రజావాణి " ని భువనగిరి ఎం.పీ. చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. సీఎం ప్రజావాణి, ప్రవాసి ప్రజావాణిలోని ప్రతి టేబుల్ వద్దకు వెళ్లి డెస్క్ అధికారులతో కిరణ్ కుమార్ రెడ్డి ఇంటరాక్ట్ అయ్యారు. ప్రజావాణి అమలు జరుగుతున్న తీరును, ప్రజలు అందిస్తున్న అర్జీల పరిష్కారం తీరును చామల కిరణ్ కుమార్ రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీఎం ప్రజావాణిలో ప్రజల సమస్యలు 74 శాతం పరిష్కారం కావడం పట్ల చామల కిరణ్ కుమార్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరింత పక్కాగా ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజావాణి అధికారులకు సూచించారు. సీఎం ప్రజావాణి ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, వివిధ శాఖల అధికారులు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి సీఎం ప్రజావాణి అమలు తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఐ సలహా మండలి వైస్ చైర్మన్ మంద భీం రెడ్డి, సభ్యులు నంగి దేవేందర్ రెడ్డి, పద్మా రాణి కర్రి, తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. చికోటి ప్రవీణ్ ను విచారించిన సిట్

**తన ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందనే విషయంపై గతంలోనే డీజీపీకి ఫిర్యాదు చేశానన్న ప్రవీణ్**

**ట్యాపింగ్ వ్యవహారంలో రాధాకిషన్‌రావు కీలక పాత్ర పోషించారని ఆరోపణ**

**2 వేలకు పైగా ఫోన్లను ట్యాపింగ్ చేశారన్న ప్రవీణ్**



తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇవాళ మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు విచారణలో భాగంగా బీజేపీ నేత చికోటి ప్రవీణ్‌ను బంజారాహిల్స్‌లోని సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించి, ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. విచారణ అనంతరం బయటకు వచ్చిన చికోటి ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందంటూ గతంలోనే తాను డీజీపీకి ఫిర్యాదు చేశానని గుర్తుచేశారు. టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు ఈ అక్రమ ట్యాపింగ్ వ్యవహారంలో అత్యంత కీలక పాత్ర పోషించారని నేరుగా ఆరోపించారు. కేవలం కొందరివే కాకుండా, ఏకంగా 2 వేలకు పైగా ఫోన్లను అక్రమంగా ట్యాపింగ్ చేశారని అన్నారు. ఈ కేసు వెనుక ఉన్న అసలు సూత్రధారులు, పెద్ద తలకాయల నిజాలు బయటకు రావాలంటే నిందితులకు వెంటనే 'నార్కో అనాలసిస్ టెస్ట్' చేయాలని ప్రవీణ్ డిమాండ్ చేశారు. అలాగే రాధాకిషన్‌రావు కూడబెట్టిన అక్రమ ఆస్తులపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలన్నారు. ఒకవేళ ఇక్కడి అధికారులు గనుక పట్టించుకోకపోతే.. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐలకు లేఖ రాస్తానని హెచ్చరించారు.

## తెలంగాణలో మూడు రోజులు రిజిస్ట్రేషన్లు బంద్.. ఎప్పుడంటే?

**సర్వర్ మెయింటెనెన్స్ కారణంగా జూన్ 26 నుంచి 28 వరకు బంద్**

**ప్రజలకు ఇబ్బంది కలగకుండా సెలవు రోజుల్లో నిర్వహణ పనులు**

**ఐదేళ్లలో ఇదే మొదటి ప్రధాన అప్‌గ్రేడ్ అని తెలిపిన అధికారులు**

**జూన్ 29 నుంచి యథావిధిగా సేవలు పునఃప్రారంభం**




తెలంగాణవ్యాప్తంగా ఆస్తుల రిజిస్ట్రేషన్లు, ఇతర అనుబంధ ఆన్‌లైన్ సేవలు మూడు రోజుల పాటు నిలిచిపోనున్నాయి. సర్వర్ల నిర్వహణ, అప్‌గ్రేడేషన్ పనుల కారణంగా జూన్ 26 నుంచి 28వ తేదీ వరకు ఈ సేవలు అందుబాటులో ఉండవని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ స్పష్టం చేసింది. దాదాపు ఐదేళ్ల తర్వాత చేపడుతున్న ఈ కీలకమైన నిర్వహణ పనుల ద్వారా సర్వర్ల పనితీరును, భద్రతను మరింత మెరుగుపరచనున్నట్లు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత వేగవంతమైన, సులభతరమైన సేవలు అందించడమే ఈ అప్‌గ్రేడేషన్ ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ షట్‌డౌన్‌ను సెలవు దినాల్లో నిర్ణయించారు. జూన్ 26న మొహర్రం పబ్లిక్ హాలిడే, జూన్ 28 ఆదివారం కావడంతో కేవలం ఒకే ఒక పనిదినమైన జూన్ 27 (శనివారం) మాత్రమే సేవలపై ప్రభావం పడనుంది. ఇప్పటికే జూన్ 27వ తేదీ కోసం స్లాట్లు బుక్ చేసుకున్న వారికి, వాటిని జూన్ 25వ తేదీకి మార్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ మూడు రోజుల పాటు రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్, ఆన్‌లైన్ పోర్టల్స్‌లు పనిచేయవు. జూన్ 29వ తేదీ నుంచి సేవలు యథావిధిగా పునఃప్రారంభమవుతాయని, పౌరులు దీనికి అనుగుణంగా తమ పనులను ప్రణాళిక చేసుకోవాలని అధికారులు సూచించారు.

## టర్కీ ఎయిర్‌పోర్టులో అదృశ్యమైన తెలంగాణ యువతి సురక్షితం

**ఇస్తాంబుల్ ఎయిర్‌పోర్టులో అదృశ్యమైన తెలంగాణ యువతి**

**మేడ్చల్ జిల్లా వాసి బొక్క రాజశ్రీగా గుర్తింపు**

**యువతి సురక్షితంగా ఉన్నట్లు తెలిపిన ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి**

టర్కీలోని ఇస్తాంబుల్ విమానాశ్రయంలో అదృశ్యమైన తెలంగాణ యువతి బొక్క రాజశ్రీ సురక్షితంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గత కొన్ని రోజులుగా తీవ్ర ఆందోళనలో ఉన్న ఆమె కుటుంబ సభ్యులు, రాజశ్రీ ఆచూకీ లభించడంతో ఊపిరి పీల్చుకున్నారు.
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌కు చెందిన రాజశ్రీ, అమెరికాలోని హ్యూస్టన్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 14న ఇస్తాంబుల్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆమె, అక్కడి నుంచి మరో విమానం ఎక్కాల్సి ఉంది. అయితే, హ్యూస్టన్‌లో విమానం ఎక్కినప్పటి నుంచి ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు అధికారులను ఆశ్రయించారు. ఈ ఉదంతంపై తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించింది. రాజశ్రీ ఆచూకీని కనుగొనాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఇస్తాంబుల్‌లోని భారత కాన్సులేట్ జనరల్‌ను కోరారు. స్థానిక పోలీసులు, విమానాశ్రయ అధికారులు, టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మరోవైపు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర విదేశాంగ శాఖ, దౌత్య కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. అధికారుల నిరంతర కృషి ఫలితంగా జూన్ 18న రాజశ్రీ ఆచూకీ లభించింది. ఆమె ఆచూకీ దొరికిందని, ప్రస్తుతం సురక్షితంగా ఉందని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# రేవంత్ ట్రాప్ లో కిషన్

**హైదరాబాద్, జూన్ 19:**తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిల మధ్య సాగుతున్న మాటల యుద్ధం కేవలం పైకి కనిపిస్తున్న రాజకీయ విమర్శ మాత్రమే కాదు.. దాని వెనుక అత్యంత వ్యూహాత్మకమైన, లోతైన పొలిటికల్ అండ్ డెవలప్‌మెంట్ మేనేజ్‌మెంట్ దాగుంది. కేంద్రంలో క్యాబినెట్ మంత్రిగా, రాష్ట్రంలో బీజేపీకి పెద్ద దిక్కుగా ఉన్న కిషన్ రెడ్డిని రేవంత్ రెడ్డి పదే పదే టార్గెట్ చేయడం, ఆయనపై బీఆర్ఎస్ ముద్ర వేయడం వెనుక సీఎం రేవంత్ రెడ్డి పక్కా ప్లాన్ ప్రకారం అడుగులు వేస్తున్నారు. సాంకేతికంగా చూస్తే కిషన్ రెడ్డికి కేటీఆర్ మాట వినాల్సిన అవసరం అస్సలు లేదు. కిషన్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర క్యాబినెట్ మంత్రి హోదాలో ఉన్నారు, పైగా రాష్ట్రంలో బీజేపీ గెలిస్తే సీఎం రేసులో ఉండే అత్యంత సీనియర్ నేత. అయినప్పటికీ, రేవంత్ రెడ్డి ఆయనను కేటీఆర్ చెప్పినట్లే ఆడుతున్నారు అని విమర్శించడం వెనుక పెద్ద రాజకీయ వ్యూహం ఉంది. తెలంగాణలో బీఆర్ఎస్ బలహీనపడుతున్న తరుణంలో, కాంగ్రెస్‌కు ప్రధాన ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదుగుతోంది. ఈ తరుణంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటేనని, వాటి మధ్య చీకటి ఒప్పందం ఉందనే భావనను ప్రజల్లో బలంగా నాటడం ద్వారా రెండు పార్టీలను ఒకే దెబ్బకు బలహీనపరచాలనేది రేవంత్ రెడ్డి పొలిటికల్ ప్లాన్. ఇక పరిపాలనా కోణంలో చూస్తే.. రేవంత్ రెడ్డి ఇక్కడ అత్యంత చాకచక్యంగా రివర్స్ సైకాలజీ ని ప్రయోగిస్తున్నారు. తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెద్ద ప్రాజెక్టుల అనుమతులు కేవలం సామరస్యపూర్వక చర్చలతో రావడం లేదని రేవంత్ భావిస్తున్నారు. అందుకే, తెలంగాణకు చెందిన ఏకైక కేంద్ర క్యాబినెట్ మంత్రి కిషన్ రెడ్డి.. ఆయనే ఢిల్లీలో ఒత్తిడి తెచ్చి మన ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారు అని పబ్లిక్‌గా నిందలు వేస్తున్నారు. ఇలా చేయడం వల్ల కిషన్ రెడ్డి డిఫెన్స్‌లో



పడతారు. తనపై పడ్డ తెలంగాణ ద్రోహి అనే నిందను తొలగించుకోవడానికి అయినా, కిషన్ రెడ్డి స్వయంగా చొరవ తీసుకుని ఢిల్లీ పెద్దలతో మాట్లాడి రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు తీసుకురావాల్సిన పరిస్థితిని రేవంత్ కల్పిస్తున్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2 విస్తరణ, ఐఆర్ఎఫ్‌సీ నుంచి రావాల్సిన రూ. 13,600 కోట్ల రీఫైనాన్సింగ్ లోన్, ఎన్ఓసీ వ్యవహారంలో ఈ వ్యూహం స్పష్టంగా కనిపించింది. మెట్రో ప్రాజెక్టు టేకోవర్ , లోన్ మంజూరులో కొన్ని సాంకేతిక ఇబ్బందులు, కేంద్ర-రాష్ట్రాల మధ్య నిబంధనల పేచీలు వచ్చాయి. అయితే రేవంత్ రెడ్డి ఆ సాంకేతిక సాకులను పక్కనపెట్టి.. కిషన్ రెడ్డి స్వయంగా కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్‌లను కలిసి ఈ లోన్ రాకుండా అడ్డుకున్నారని, దీని వెనుక కేటీఆర్ కుట్ర ఉందంటూ సంచలన ఆరోపణలు చేశారు. దీనివల్ల సాంకేతిక లోపం కాస్తా, రాజకీయ వివాదంగా మారి.. కిషన్ రెడ్డి ఆ లోన్ క్లియర్ చేయించాల్సిన నైతిక ఒత్తిడిలోకి వెళ్లారు. ఈ మైండ్ గేమ్‌లో రేవంత్ రెడ్డి విన్-విన్ పొజిషన్‌లో ఉన్నారు. ఒకవేళ రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణల ఒత్తిడికి లొంగి, కిషన్ రెడ్డి ఢిల్లీలో మాట్లాడి మెట్రో లోన్ ఎన్ఓసీ లేదా నిధులు ఇప్పించారనుకోండి.. చూశారా, మేము నిలదీస్తేనే ఢిల్లీ దిగొచ్చింది, ప్రాజెక్టు సాధించాం అని కాంగ్రెస్ క్రెడిట్ కొట్టేస్తుంది. అలా కాకుండా కేంద్రం మొండికేసి లోన్ ఆపేస్తే.. బీజేపీ, బీఆర్ఎస్ కలిసే హైదరాబాద్ అభివృద్ధిని, మెట్రో విస్తరణను అడ్డుకున్నాయి అని రాబోయే ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పొలిటికల్ మైలేజ్ సాధించవచ్చు. ఎలా చూసినా కిషన్ రెడ్డిని రేవంత్ తన వ్యూహాత్మక పద్మవ్యూహంలో బంధించేశారు. కేవలం మెట్రో మాత్రమే కాదు.. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, రీజినల్ రింగ్ రోడ్ భూసేకరణ నిధుల విషయంలోనూ రేవంత్ రెడ్డి ఇదే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. గుజరాత్‌లోని సబర్మతి రివర్ ఫ్రంట్ ను అద్భుతంగా చెప్పుకునే బీజేపీ నేతలు, హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారని రేవంత్ ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కిషన్ రెడ్డిని విలన్‌గా చిత్రీకరించడం ద్వారా.. కేంద్రం నుంచి రావాల్సిన క్లియరెన్స్‌లను వేగవంతం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న అసలు దౌత్యం. రేవంత్ రెడ్డి విసురుతున్న ఈ పొలిటికల్ గూగ్లీలను తిప్పికొట్టడం కిషన్ రెడ్డికి అంత సులభం కావడం లేదు. కేవలం నేను అడ్డుకోలేదు.. ఇవన్నీ సాంకేతిక సమస్యలు అని ప్రెస్ మీట్లు పెట్టి వివరణ ఇచ్చుకోవడం వల్ల ప్రజల్లోకి పూర్తి స్పష్టత వెళ్లడం లేదు. రేవంత్ రెడ్డి ప్లాన్ నుంచి కిషన్ రెడ్డి బయటపడాలంటే.. మాటల సమాధానం కంటే చేతల సమాధానమే ముఖ్యం. కేంద్ర మంత్రిగా తనకున్న పవర్‌తో తెలంగాణకు రావాల్సిన మెట్రో అనుమతులు, రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిధులను స్వయంగా ఢిల్లీ నుంచి తెచ్చి, రేవంత్ రెడ్డి కంటే ముందే తానే ప్రెస్ మీట్ పెట్టి ప్రకటించడం ద్వారానే కిషన్ రెడ్డి ఈ రాజకీయ చక్రబంధం నుంచి బయటపడగలరని అనుకోవచ్చు.

# కల్తీ నియంత్రణకు కొత్త ఫోర్స్

**హైదరాబాద్, జూన్ 19:**ప్రస్తుతం మార్కెట్‌లో ఏ వస్తువు చూసినా కల్తీమయంగా మారిపోయింది. తినే తిండి దగ్గరి నుంచి తాగే నీటి వరకు అన్నీ కల్తీలు చేస్తున్నారు. ప్రజలకు కావాల్సిన నిత్యావసర వస్తువులను కల్తీ చేసి.. కొందరు కేటుగాళ్లు భారీగా సొమ్మును వెనకేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతీ వస్తువులోనూ కల్తీ జాడలు ఉండటంపై సర్కార్ సీరియస్‌గా పరిగణించింది. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కల్తీలకు చెక్ పెట్టేందుకు ఏకంగా ఒక స్పెషల్ ఫోర్స్‌ను తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నిత్యావసర వస్తువుల కల్తీ ముఠాల ఆటకట్టించేందుకు ఈ స్పెషల్ ఫోర్స్ చర్యలు చేపట్టనుంది. హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆక్రమణలు, చెరువులు కుంటల్లో ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ.. పెను సంచలనం సృష్టిస్తూ.. కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న హైడ్రా .. డ్రగ్స్, గంజాయి సహా మత్తు పదార్థాల ముఠాల పాలిట శత్రువుగా మారిన ఈగల్ ఫోర్స్ లాగానే వస్తువుల్లో కల్తీని నియంత్రించేందుకు ఒక పవర్‌ఫుల్ స్పెషల్ ఫోర్స్ ఏర్పాటు చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టింది. అయితే ఈ స్పెషల్ ఫోర్స్ కేవలం తనిఖీలు మాత్రమే చేయకుండా.. కల్తీ కేటుగాళ్లపై సెర్చ్ అండ్ సీజ్ ఆపరేషన్లు నిర్వహించడం, వారికి భారీగా జరిమానాలు విధించేలా విశేషమైన అధికారాలను కట్టబెట్టేందుకు ప్లాన్ చేస్తున్నారు. రెవెన్యూ,




మున్సిపల్, హెల్త్, పోలీస్ శాఖల అధికారులతో కలిసి ఏర్పాటు చేయనున్న ఈ స్పెషల్ ఫోర్స్‌కు ఒక సీనియర్ ఐపీఎస్ అధికారిని బాస్‌గా నియమించే ఆలోచనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈ స్పెషల్ ఫోర్స్ ఏర్పాటుకు సంబంధించి.. ఇప్పటికే సమగ్ర ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. హైదరాబాద్‌లో చెరువుల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఏ రకంగా ఉక్కుపాదం మోపుతోందో.. అదే విధంగా కల్తీ దందాపైనా దూకుడుగా వ్యవహరించేలా ఈ కొత్త ఫోర్స్‌ను తయారు చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్‌లో తక్కువ మంది సిబ్బంది ఉండటంతోపాటు.. వారికి నామమాత్రపు అధికారాలు ఉండటంతో కల్తీగాళ్ల ఆటకట్టించడంలో సఫలం కాలేకపోతున్నారు. అదే సమయంలో కల్తీ చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించుకుని నిందితులు తప్పించుకుంటున్నారు. ఇలాంటివి దృష్టిలో పెట్టుకుని.. ఆ స్పెషల్ ఫోర్స్‌కు సర్వాధికారాలు కల్పించాలని సర్కార్ భావిస్తోంది. మార్కెట్లో దొరికే పాలు, నూనెలు, మసాలాల దగ్గరి నుంచి హోటళ్లలో లభించే ఆహార పదార్థాల వరకు ప్రతి ఒక్క వస్తువుపై ఈ ఫోర్స్ నిరంతర నిఘా పెట్టనుంది. ఈ స్పెషల్ ఫోర్స్‌కు ఆయా వస్తువుల శాంపిల్స్ సేకరించే అధికారం మాత్రమే కాకుండా.. నేరుగా ఆ వస్తువుల తయారీ కేంద్రాలపై దాడులు చేయడం.. ఆ వస్తువులు, సంబంధిత హోటల్‌ను కూడా సీజ్ చేసేలా చట్టపరంగా అధికారాలు ఇవ్వనున్నారు. కల్తీకి పాల్పడే వారి లైసెన్సులను రద్దు చేయడంతోపాటు వారికి రూ.కోట్లల్లో పెనాల్టీలు విధించి.. ఇంకోసారి అలాంటి కల్తీలకు పాల్పడకుండా చూసేలా రూల్స్‌ను కఠినతరం చేస్తున్నారు. ఈ కల్తీల వెనుక ఎంతటి పెద్ద వారి అండదండలు ఉన్నా.. వదిలిపెట్టకూడదనే స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నారు. కల్తీ వస్తువుల నిందితులపై నాన్ బెయిలెబుల్ కేసులు పెట్టేలా ఆ స్పెషల్ ఫోర్స్‌కు ప్రత్యేక న్యాయ విభాగాన్ని కూడా అనుసంధానం చేయనున్నారు. ఈ క్రమంలోనే ఈ స్పెషల్ ఫోర్స్‌ను ఎలా తయారు చేయాలి.. దానికి నిధుల కేటాయింపు, చట్టపరమైన అధికారాలకు సంబంధించి సుదీర్ఘ చర్చ జరిపి రిపోర్ట్‌ను రెడీ చేశారు. త్వరలోనే ఆ రిపోర్ట్‌కు కేబినెట్ ఆమోద ముద్ర వేసి.. అమల్లోకి తీసుకువచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# బీఆర్ఎస్ అప్ డేటెడ్...

**హైదరాబాద్, జూన్ 19:**బీఆర్ఎస్ కోసం ఎన్నికల వ్యూహకర్తని నియమించుకోవాలన్న ప్రతిపాదన వచ్చిందా? ఆ విషయమై పార్టీలో గట్టి చర్చే జరిగిందా? సీనియర్ లీడర్స్ ఎలాంటి ప్రతిపాదన చేశారు? అందుకు కేసీఆర్ ఏమన్నారు? అందుసు సంబంధించి గులాబీ దళంలో జరుగుతున్న డిస్కషన్స్ ఏంటి? తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకో రెండున్నరేళ్ళ సమయం ఉంది. ప్రతిపక్ష పార్టీలు ఇప్పట్నుంచే ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ఎలక్షన్ ప్లానింగ్ మొదలు పెట్టేశాయి. ఈ సందర్భంగానే ఎన్నికల వ్యూహకర్తల ప్రస్తావన ఆసక్తికరంగా మారింది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌లో ఈ విషయమై హాట్ హాట్ చర్చలు జరిగినట్టు తెలుస్తోంది. ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలని పట్టు మీదున్న గులాబీ పార్టీ అందుకు తగ్గట్టుగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే ట్రెండ్‌కు తగ్గట్టు పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఒక కీలకమైన వ్యూహకర్తను నియమించుకోవడానికి ప్లాన్ చేశారట సీనియర్స్, ముఖ్య నాయకులు అంతా కలిసి. ముందు వాళ్ళలో వాళ్లు మాట్లాడుకుని ఒక అవగాహనకు వచ్చి.. ఫైనల్‌గా ఇదే విషయాన్ని అధినేత కేసిఆర్ దృష్టికి తీసుకెళ్ళగా ఆయన ఆ ప్రతిపాదనను తిరస్కరించినట్టు తెలుస్తోంది. వాళ్ళు మనకు మించిన వ్యూహకర్తలా అని అన్నట్టు చెప్పుకుంటున్నారు. పార్టీ నేతల ప్రతిపాదనను కేసీఆర్ తిరస్కరించడానికి రెండు ప్రధాన కారణాలు ఉన్నట్టు చెబుతున్నారు పార్టీ నేతలు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు పోరాటం చేయడం, ఆ తర్వాత పదేళ్లు అధికారంలో ఉండటంతో పాటు టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి జాతీయ రాజకీయాల్లోకి కూడా వెళ్ళేలా ప్లాన్ చేశారు కేసీఆర్. వివిధ రాష్ట్రాల్లో పార్టీని విస్తరించడంతోపాటు కేంద్రంలో అధికారం దిశగా పావులు కదిపారాయన. అంత కీలకమైన అలాంటి సమయంలోనే ఎలాంటి వ్యూహకర్తని పెట్టుకోలేదు, ఇప్పుడు మనం వ్యూహకర్తని అంటూ నియమించుకుంటే ఇక ఏదీ మన చేతిలో ఉండదు, పార్టీ మొత్తం వాళ్ళు చెప్పినట్టే నడవాల్సి ఉంటుంది. పార్టీ చేసే కార్యక్రమాలు, పోరాటాల దగ్గర నుంచి ఎన్నికల ముందు సర్వేలు చేసి టికెట్లు ఇచ్చే వరకు ఏదీ మన చేతిలో ఉండదు. పూర్తి బాధ్యతలు స్ట్రాటజిస్ట్‌కు అప్పచెబితేనే వాళ్లు ఆ




పని చేస్తారు. అలా ఏదీ మన చేతిలో లేనప్పుడు వాళ్లతో మనకు అవసరం లేదని అన్నట్టు తెలుస్తోంది. ఒక్కరితో మొదలైన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసే వరకు పోరాడడం, పదేళ్ల పాటు అధికారంలో ఉండే విధంగా వ్యూహాలు రూపొందించిన తాను కొత్తగా ఎవరో మరో వ్యక్తి వచ్చి చెబితే కార్యక్రమాలు చేయాలా అంటూకేసీఆర్ సున్నితంగా తిరస్కరించినట్టు చెబుతున్నారు. ఇక అధికారంలోకి రావడానికి రెండో అంశాన్ని కూడా కేసీఆర్ నేతలకు వివరించినట్టు తెలుస్తోంది. ఇప్పుడు పవర్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, తాము అధికారంలో ఉన్నప్పుడు తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను గుర్తు చేయడంలాంటి వాటితోనే తేలిగ్గా గెలుస్తామని చెప్పినట్టు తెలిసింది. అయితే గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనే... ప్రముఖ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కొన్ని రోజులపాటు సేవలు అందించారు. అప్పుడు పీకే చెప్పిన కార్యక్రమాలు నచ్చకపోవడంతో కేసీఆర్ ఆయన్ని దూరం పెట్టేశారట. అయితే అది బీఆర్ఎస్ అధికారంలో స్వింగ్ లో ఉన్న టైం అని, కానీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి కాంగ్రెస్, బీజేపీలను ఎదుర్కోవాలంటే వ్యూహకర్త అవసరం అన్న వాదనని సీనియర్ నేతలు కొందరు సమర్థిస్తున్నారట. మరికొంతమంది మాత్రం కేసీఆర్ లాంటి రాజకీయ ఉద్దండుడు గులాబీ పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నప్పుడు మరొకరితో పనేముందని క్లారిటీగా చెబుతున్నారట. మొత్తం మీద ఎన్నికల వ్యూహకర్త విషయమై గులాబీ దళంలో గట్టి చర్చే జరుగుతోంది.

## రాజేంద్రనగర్లో కారులో అగ్ని ప్రమాదం...

**రంగారెడ్డి:**బుద్వేల్ పిడిపి చౌరస్తా వద్ద కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఫ్లైఓవర్ కింద రద్దీ ప్రాంతంలో ఘటనతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. ఇంజిన్ భాగంలో ప్రారంభమైన మంటలులలో కారు పూర్తిగా దగ్ధమైయింది. దట్టమైన పొగలతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ను క్లియర్ చేసారు. కారులో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఇంజిన్ ఓవర్హీట్ లేదా షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని అనుమానం.

## చేనేత కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి వినతిపత్రం అందజేసిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్:**వరంగల్ జిల్లా చేనేత సహకార సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 50కు పైగా చేనేత సహకార సంఘాలకు చెందిన సుమారు 5,000 మంది చేనేత కార్మికులు గత మూడు దశాబ్దాలుగా రాష్ట్ర వస్త్రోత్పత్తి రంగానికి వెన్నెముకగా నిలుస్తున్నారు. బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు,గురుకుల విద్యాసంస్థలు మరియు ఇతర ప్రభుత్వ విద్యాసంస్థలకు అవసరమైన బెడ్‌షీట్లు,కార్పెట్లు, యూనిఫాంలు తదితర వస్త్ర ఉత్పత్తులను నిరంతరంగా సరఫరా చేస్తూ వేలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల ఉపాధి, సంక్షేమం మరియు చేనేత రంగ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని, చేనేత ఉత్పత్తులను కేంద్రీకృత టెండర్ విధానం నుంచి మినహాయించాలని,వారి న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ వినతిపత్రం అందజేశారు. చేనేత ఉత్పత్తులను కేంద్రీకృత టెండర్ విధానం నుంచి మినహాయించడం ద్వారా వేలాది మంది చేనేత కార్మికుల ఉపాధిని పరిరక్షించవచ్చని మంత్రి కొండా సురేఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో
# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన - సరితమ్మ..

**జోగులాంబ గద్వాల, జూన్ 19 (స్కై న్యూస్):** కాంగ్రెస్ పార్టీ యువతకు, ప్రజలకు స్ఫూర్తిదాయక నాయకుడు, ప్రజాస్వామ్య పరిరక్షకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సరితమ్మ కార్యాలయం నందు జన్మదిన వేడుకలలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల సహకార సమాఖ్య చైర్‌పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య అధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ దేశ యువతకు ఉపాధి, అవకాశాల కల్పనే రాహుల్ గాంధీ ప్రధాన లక్ష్యమని అన్నారు. యువతే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ దేశంలోని నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడని ఆయన అన్నారు. ఉద్యోగ నియామక పరీక్షలలో తరచూ జరుగుతున్న పేపర్ లీకేజీల కారణంగా లక్షలాది మంది యువత తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే



దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "ఉద్యోగాలు రావాలంటే విధానాల్లో మార్పు రావాలి" అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, యువత సాధికారతకు ప్రాధాన్యం ఇచ్చే భారతదేశ నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు. భగవంతుని ఆశీర్వాదంతో రాహుల్ గాంధీ మరింత ప్రజాసేవ చేసేందుకు బావి భారత ప్రధానమంత్రి కావాలని సరితమ్మ కోరుకుంటున్నట్లు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం కొద్దిమంది పెత్తందారులను ప్రోత్సహించే విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు.. సాధారణ ప్రజలు, రైతులు, యువత ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీకి దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం కలగాలని కోరుతూ పార్టీ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీ శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మధుసూదన్ బాబు, అల్వాల రాజశేఖర్ రెడ్డి, డి.ఆర్.శ్రీధర్, ఎల్లప్ప, సర్పంచ్ నిత్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాల వెంకట్ రెడ్డి, సద్దనోముపల్లి గోపాల్, పాతపాలెం ఆనంద్ గౌడ్, పటేల్ శ్రీనివాసులు, అచ్చన్న గౌడ్, కృష్ణయ్య గౌడ్, సతీష్ యాదవ్, తిమోతి, రాజారెడ్డి, తిమ్మప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# భూ సేకరణ ప్రక్రియ వేగవంతం కావాలి

## ప్రత్యేక టీములు సమన్వయంతో పని చేయాలి

## సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, గద్వాల ఎమ్మెల్యే



**జోగులాంబ గద్వాల, జూన్ 19 (స్కై న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి నెట్టెంపాడు, గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో భూసేకరణ ఆలస్యం కావడంపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని, భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు రెవిన్యూ, సర్వే, ఇరిగేషన్ శాఖల అధికారులతో కలిపి ఏర్పాటు చేసిన ప్రత్యేక టీములు సమన్వయంతో పని చేయాలన్నారు. గట్టు ఎత్తిపోతల పథకంలో భాగంగా రిజర్వాయర్, సమాంతర కాలువల నిర్మాణానికి ఇంకా అవసరమైన భూసేకరణ వేగవంతం కావాలన్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా వివిధ ప్యాకేజీలలో పెండింగ్ లో ఉన్న 541 ఎకరాల్లో గత 15 రోజుల్లో 56 ఎకరాలకు ప్రిలిమినరీ డిక్లరేషన్ ఇచ్చినందున మిగిలిన భూసేకరణ కూడా చేపట్టాలన్నారు. మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను కూడా వేగవంతం చేయాలన్నారు. భూ సేకరణకు సంబంధించి ఎవరైనా రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమైతే సంబంధిత గ్రామాల్లో సభలు నిర్వహించి ప్రాజెక్టుల ఆవశ్యకత, ప్రభుత్వ అవసరాల గురించి వివరించి ఒప్పించాలన్నారు. ఇక నుంచి ప్రతి శుక్రవారం జిల్లాలో ప్రాజెక్టుల భూసేకరణకు సంబంధించి రివ్యూ నిర్వహించడం జరుగుతుందని సంబంధిత అధికారులు భూసేకరణ విషయంలో ఎప్పటికప్పుడు పురోగతిని సాధించి నివేదికలు సమర్పించాలన్నారు. అనంతరం ఆయా మండలాల వారీగా వివిధ గ్రామాల పరిధిలో చేపట్టాల్సిన భూసేకరణ పై సంబంధిత మండలాల అధికారులతో క్షుణ్ణంగా మాట్లాడారు. ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఈఈలు సంజీవ్ ప్రసాద్, శ్రీనివాసులు, ఇతర ఇంజనీర్లు, ఆయా మండలాల తహసిల్దార్ లు, సర్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేతి బచావో అభియాన్ 'అవగాహన సదస్సు



**తెల్కపల్లి 19 జూన్ (స్కై న్యూస్):** నేడు కారువంగా గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం పాలెం వారు జాతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ మరియు వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో కేతి బచావో అభియాన్ అవగాహన సదస్సు కారువంగా రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సేవా నాయక్ సీనియర్ సైంటిస్ట్ మరియు ఓ సంతోష్ కుమార్ గుప్తా గారు, సీనియర్ సైంటిస్ట్ రైతులను ఉద్దేశిస్తూ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను తెలియజేశారు. అలాగే చిరుధాన్యాల సాగు వాటి పోషక విలువలను వివరించారు శ్రీమతి నర్మదా వ్యవసాయ శాఖ అధికారి వానాకాలం సాగులు ముందస్తు చర్యలను గురించి వివరించారు . డాక్టర్ ఓ శైల సస్యరక్షణ శాస్త్రవేత్త సామాగ్రా సస్యరక్షణ యాజమాన్య గురించి వివరించారు ఈ కార్యక్రమానికి శ్రీమతి గౌని శ్రావ్య ఏఈఓ ,శ్రీ అమరేందర్ రెడ్డి కారువంగా గ్రామ సర్పంచ్ ,శ్రీ కోసిరెడ్డి రమణారెడ్డి ,శ్రీ జంగయ్య గ్రామ పెద్దలు మరియు 22 మంది రైతులు సోదరులు పాల్గొన్నారు

## హక రైతు సేవా కేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**జోగులాంబ గద్వాల, జూన్ 19 (స్కై న్యూస్):** గద్వాల నియోజకవర్గంలో కె. టి మండల పరిధిలో కుచినేర్ల గ్రామంలో నంద లిలిహక రైతు సేవా కేంద్రం నుఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే కి షాప్ యజమాని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు ఫర్టిలైజర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి , సత్య రెడ్డి, నందిన్నె ప్రకాశ్ రావు, చైర్మెన్ తిమ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సర్పంచ్ కృష్ణ, మాజీ సర్పంచ్ వెంకట కిషన్ రావు, నాయకులు , మైలగడ్డ చంద్రశేఖర్ , తిక్కన, హరి ప్రసాద్ గౌడ్, కర్రెప్ప రాముడు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర కాలనీ ప్రజలకు చెత్త డంపింగ్ యార్డ్ శాపంగా మారింది..



గద్వాల పట్టణం 9వ వార్డు రాఘవేంద్ర కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ చెత్త డంపింగ్ యార్డ్ స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. గతంలో కాలనీకి దూరంగా ఉన్న ఈ డంపింగ్ ప్రదేశం, ప్రస్తుతం కాలనీ విస్తరించడంతో నివాస గృహాల మధ్యలో ఉన్నట్లుగా మారింది. దీంతో ప్రతిరోజూ వివిధ వార్డుల నుండి తీసుకొచ్చే తడి చెత్త, పొడి చెత్తను ఇక్కడే డంప్ చేయడంతో పరిసర ప్రాంతాల్లో భరించలేని దుర్వాసన వ్యాపిస్తోంది. ఉదయం వాకింగ్‌కు వెళ్లే ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు, మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. చెత్త కుప్పల వల్ల దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి సమీప ఇళ్లలోకి చేరుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే దుర్వాసనతో ఇబ్బందులు పడుతుండగా, రానున్న వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. పర్యావరణ నిపుణుల అభిప్రాయం ప్రకారం, నివాస ప్రాంతాలకు సమీపంలో చెత్త డంపింగ్ కొనసాగితే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, చర్మ వ్యాధులు, శ్వాసకోశ సంబంధిత సమస్యలు పెరిగే ప్రమాదం ఉంది. వర్షాల సమయంలో చెత్తలో నిల్వ ఉండే నీరు దోమల పెంపక కేంద్రాలుగా మారి ప్రజారోగ్యానికి ముప్పుగా పరిణమించే అవకాశం ఉంది. అంతేకాకుండా, చెత్త నుండి వెలువడే దుర్వాసన, విషవాయువులు చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న వారిపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. నివాస ప్రాంతాల మధ్య చెత్త డంపింగ్ కొనసాగడం ప్రజల ఆరోగ్య హక్కులకు భంగం కలిగించే అంశమని స్థానికులు పేర్కొంటున్నారు. కాబట్టి స్థానిక వార్డు కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి రాఘవేంద్ర కాలనీ సమీపంలోని చెత్త డంపింగ్ యార్డ్‌ను తొలగించి, పట్టణానికి కనీసం రెండు నుండి మూడు కిలోమీటర్ల దూరంలో శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించే ప్రదేశానికి తరలించాలని కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం కంటే ముఖ్యమైనది మరొకటి లేదని, సమస్య తీవ్రరూపం దాల్చకముందే అధికారులు చర్యలు తీసుకుని రాఘవేంద్ర కాలనీ వాసులకు ఉపశమనం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## గోవిందుమ్మ పార్థివదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**జోగులాంబ గద్వాల, జూన్ 19 (స్కై న్యూస్);** గద్వాల నియోజకవర్గం కె. టి దొడ్డి మండలం కేంద్రంలోని చెందిన గోవిందమ్మ అనారోగ్యంతో బాధపడుతూ నిన్ను మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది. ఎమ్మెల్యే వెంటనే వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతు, జిల్లా సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి , సత్య రెడ్డి, ఛైర్మెన్ తిమ్మారెడ్డి, సర్పంచ్ నారాయణ నాయకులు, ఉరుకుందు, యుగంధర్ గౌడ్, మెలగడ్డ చంద్రశేఖర్, వెంకటేశ్వర్ రెడ్డి, వీరేష్, కొండన్న, పిల్లి శ్రీను, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట జూన్ 19 (స్కై న్యూస్);** చిన్నచింతకుంట మండల కేంద్రంలో బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలలో శుక్రవారం పాల్గొని, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కేక ని కట్ చేసి సంబరాలు నిర్వహించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు.

తదనంతరం చిన్నచింతకుంట మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి ఎమ్మెల్యే జి.ఎం.ఆర్, మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ అనేక సార్లు పరాజయాలు, వ్యక్తిగత విమర్శలను ఎదుర్కొంటూ ఎంతో పరిణతి చెందిన వినాయకుడిగా ఆయన ఎదిగారన్నారు. దేశవ్యాప్తంగా సాగిన రాహుల్ గాంధీ భారత్ యాత్ర ద్వారా ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటూ మరింత దగ్గర అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## షాద్ నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఎస్ఐఆర్ శిక్షణ కార్యక్రమం..

**రంగారెడ్డి జిల్లా జూన్ 19 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ డివిజన్ పరిధిలో జూన్ 18, 19 తేదీలలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమానికి సంబంధించి ఆయా మండలాలకు కేటాయించిన ఏఎల్ఎంటీ లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా బీఎల్ఓలు, బీఎల్ఏలు, సూపర్‌వైజర్లకు పీపీటీ ద్వారా ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు శిక్షణలో భాగంగా బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయాలని, ఓటర్లు అందుబాటులో లేకపోతే రెండో, మూడోసారి కూడా సందర్శించి ఫారాలు అందజేయాలని సూచించారు ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి సంతకం చేసి తిరిగి బీఎల్ఓకు అందజేయాలని అధికారులు తెలిపారు అదేవిధంగా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారినవారు, మరణించినవారు, డబుల్ ఓటర్ల వివరాలకు సంబంధించిన ఫారాల పరిశీలన అనంతరం డ్రాఫ్ట్ ప్రచురణ తర్వాత ఒక నెలపాటు క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్‌కు అవకాశం ఉంటుందని వివరించారు నిర్ణీత గడువులోగా అవసరమైన వివరాలు సమర్పించిన వారి పేర్లు ఓటరు జాబితాలో కొనసాగుతాయని, వివరాలు అందించని వారి ఓట్లు తొలగించబడే అవకాశం ఉందని తెలిపారు ఈ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను ప్రత్యేకంగా విడుదల చేసినట్లు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మరియు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ షాద్‌నగర్ డివిజన్ గారు వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమాలలో ఆయా మండలాలకు సంబంధించిన తాసిల్దారులు, ఎలక్షన్ డి టీ, మునిసిపల్ కమిషనర్ షాద్ నగర్, బిఎల్వోలు ,బిఎల్ఏలు, సూపర్వైజర్లు, అఫీషియల్స్ తదితరులు పాల్గొనడం జరిగినది

## కర్నాటక లో అక్రమంగా నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్ వలన తెలంగాణ లో ఉన్న ఆర్డీఎస్ ఎడరే

### గత 400 రోజుల నుండి నిర్మాణం చేస్తున్న నాకు తెలియదు అని చీఫ్ ఇంజనీర్ రహీముద్దీన్ అనడం సిగ్గు చేటు

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. రామచంద్రారెడ్డి



**జోగులాంబ గద్వాల, జూన్ 19(స్కై న్యూస్):** ఆర్డీఎస్ ఎగువన 100 మీటర్ల దూరం లో కర్నాటక ప్రభుత్వం కురిడి లిఫ్ట్ ను గత 400 రోజులనుండి 2 టిఎంసి లు అక్రమం గా తరలిచేవిధంగా ఎలాంటి అనుమతి లేకుండా ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. తీర మన ఛీఫ్ ఇంజనీర్ రహీముద్దీన్ అడిగితే నాకు తెలియదు సమాచారం లేదు అని చెప్పడం సిగ్గు చేటు అని అన్నారు ఆర్డీఎస్ పైన మరియూ క్రింద ఏమి జరుగుతుందో తెలుసుకోవాల్సిన బాధ్యత లేదా అని అన్నారు. అదేవిధంగా ప్రక్కన ఉన్న కర్ణాటక ప్రభుత్వం ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా కురిడి లిఫ్ట్ పూర్తి చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం లో ఉన్న కాంగ్రెస్ నాయకులు మరియు ముఖ్యంగా నాగర్కర్నూల్ ఎంపీ మల్లు రవి అనుమతి ఉన్న తుమ్మిళ్ల లిఫ్ట్ సంబంధించిన మల్లమ్మ కుంట వద్దు అని సంబంధిత అధికారులకు లెటర్ ఇవ్వడం శోచనీయం అని అన్నారు. ఇప్పటికే కర్ణాటక లో ఉన్న =ఖా రైతులకు 5000 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలి కానీ 20000 ఎకరాలకు అక్రమంగాసాగు చేస్తున్నరు మరియు ఈ కిరిడి లిఫ్ట్ ద్వారా అదనంగా మరో 2 ూవీజ లు వారికి అక్రమంగా తీసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు అని వారు ఆరోపించారు. మన తెలంగాణ ఆర్డీఎస్ రైతులకు 87500 ఎకరాలకు నీళ్లు పారాలి కానీ 20000 ఎకరాలు కూడా పారడం లేదని ఆరోపించారు వెంటనే కురుడి లిఫ్ట్ రద్దు చేయాలని మరియు మల్లమ్మ కుంట రిజర్వాయర్ పూర్తి చేయాలని లేని పక్షంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీజేపీ అయిజ పట్టణ ఓ మండల అధ్యక్షులు తెలుగు నరసింహ, గోపాలకృష్ణ, లక్ష్మణ్ గౌడ్,భీమన్న, నేత్ర తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఎస్ఐఆర్ శిక్షణ కార్యక్రమం..



**రంగారెడ్డి జిల్లా జూన్ 19 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ డివిజన్ పరిధిలో జూన్ 18, 19 తేదీలలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమానికి సంబంధించి ఆయా మండలాలకు కేటాయించిన ఏఎల్ఎంటీ లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా బీఎల్ఓలు, బీఎల్ఏలు, సూపర్‌వైజర్లకు పీపీటీ ద్వారా ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు శిక్షణలో భాగంగా బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయాలని, ఓటర్లు అందుబాటులో లేకపోతే రెండో, మూడోసారి కూడా సందర్శించి ఫారాలు అందజేయాలని సూచించారు ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి సంతకం చేసి తిరిగి బీఎల్ఓకు అందజేయాలని అధికారులు తెలిపారు అదేవిధంగా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారినవారు, మరణించినవారు, డబుల్ ఓటర్ల వివరాలకు సంబంధించిన ఫారాల పరిశీలన అనంతరం డ్రాఫ్ట్ ప్రచురణ తర్వాత ఒక నెలపాటు క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్‌కు అవకాశం ఉంటుందని వివరించారు నిర్ణీత గడువులోగా అవసరమైన వివరాలు సమర్పించిన వారి పేర్లు ఓటరు జాబితాలో కొనసాగుతాయని, వివరాలు అందించని వారి ఓట్లు తొలగించబడే అవకాశం ఉందని తెలిపారు ఈ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను ప్రత్యేకంగా విడుదల చేసినట్లు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మరియు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ షాద్‌నగర్ డివిజన్ గారు వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమాలలో ఆయా మండలాలకు సంబంధించిన తాసిల్దారులు, ఎలక్షన్ డి టీ, మునిసిపల్ కమిషనర్ షాద్ నగర్, బిఎల్వోలు ,బిఎల్ఏలు, సూపర్వైజర్లు, అఫీషియల్స్ తదితరులు పాల్గొనడం జరిగినది

వార్తాతరంగాలు
శనివారం 20 జూన్ 2026

# బి ఎల్ ఓ లు ఓటర్ల ప్రక్రియను నిర్వహించాలి:తాసిల్దార్ ఎల్లయ్య





**చిన్న చింతకుంట జూన్ 19 (స్కై న్యూస్);** గ్రామాలలో బిఎల్ఓ లు నిర్వహించే ఎస్ ఆర్ ఐ ఓటర్ల ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించాలని తాసిల్దార్ ఎల్లయ్య మండలంలోని అన్ని గ్రామాల బిఎల్ఓ లకు సూచించారు శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ఎస్ ఐ ఆర్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ నిర్వహించారు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో తాసిల్దార్ పాల్గొని మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లా దేవరకథ నియోజకవర్గం ఈఆర్ఓ వారి ఆదేశాల మేరకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు బి ఎల్ వో లు గ్రామాలలో నిర్వహించే ఎస్ ఐ ఆర్ ఐ జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వ ఆదేశాలు కచ్చితంగా అమలు చేసి ఓట్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన కోరారు షెడ్యూల్ ప్రకారం ఈనెల 25 నుంచి బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఎస్ చంద్రశేఖర్, తిరుపతయ్య ఎండి,అమీర్ సీనియర్ అసిస్టెంట్ జి పి ఓ లు వివిధ గ్రామాల వీఎల్వోలు పాల్గొన్నారు.

## దుబ్బాక లక్ష్మారెడ్డి భౌతికాయానికి నివాళులర్పించిన మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్19 (స్కై న్యూస్):** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం, చిన్నగూడూరు మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దుబ్బాక లక్ష్మారెడ్డి నేడు కన్నుమూయడం అత్యంత బాధాకరమని మాజీ మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మరిపెడ బంగ్లాలోని వారి నివాసానికి చేరుకున్న సత్యవతి రాథోడ్ , లక్ష్మారెడ్డి భౌతికాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు లక్ష్మారెడ్డి వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక, రాజకీయ రంగాల్లోనూ విశిష్ట సేవలు అందించారని, వారి మరణం ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని ఆమె అన్నారు భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, బండ బిక్షం రెడ్డి, బోడ శ్రీను నాయక్, కౌసల్యదేవిపల్లి సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి వేణుగోపాల్ రెడ్డి ,పెదబోయిన రంగన్న,షేక్ యాకుబ్ పాషా,యాకుబ్ పఠాన్,లింగమూర్తి,దుబ్బాక వెంకట్ రెడ్డి,బొమ్మకంటి వెంకట్ గౌడ్,తదితరులు

## నరేంద్ర మోడీ 12 ఏళ్ల పాలనపై రెండు రోజులు కార్యక్రమం విజయవంతం చేయాలి..

**బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు**




**జోగులాంబ గద్వాల, జూన్ 19(స్కై న్యూస్):** గద్వాల పట్టణంలోని డీకే బంగాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 ఏళ్ల పాలనపై 20, 21వ తేదీలలో రెండు రోజులు జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు..రేపు మహిళా మోర్చా ఆధ్వర్యంలో మోడీ గారి 12 ఏళ్ల పాలనపై ఉదయం 10 గంటలకు డికె బంగ్లాలో గ్యాస్ ఆయిల్ లేకుండా వంట కార్యక్రమాలు, అనంతరం చిత్రలేఖనం పోటీలు, ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమాలు, ఉంటాయనిఅన్నారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పార్టీ నుండి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వీరమని హాజరు కానున్నారని తెలిపారు..21వ తేదీ న ఉదయం డీకే బంగ్లాలో యోగ కార్యక్రమం అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు మేధావుల సమావేశం ఉంటుంది అని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, బిజెపి జిల్లా యువ నాయకురాలు డీకే స్నిగ్ద రెడ్డి హాజరుకానురని అన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకటరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు రవికుమార్ ఎక్బోటే, శ్యామ్ రావు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సమతా మధు గౌడ్, కౌన్సిలర్ శాలన్న ,బిజెపి నాయకులు రామకృష్ణ తదితరులు ఉన్నారు..

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వాకిటి శేషగిరి కంప్యూటర్స్ బహుమతి



**మక్తల్ జూన్ 19( స్కై న్యూస్ )** నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు మంత్రి వాకిటి శ్రీహరి గారి సోదరుడు వాకిటి శేషగిరి గారు రెండు కంప్యూటర్ సిస్టమ్స్ బహుమతిగా ప్రధానం చేశారు. మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో విద్యార్థుల సమక్షంలో మంత్రి వాకిటి శ్రీహరి గారు విద్యార్థులకు కంప్యూటర్స్ అందజేశారు. ఈ సందర్భంగా డిగ్రీ మొదటి సంవత్సరంలో




జిల్లా టాపర్గా నిలిచిన నలుగురు అమ్మాయిలను శాలువాతో సత్కరించారు. అదే విధంగా డిగ్రీ కాలేజీకి త్వరలో ఒక కొత్త భవనాన్ని కూడా నిర్మిస్తున్నట్టు మంత్రి వాకిటి శ్రీహరి గారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పార్టీ శేషగిరి గారు విద్యార్థులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

**నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం**

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వెల్లడి**



**జోగులాంబ గద్వాల, జూన్ 19 (స్కై న్యూస్):** ఈ నెల 21వ తేదీ జరగనున్న నీట్ – 2026 పునః పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో జరిగిన నీట్ పరీక్షలో పేపర్ లీక్ కారణంగా ప్రభుత్వం ఈనెల 21వ తేదీన ఇట్టి పరీక్షను తిరిగి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. పరీక్ష నిర్వహణ కోసం ఒక కో–ఆర్డినేటర్, నలుగురు చీఫ్ సూపరింటెండెంట్లు, నలుగురు డిప్యూటీ చీఫ్ సూపరింటెండెంట్లు, నలుగురు అబ్జర్వర్లు, 80 మంది ఇన్విజిలేటర్లు నియమించినట్లు వెల్లడించారు.అదేవిధంగా ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక్కో తహసీల్దార్‌ను లైజన్ అధికారిగా నియమించినట్లు తెలిపారు.భద్రతా పరంగా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక ఎస్సై,ఇద్దరు పురుష కానిస్టేబుళ్లు,ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లను విధుల్లో నియమించినట్లు తెలిపారు.పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారన్నారు. నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. హాల్ టికెట్‌తో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒక పోస్టుకార్డ్ సైజ్ ఫోటో తీసుకురావాలని సూచించారు. ఆధార్ కార్డు,పాన్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్,ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్ వంటి ప్రభుత్వం గుర్తించిన ఏదైనా ఒరిజినల్ గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. దివ్యాంగ అభ్యర్థులు వైకల్యాన్ని ధ్రువీకరించే సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు.పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రానికి ఎలక్ట్రానిక్ ఉపకరణాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ లు ఆభరణాలు వంటివి అనుమతించబడవని తెలిపారు.నీట్ పరీక్షకు సంబంధించిన ఏదైనా సమాచారం లేదా సందేహాల నివృత్తి కోసం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.అభ్యర్థులు 7702697697,8309470647, 9848897759 నంబర్లను సంప్రదించి అవసరమైన సమాచారాన్ని పొందవచ్చని పేర్కొన్నారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని,పకడ్బందీ నిఘా నడుమ సజావుగా పరీక్ష జరిగేలా చర్యలు తీసుకున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# రాములమ్మ డిల్లి టూర్ ఫలించేనా ?..



**హైద్రాబాద్ జూన్ 19;** తెలంగాణ కాంగ్రెస్ హై రాజకీయాల్లో ఇప్పుడు 'రాములమ్మ' (విజయ శాంతి) పేరు హాట్ టాపిక్ గా మారింది. పార్టీ అధిష్ఠానం ఇచ్చిన పదవిపై ఆమె అసంతృప్తిగా ఉన్నారా? అంటే అవుననే అంటున్నాయి గాంధీ భవన్ వర్గాలు. ఎన్నికల ముందు కాంగ్రెస్ గూటికి చేరిన సీనియర్ నేత, సినీ నటి విజయశాంతి.. ప్రస్తుతం పార్టీ వ్యవహారాలకు కాస్త దూరంగా ఉంటున్నట్లు కనిపిస్తోంది. పదవులు ఉన్నా లేకపోయినా తనదైన శైలిలో దూకుడు ప్రదర్శించే విజయశాంతి, ఇప్పుడు కాంగ్రెస్ తీరుపై కొంత అసహనంతో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అసంతృప్తి కారణంగానే విజయశాంతి పార్టీ అధికారిక కార్యక్రమాలకు పెద్దగా హాజరుకావడం లేదని తెలుస్తోంది.ఇటీవల ఆమెకు కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టింది. అసలు సీనియర్ల దక్కించుకోవడం అప్పట్లో పెద్ద సంచలనమే సృష్టించింది. అయితే, ఈ ఎమ్మెల్సీ పదవిపై రాములమ్మ అస్సలు హ్యాపీగా లేరన్నది ఇన్సైడ్ టాక్. తన సీనియారిటీకి, ఇమేజ్కు కేవలం శాసనమండలి సభ్యురాలిగా ఉండటం సరిపోదని, తన అసలు రేంజ్ మంత్రి పదవి అని ఆమె భావిస్తున్నట్లు సమాచారం. కేవలం శాసనమండలి సమావేశాలకు మాత్రమే వస్తూ, అదీ మొక్కుబడిగా ప్రశ్నలు వేసి వెళ్ళిపోతున్నారని పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు. పైగా, మొన్నటి మొన్న జరిగిన మండలి సమావేశాల్లో సొంత ప్రభుత్వంపైనే ఆమె కొన్ని ఘాటు వ్యాఖ్యలు చేయడం, పరోక్షంగా తన అక్కసును వెళ్లగక్కడం కాంగ్రెస్ శ్రేణులను విస్మయానికి గురిచేసింది. ఈ పరిణామాలు చూస్తుంటే రాములమ్మ కాంగ్రెస్కు ఏదో ఒక గట్టి అల్టిమేటం ఇవ్వబోతున్నారా అనే అనుమానాలు రాష్ట్రంలో త్వరలోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందనే ప్రచారం సాగుతున్న నేపథ్యంలో, విజయశాంతి తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇక్కడి స్థానిక నేతలతో సంబంధం లేకుండా, నేరుగా హైకమాండ్ను ఢిల్లీలో కలవాలని ఆమె డిసైడ్ అయినట్లు టాక్. ఇప్పటికే మంత్రి పదవుల కోసం పలువురు ఎమ్మెల్యేలు రాహుల్ గాంధీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండగా, రాములమ్మ మాత్రం ఒక పక్కా ప్లాన్తో హస్తిన బాట పడుతున్నారట. తనకు కనుక మంత్రి పదవి ఇస్తే.. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ మైలేజ్కు ఎలాంటి వ్యూహాలతో ముందుకెళ్తానో వివరించడానికి విజయశాంతి ఒక ప్రత్యేక బ్లూ ప్రింట్ కూడా సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. కాగా, గతంలో ఎవరూ ఊహించని విధంగా ఎమ్మెల్సీ పదవిని సొంతం చేసుకున్న రాములమ్మ. అదే జోష్తో ఇప్పుడు మంత్రి పదవిని కూడా సాధించుకుంటే ఆశ్చర్యపోనక్కర్లేదని సొంత పార్టీ నేతలే గుసగుసలాడుకుంటున్నారు. మరి ఢిల్లీ పెద్దలు రాములమ్మ డిమాండ్కు తలొగ్గుతారా? లేదా అనేది రానున్న రోజుల్లో చూడాలి.

# జోగులాంబ గద్వాల జిల్లాలో ఘనంగా ప్రపంచ సికిల్ సెల్ అవగాహనా దినోత్సవం




**జోగులాంబ గద్వాల, జూన్ 19(స్కై న్యూస్):** ఈరోజు ప్రపంచ సికిల్ సెల్ అవగాహనా దినోత్సవాన్ని పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.బస్తీ దవాఖాన మరియు అర్బన్ హెల్త్ సెంటర్, రాంనగర్ నందు ప్రత్యేక అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. జె. సంధ్యా కిరణ్మయి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్వో మాట్లాడుతూ, "సికిల్ సెల్ వ్యాధి వంశపారంపర్యంగా సంక్రమించే రక్తహీనత వ్యాధి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో దీని ప్రభావం ఎక్కువగా ఉంది. వివాహానికి ముందే యువతీ యువకులు తప్పనిసరిగా సికిల్ సెల్ స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవాలి. జిల్లాలో అన్ని పీహెచ్సీ యూపీహెచ్‌సీ బస్తీ దవాఖానల్లో ఈ పరీక్ష ఉచితంగా అందుబాటులో ఉంది. వ్యాధి ఉన్నవారు నిరాశ చెందకుండా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందులు, రక్త మార్పిడి సేవలు వినియోగించుకోవాలి" అని పిలుపునిచ్చారు.జిల్లా సికిల్ సెల్ మరియు ఎంహెచ్ఎన్ ప్రోగ్రాం అధికారి డా. ప్రసూనారాణి గారు మాట్లాడుతూ, సికిల్ సెల్ ఉన్నట్లయితే హైడ్రాక్సీయూరియా మందులు, ఫోలిక్ యాసిడ్ ఉచితంగా అందిస్తామని. ప్రతి నెలా ఫాలోఅప్ చేస్తున్నాము" అని వివరించారు.

**కార్యక్రమంలోని ముఖ్యాంశాలు**

1. అవగాహన ర్యాలీ: ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు, వార్డు ప్రజలతో రాంనగర్ వీధుల్లో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. "పెళ్లికి ముందే పరీక్ష చేయించుకో – సికిల్ సెల్‌ను దూరం పెట్టుకో" అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. 2. ఉచిత స్క్రీనింగ్ శిబిరం: శిబిరంలో 85 మందికి వ్యాధి పట్ల అవగాహన కల్పించి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. 12 మందికి ఎదీ ఎలక్ట్రోఫోరెసిస్ కోసం రిఫర్ చేశారు. 3. పోస్టర్ ఆవిష్కరణ: సికిల్ సెల్ వ్యాధి లక్షణాలు, నివారణపై తెలుగులో రూపొందించిన పోస్టర్లను డీఎంహెచ్వో ఆవిష్కరించారు.ఇట్టి కార్యక్రమంలో యూపీహెచ్‌సీ వైద్యాధికారి డా.శరణ్య.. జిల్లా డెమో ఆఫీసర్ హిరియానాయక్, సూపర్‌వైజర్లు, హనుమంతు, నరసయ్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, రాంనగర్ వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు."ఒక్క పరీక్షతో భవిష్యత్తును కాపాడుకుందాం – సికిల్ సెల్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం" అనే నినాదంతో కార్యక్రమం ముగిసింది

# మక్తల్ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో షెడ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి...



**మక్తల్ జూన్ 19 ( స్కై న్యూస్)** నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ పట్టణంలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో రూ. 36 లక్షల వ్యయంతో నిర్మించే షెడ్డు కు మంత్రి వాకిటి శ్రీహరి గారు శుక్రవారం ఉదయం పూజ చేశారు. షెడ్డు నిర్మాణానికి ప్రస్తుతం మంజూరైన నిధులు కొరత ఏర్పడితే అదనంగా నిధులు మంజూరు చేస్తానని అన్నారు. నీయమ్మ నిష్టాలతో అయ్యప్ప మాల వేసి దీక్ష తీసుకునే సాములకు మౌలిక సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని. ఇటీవల జరిగిన మహా పడిపూజ కార్యక్రమం సందర్భంగా అయ్యప్ప స్వాములు తన దృష్టికి తీసుకు రాగా నిధులు మంజూరు చేసి నేడు భూమి పూజతో నిర్మాణ పనులు మొదలు పెట్టారు. శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ వరకు షెడ్డు నిర్మాణం పూర్తి చేయాలని మంత్రి అన్నారు. మక్తల్ లో గత 60 సంవత్సరాలుగా శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష మాల వేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇక్కడ గురుస్వామితో మాల వేసుకుని దీక్ష కొనసాగించేందుకు ప్రాముఖ్యత ఇస్తారని. 12 సంవత్సరాల కిందట విరారంగా నిధులు సేకరించి శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించారు. రోజు రోజుకు అయ్యప్ప మాల ధారణ తీసుకునే భక్తుల సంఖ్య పెరగడంతో మౌలిక వసతులకు ఇబ్బంది ఏర్పడుతున్నాయని. వసతుల కొరత ఉందని మంత్రి గారికి చెప్పడంతో నిధులు మంజూరు చేసి భూమి పూజతో త్వరగా షెడ్ నిర్మాణం పూర్తి చేసి మా పూజ వరకు సిద్ధం చేయాలని కమిటీ సభ్యులను నిర్వాహకులను మంత్రి వాకిటి శ్రీహరి కోరారు. ఇట్టి కార్యక్రమంలో అశోక్ గురు స్వామి. అనిల్. గణేష్. నీల గౌడ్. కట్ట సురేష్. అయ్యప్ప స్వాములు. మక్తల్ మున్సిపాల్ చైర్ పర్సన్ వాకిటి మానస. నాయకులు. భక్తులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ డి ఈ ఓ గా బాధ్యతలు చేపట్టిన యాదయ్యకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉబేద్ పటేల్.



**రంగారెడ్డి జిల్లా, జూన్ 20 (స్కై న్యూస్):** హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ)గా నూతన బాధ్యతలు స్వీకరించిన యాదయ్యను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉబేద్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ అబిడ్స్‌లోని డి ఈ ఓ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ నేత ఉబేద్ పటేల్ యాదయ్యకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఉబేద్ పటేల్ మాట్లాడుతూ నూతన బాధ్యతల్లో యాదయ్య విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్ఐ సయ్యద్ ముఖ్తార్ అలీ, అజం నవాబ్, మాజ్హర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌సిహెచ్‌పి లో బొగ్గు రవాణా ఏర్పాట్లను పరిశీలించిన కోల్ మూవ్‌మెంట్ అధికారి బి. వెంకన్న

**సింగరేణి జూన్ 19 (స్కై న్యూస్ ):**కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సిహెచ్‌పి రుద్రంపూర్ రైల్వే సైడింగ్‌లను బి. వెంకన్న,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) సందర్శించారు. ఈసందర్శనలో భాగంగా ఆయన ఆర్‌సిహెచ్‌పి రుద్రంపూర్ రైల్వే సైడింగ్‌లలోని బొగ్గు లోడింగ్, రవాణా సదుపాయాలు, మౌలిక వసతులు నిర్వహణ విధానాలను పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. బొగ్గు రవాణా ప్రక్రియ మరింత సమర్థవంతంగా జరిగేలా అవసరమైన సూచనలు చేశారు. ఈ పర్యటనలో భాగంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ ప్రాంగణంలో నిర్మించనున్న ఆలయానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి. వెంకన్న, ఐ ఆర్ టి ఎస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) మాట్లాడుతూ, కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయ ప్రాంగణంలో ఆలయ నిర్మాణానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉద్యోగుల్లో సానుకూల ఆలోచనలను పెంపొందించడంతో



పాటు ప్రశాంతమైన కార్యాలయ వాతావరణం ఏర్పడేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యాలయ ప్రాంగణంలో నిర్మించనున్న ఆలయం ఉద్యోగులు, కార్మికులకు ఆధ్యాత్మిక చైతన్యాన్ని అందించి, మనోధైర్యాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి. వెంకన్న, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్), కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తో పాటు ఎస్.ఓ టు జీఎం ఎం.



గోవిందరావు, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి , ఏజీఎం (ఫైనాన్స్) బీభత్స , ఇన్‌చార్జ్ సివిల్ కె. రాజారాం , ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ , సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ బి. తౌర్య , జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ కె. శ్రీనివాస్ ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య , ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ సౌజన్య , ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ సాగర్ , ఇతర అధికారులు, ఉద్యోగులు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పెద్ద జట్రం మహిళా సమైక్య భవనానికి భూమి పూజ



**ఉట్కూర్ జూన్ 19( స్కై న్యూస్ )** నారాయణపేట జిల్లా ఉట్కూరు మండల పరిధిలోని పెద్ద జట్రం మహిళా సమైక్య భవనానికి సర్పంచ్ వెంకటేష్. పి ఆర్ ఏ ఈ అజయ్ రెడ్డి. ఏ పి ఎం హరి నారాయణ శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాకిటి వెంకటేష్ మాట్లాడుతూ. ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తుందని గ్రామాల్లో మహిళలు సభ్యులు సమావేశాలు నిర్వహించేందుకు మహిళా సమైక్య భవనాలు నిర్మిస్తుందని అన్నారు. ఈ మహిళా సమైక్య అందరి సహకారంతో త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని పథకాలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందుతే కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయి అన్నారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కృషి చేస్తానని మహిళలు స్వాసక్తితో ముందుకు వచ్చే వివిధ చేతి వృత్తుల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భవిత. సీసీ విజయ్. మహిళ సంఘం అధ్యక్షులు ఇందిరమ్మ.జ్యోతి.హరిత. సభ్యులు గౌరమ్మ. నాయకులు వీర రాఘవరెడ్డి. వాకిటి కనకప్ప. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యానికి ఒక శక్తివంతమైన సాధనంగా మారిన సోషల్ మీడియా

**యువతపై సోషల్ మీడియా విశేష ప్రభావం**

**హైద్రాబాద్ జూన్ 19;**21వ శతాబ్దంలో సమాచార సాంకేతిక రంగం విపరీతంగా అభివృద్ధి చెందడంతో సామాజిక చైతన్యానికి ఒక శక్తివంతమైన సాధనంగా మారింది సోషల్ మీడియా. దీనితో ప్రపంచం ఒక కుగ్రామంగా మారిపోయింది. ఈ మార్పులో సోషల్ మీడియా అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. ఒకప్పుడు వార్తలు తెలుసుకోవడానికి పత్రికలు, రేడియో, టెలివిజన్ వంటి సంప్రదాయ మాధ్యమాలపై ఆధారపడాల్సి వచ్చేది. కానీ నేడు మొబైల్ ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచంలో ఎక్కడ ఏం జరుగుతుందో క్షణాల్లో తెలుసుకునే అవకాశం కలిగింది. ఫేస్బుక్, వాట్సాప్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్), ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలు ప్రజల జీవితంలో విడదీయరాని భాగంగా మారాయి. అయితే సోషల్ మీడియా సమాజానికి వరమా, శాపమా అనే చర్చ నిరంతరం కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా ఇది సామాజిక చైతన్యాన్ని పెంచుతున్నదా? లేక సమాజంలో విభేదాలు, విద్వేషాలు పెంచడానికి కారణమవుతున్నదా? అనే ప్రశ్నకు సమాధానం వెతకాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియా సామాజిక చైతన్యానికి ఒక శక్తివంతమైన సాధనంగా మారింది. గతంలో ప్రజలకు తెలియని అనేక సామాజిక సమస్యలు ఇప్పుడు సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వస్తున్నాయి. ఎక్కడైనా అన్యాయం జరిగినా, అవినీతి జరిగినా, ప్రజల హక్కులు తీఎ ఉల్లంఘించబడినా క్షణాల్లో లక్షల మందికి సమాచారం చేరుతోంది. దీంతో ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. ముఖ్యంగా విద్యార్థులు, యువత, మహిళలు, వెనుకబడిన వర్గాలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచడానికి సోషల్ మీడియా మంచి వేదికగా నిలిచింది. ఒకప్పుడు ప్రధాన మీడియా ప్రాధాన్యం ఇవ్వని అంశాలు కూడా సోషల్ మీడియా ద్వారా దేశవ్యాప్తంగా చర్చకు వస్తున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడంలో కూడా సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోంది. ప్రభుత్వ విధానాలు, చట్టాలు, ప్రజా సమస్యలపై ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు. అనేక సందర్భాల్లో ప్రజల స్పందనను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు నిర్ణయాలు మార్చుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. సామాజిక




ఉద్యమాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, హక్కుల సాధన కోసం జరిగే పోరాటాలు సోషల్ మీడియా ద్వారా మరింత బలపడుతున్నాయి. ఒక ప్రాంతంలో ప్రారంభమైన ఉద్యమం దేశవ్యాప్తంగా వ్యాప్తి చెందడానికి సోషల్ మీడియా ప్రధాన కారణంగా నిలుస్తోంది. సోషల్ మీడియాకు మరో ముఖం కూడా ఉంది. అదే దుర్వినియోగం. తప్పుడు వార్తలు, అసత్య ప్రచారాలు, వదంతులు సోషల్ మీడియా ద్వారా వేగంగా వ్యాపిస్తున్నాయి. ఏ సమాచారం నిజమో, ఏది అబద్ధమో తెలుసు కోవడం సాధారణ ప్రజలకు కష్టంగా మారుతోంది. కొందరు వ్యక్తులు, సంస్థలు లేదా రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ఉద్దేశపూర్వకంగా వ్యాప్తి చేస్తున్నారు. దీనివల్ల సమాజంలో గందరగోళం ఏర్పడటమే కాకుండా కొన్నిసార్లు హింసాత్మక సంఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి కుల, మత, ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టడంలో కూడా సోషల్ మీడియా కొంతమేర ప్రతికూల పాత్ర పోషిస్తోంది. ద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు, అసత్య ప్రచారాలు సమాజంలో సామరస్యాన్ని దెబ్బ తీస్తున్నాయి. ఒక చిన్న సంఘటనను వక్రీకరించి ప్రచారం చేయడం వల్ల పెద్ద ఎత్తున ఉద్రిక్తతలు ఏర్పడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా యువతపై సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. సమాచారాన్ని పొందడానికి ఉపయోగపడుతున్నప్పటికీ, అధిక వినియోగం వ్యసనంగా మారుతోంది. గంటల తరబడి మొబైల్ ఫోన్లలో గడపడం వల్ల చదువులు, ఉద్యోగాలు, కుటుంబ సంబంధాలు దెబ్బతింటున్నాయి. ఇతరుల జీవితాలతో తమ జీవితాలను పోల్చుకొని నిరాశకు గురయ్యే పరిస్థితులు కూడా పెరుగుతున్నాయి. మానసిక ఆరోగ్య సమస్యలు, ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలకు కూడా సోషల్ మీడియా అధిక వినియోగం ఒక కారణంగా మారుతోందని జ౹ు నిపుణులు చెబుతున్నారు. అయితే రాజకీయ రంగంలో సోషల్ మీడియా ప్రభావం అత్యంత ఎక్కువగా ఉంది. రాజకీయ పార్టీలు ప్రజలకు చేరువ కావడానికి దీనిని కొన్నిసార్లు వాస్తవ చర్చల కంటే ప్రచారాలు, వ్యక్తిగత దూషణలు, ద్వేషపూరిత వ్యాఖ్యలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను గౌరవించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, సోషల్ మీడియాలో విభేదాలను శత్రుత్వంగా మార్చే ధోరణి పెరుగుతోంది. ఇది ప్రజాస్వామ్య విలువలకు కూడా సవాలుగా మారుతోంది. సోషల్ మీడియా మంచిదా చెడ్డదా అనే ప్రశ్నకు ఒకే సమాధానం ఉండదు. అది పూర్తిగా దానిని ఉపయోగించే వ్యక్తులపై ఆధారపడి ఉంటుంది. కత్తితో పండును కోయవచ్చు, అదే కత్తితో హాని కూడా చేయవచ్చు. అలాగే సోషల్ మీడియా ద్వారా జ్ఞానాన్ని పంచవచ్చు, సమాజాన్ని చైతన్యవంతం చేయవచ్చు. అదే సమయంలో అసత్యాలు, విద్వేషాలు కూడా వ్యాప్తి చేయవచ్చు. కాబట్టి సమస్య వేదికలో కాదు, దాని వినియోగంలో ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించడం అత్యంత అవసరం. ఏ సమాచారాన్ని అయినా నమ్మే ముందు దాని నిజానిజాలను పరిశీలించాలి. ద్వేషపూరిత ప్రచారాలకు దూరంగా ఉండాలి. సమాజంలో ఐక్యత, సామరస్యం, అవగాహన పెంచే సందేశాలను ప్రోత్సహించాలి. ముఖ్యంగా యువత సోషల్ మీడియాను జ్ఞానార్జన, వ్యక్తిత్వ వికాసం, సామాజిక చైతన్యం కోసం ఉపయోగించాలి. మొత్తంగా చూస్తే సోషల్ మీడియా ఒక శక్తివంతమైన సాధనం. అది సామాజిక చైతన్యానికి గొప్ప వేదికగా మారగలదు. అదే సమయంలో దుర్వినియోగం చేస్తే సమాజంలో విభేదాలు, విద్వేషాలు పెంచే ప్రమాదం కూడా ఉంది. సోషల్ మీడియాను బాధ్యతతో, వివేకంతో వినియోగించినప్పుడే అది సమాజ పురోగతికి దోహదపడే సాధనంగా నిలుస్తుంది.

వ్యాసకర్త
బూర్గుపల్లి కృష్ణ యాదవ్

# మానవతా విలువలతో రెడ్ క్రాస్ సేవలు...



**రెడ్ క్రాస్ చైర్మన్ ఆకుతోట సాయిబాబు**

**నాగర్ కర్నూల్ జూన్ 19 (స్కైన్యూస్)** మానవతా విలువలతో ప్రజలకు సేవలు అందించేందుకు రెడ్ క్రాస్ సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందని రెడ్ సొసైటీ చైర్మన్ ఆకుతోట సాయిబాబు అన్నారు రాష్ట్ర పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని మునిసిపల్ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ వైస్ చైర్మన్ బాదం రమేష్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తో పాటు పలువురు కౌన్సిలర్లకు సభ్యత్వం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నో క్లిష్ట పరిస్థితులలో ప్రజలకు అండగా నిలిచి మౌలిక వసతులను కల్పించడంతోపాటు జీవిత భద్రతను కల్పించడంలో రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. అందరి సహకారంతో జిల్లా కేంద్రంలో బ్లడ్ బ్యాంకు నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తామని అన్నారు సమావేశం లో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ సూరంపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ నూతన మేనేజింగ్ కమిటీ ఏర్పడిన తర్వాత ఎటువంటి కమిటీలు వేయలేదని వైస్ చైర్మన్ పర్యవేక్షణలో మాత్రమే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు సమావేశంలో మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ మాట్లాడుతూ జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న రక్తదాన శిబిరాల వల్ల ఇద్దరు తమ ప్రాణాలను కాపాడుకున్నారని అలాంటి సొసైటీలో తమకు సభ్యత్వం అందించిన చైర్మన్ అభినందించారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు

# ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి..



**భవన నిర్మాణాలకు అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేయాలి**


**నాగర్ కర్నూల్ జూన్ 19 (స్కై న్యూస్)** మహిళల భద్రతకు నిరంతరం కృషి చేస్తున్న భరోసా కేంద్ర భవన నిర్మాణానికి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి మౌలిక వసతులు కల్పించేందుకు అనువైన ప్రాంతాన్ని గుర్తించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ సూచించారు భవన నిర్మాణాల స్థలాలను ఎంపిక చేసేందుకు శుక్రవారం వారు కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణను మరింత పటిష్టం చేసేందుకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎంతో కీలకమని అన్నారు. అదేవిధంగా మహిళల చిన్నారుల భద్రతకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం ఎంతో కృషి చేస్తుందని వాటికి సొంతంగా భవనం నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించి సర్వే నెంబర్లు ప్రభుత్వ యాజమాన్య హక్కులు మొత్తం భూమి విస్తీర్ణం హద్దుల వివరాలను త్వరితగత్రాభించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. భరోసా కేంద్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు కౌన్సిలింగ్ న్యాయ సహాయ వైద్య సేవలు పోలీస్ సహకారం అందిస్తున్నట్లు వివరించారు. ప్రజా భద్రత మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్ అదనపు ఎస్పి నోముల వెంకటేశ్వర్లు ఆర్డిఓ సురేష్ బాబు తహసిల్దార్ తబితా రాణి తో పాటు రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు

# "హైజీనిక్, హెల్తీ మీల్ ప్రిపరేషన్" అంశంపై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం

**మహబూబాబాద్, 19(స్కై న్యూస్)** విద్యాశాఖ ఆధ్వర్యంలో పీఎం పోషణ (మధ్యాహ్న భోజన పథకం) కింద "హైజీనిక్, హెల్తీ మీల్ ప్రిపరేషన్" అంశంపై శుక్రవారం టి జి ఎం ఎస్ అనంతారంలో జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత, పరిశుభ్రత మరియు పోషక విలువలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు మరియు వంట కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు మరియు కుక్-కమ్-హెల్పర్లకు ఆహార పదార్థాల సురక్షిత నిల్వ, వంటశాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, సురక్షిత ఆహార తయారీ విధానాలు, పోషకాహార ప్రమాణాలు, ఆహార వ్యర్థాల నివారణ, నాణ్యత నియంత్రణ మరియు ప్రభుత్వ మార్గదర్శకాల అమలుపై సవివరంగా అవగాహన



కల్పించారు. అదేవిధంగా, పీఎం, పోషణ పథకం విజయవంతమైన అమలుకు ప్రతి పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగించాలని, విద్యార్థులకు ఆరోగ్యకరమైన మరియు పోషకాహారం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డీఈవో సూచించారు. ఈ శిక్షణ ద్వారా పొందిన అవగాహనను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌గా పి. వీరయ్య, బి. నరేందర్ వ్యవహరించి, పరిశుభ్రమైన ఆహార



తయారీ, పోషకాహార ప్రమాణాలు మరియు ఆహార భద్రత అంశాలపై సవివరంగా శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓలు), కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, జిల్లా కో-ఆర్డినేటర్లు పి. పూర్ణచందర్, వి. సురేష్, వెంకటేశ్వర్లు, టిజీఎంఎస్ ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు, జిల్లా మధ్యాహ్న భోజన పథకం ఇన్‌చార్జి ఎం. గణేష్, శ్రీకాంత్, సాయిచరణ్, ముజాహిద్ అలీ, కుక్-కమ్-హెల్పర్లు మరియు ఇతర విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటాం తాసిల్దార్.జీకే మోహన్

**ఆత్మకూర్ జూన్ 19 (స్కై న్యూస్)**ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శ్రీ పరమేశ్వర స్వామి చెరువు స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని మండల తాసిల్దార్ జి కే మోహన్ తెలిపారు ఈ విషయమై ఇప్పటికే నీటిపారుదల శాఖ అధికారులతో ప్రాథమికంగా చర్చించామని చెప్పారు త్వరలోనే సమగ్ర విచారణ జరిపి అక్రమంగా దారులపై ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ స్పష్టం చేశారు సర్కార్ ల్యాండ్ ఎక్కడున్నా సరేఇదివరకే ఆత్మకూరు పరిధిలో సూచిక బోర్లు ఏర్పాటు చేసిన కూడా అక్రమంలో బాగా జరుగుతున్నాయని ఇదివరకే సమాచారం అందింది ఈ సమాచారాన్ని తక్షణమే పరిష్కరించాలనిగ్రామస్తులు కోరారు

వార్తాతరంగాలు
శనివారం 20 జూన్ 2026

# విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి...

**పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి**

**పాత పాల్వంచ జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాలను సందర్శించిన విమలాదేవి**



**పాల్వంచ జూన్ 19( స్కై న్యూస్):**విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తద్వారా మంచి భవిష్యత్తుకు పునాదులు వేయాలని కొత్తగూడెం కార్పొరేషన్ పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. శుక్రవారం పాత పాల్వంచలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విమలాదేవి సందర్శించారు. తరగతులు ఆరంభానికి ముందు విద్యార్థులు ఉపాధ్యాయులు జరిపిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విమలాదేవి మాట్లాడుతూ పాత పాల్వంచ పాఠశాలలో చదివి ఎంతోమంది మంచి స్థాయిలో ఉన్నారని అన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు మంచి నడవడిక నేర్పాలని కొత్వాల విములదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీమతి పద్మలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి...

**ఎంఈవో మనోహర్‌కు వినతిపత్రం అందించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు**




**రంగారెడ్డి జిల్లా జూన్ 19 (స్కై న్యూస్):** ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్న అధిక ఫీజులను వెంటనే అరికట్టాలని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) రంగారెడ్డి జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం మండల విద్యాధికారి (ఎంఈవో) మనోహర్‌కు జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్ నాయక్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పవన్ చౌహాన్ మాట్లాడుతూ విద్య హక్కు తప్ప వ్యాపారం కాదన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అధిక ఫీజులు, డొనేషన్లు వసూలు చేస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలల ప్రాంగణాల్లో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంల విక్రయాలను అరికట్టాలని, ప్రైవేట్ పాఠశాలలపై తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడంతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి చౌహాన్, నితీష్, చరణ్, హర్ష, చందు, శివ ప్రసాద్, శివానంద్, విశాల్, అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవులను విషప్రయోగంతో చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**యువసత్తా లక్ష్మణ్ కుమార్**



**రంగారెడ్డి జిల్లా జూన్ 19 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొత్తూర్ మండలం కుమ్మరిగూడ గ్రామంలో ఓ పాడి రైతుకు చెందిన పది ఆవులు అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటనపై యువసత్తా నాయకుడు లక్ష్మణ్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నోరులేని జీవాలకు విషపూరిత ఆహారం ఇచ్చి చంపడం అమానుషమని అన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేసి, చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. అలాగే పది ఆవులను కోల్పోయి తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్న రైతు కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకుని తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, పశుసంపదను రక్షించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని లక్ష్మణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# ఉట్కూరు మండల కేంద్రంలోని పాఠశాలల సందర్శన కలెక్టర్..



**ఉట్కూర్ జూన్ 19 ( స్కై న్యూస్ )** నారాయణపేట జిల్లా ఉట్కూరు మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ వీధిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి. మెనూ పాటించాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం ద్వారా ఎన్రోల్మెంట్ ఎంత జరిగిందని హెచ్ఎం లను అడిగి తెలుసుకున్నారు. శ్రీరామ్నగర్ పాఠశాలలో బియ్యం పరిశీలించిన కలెక్టర్ బియ్యంలో పురుగులు ఉన్నాయని. బియ్యం బస్తాలను తిరిగి పంపించి. వేరే బియ్యం బస్తాలను తప్పించుకోవాలని ఆ పాఠశాల హెచ్ఎం ను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదోతరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయురాలు చెప్తున్నా ఇంగ్లీష్ పాఠం బోధన తీరును పరిశీలించారు. అర్థం కాని విషయాలను మళ్లీ టీచర్ను అడిగి తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అందరూ 550 మార్కులకు పైగా సాధించాలన్నారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించారు. చివరగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి కంప్యూటర్ గదిని పరిశీలించారు. పదో తరగతి గదిలో హిందీ పాఠం బోధన విధానాన్ని చూసి. ఇందులో విద్యార్థులకు ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు చూశారు. అందుబాటులో ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తేవాలన్నారు. పాఠశాల ఆవరణలో ఖాళీగా ఉన్న స్థలంలో మరికొన్ని మరుగు దొడ్లు అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఎంపీడీవో కు సూచించారు. పక్కనే ఉన్న ఉర్దూ మీడియం తరగతిని పరిశీలించారు. ఉర్దూ మీడియం కొనసాగుతున్న తరగతి గదులు శిథిల వ్యవస్థకు చేరాయని గ్రామ సర్పంచ్ రేణుక భరత్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా. అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్కూర్ తహసిల్దార్ అశోక్ కుమార్. ఎంపీడీవో కిషోర్ కుమార్. ఎంపీ ఓ బాలాజీ. ఆయా పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలిగా మారిన కలెక్టర్

**నారాయణపేట జూన్ 19 (స్కైన్యూస్)** నారాయణ పేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఉపాధ్యాయురాలిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. లెక్కలు సులభంగా ఎలా చేయాలో బోర్డు పై చేసి చూపించారు. ఉట్కూర్ మండలంలోని తిప్రస్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైబ్రేరీ, మధ్యాహ్న భోజనానికి వినియోగించే నిత్యవసర సరుకులను పరిశీలించారు. మెనూ పాటించక పోవడంపై వంట ఏజెన్సీ నిర్వాహకులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలోని 2, 4 వ తరగతి గదుల్లోకి వెళ్ళి బోర్డుపై లెక్కలు చేసి చూపించారు.



**ఉట్కూర్ మండల కేంద్రంలోని పాఠశాలల సందర్శన**

ఉట్కూర్ మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ వీధిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, మెనూ పాటించాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో బడి బాట కార్యక్రమం ద్వారా ఎన్ రోల్ మెంట్ ఎంత జరిగిందని హెచ్ ఎం లను అడిగి తెలుసుకున్నారు. శ్రీరామ్ నగర్ పాఠశాలలో బియ్యం పరిశీలించిన కలెక్టర్ బియ్యంలో పురుగులు ఉన్నాయని, బియ్యం బస్తాలను తిరిగి పంపించి, వేరే బియ్యం బస్తాలను తెప్పించుకోవాలని ఆ పాఠశాల హెచ్ ఎం ను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయురాలు చెబుతున్న ఇంగ్లీష్ పాఠం బోధన తీరును పరిశీలించారు. అర్థం కానీ విషయాలను మళ్ళీ టీచర్ ను అడిగి చెప్పించుకోవాలని విద్యార్థినులకు సూచించారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అందరూ 550 మార్కులకు పైగా సాధించాలన్నారు. మధ్యాహ్న భోజన నాణ్యత ను పరిశీలించారు. చివరగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి కంప్యూటర్ గదిని పరిశీలించారు. పదో తరగతి గదిలో హిందీ పాఠం బోధన విధానాన్ని చూసి, హిందీలో విద్యార్థులకు ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టారు. పాఠశాలలో మరుగు దొడ్ల ను చూశారు. అందుబాటులో ఉన్న మరుగుదొడ్ల ను వినియోగంలోకి తేవాలన్నారు. పాఠశాల ఆవరణలో ఖాళీగా ఉన్న స్థలంలో మరికొన్ని మరుగు దొడ్లు, అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయించాలని ఎంపీడీవో కు సూచించారు. పక్కనే ఉన్న ఉర్దూ మీడియం తరగతిని పరిశీలించారు. ఉర్దూ మీడియం కొనసాగుతున్న తరగతి గదులు శిథిలావస్థకు చేరాయని గ్రామ సర్పంచి రేణుకా భరత్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్కూర్ తహసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో కిషోర్ కుమార్, ఎంపీవో బాలాజీ, ఉప సర్పంచి, ఆయా పాఠశాలల హెచ్ ఎం లు పాల్గొన్నారు.

# రూ.50.73 కోట్లతో రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి

**రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో కలిసిశంకు స్థాపనలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైద్రాబాద్ జూన్19 ;** రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో కలిసి రూ.50.73 కోట్లతో రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . శ్రీకారం చుట్టారు.రూ.36.65 కోట్లతో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మినీ స్టేడియంల నిర్మాణం, క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి శంకుస్థాపన చేసిన సీఎం

రూ.14.08 కోట్లతో గచ్చిబౌలి, ఎల్బీ స్టేడియంలలో బాల బాలికల క్రీడా శిక్షణకు వివిధ అకాడమీలను ప్రారంభించిన సీఎం

**శంకుస్థాపనల వివరాలు:**

రూ.10 కోట్లతో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందుర్గ్ మండల కేంద్రంలో మినీ స్టేడియం నిర్మాణం

రూ.10 కోట్లతో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని డా.,బీఆర్ అంబేద్కర్ స్టేడియం ఆధునీకరణ

రూ.4 కోట్లతో నారాయణపేట్ జిల్లా నర్వ మండల కేంద్రంలో మినీ స్టేడియం నిర్మాణం

రూ.4 కోట్లతో వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణంలో మల్టీ పర్పస్ స్టేడియం, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో కోర్ట్స్ నిర్మాణం,



క్రికెట్ గ్రౌండ్, వాకింగ్ ట్రాక్ అభివృద్ధి.

రూ.3.50 కోట్లతో కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో మినీ స్టేడియం నిర్మాణం

రూ.2.65 కోట్లతో మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో మినీ స్టేడియం నిర్మాణం

రూ.2.50 కోట్లతో నారాయణపేట్ జిల్లా మక్తల్ మండలం ఉట్కూరులో వాలీబాల్ ఒ కబడ్డీ కోర్ట్స్ నిర్మాణం.

**ప్రారంభోత్సవాల వివరాలు:**

రూ.5.70 కోట్లతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఖీ×ఖీూ ూ×ఖీఖీ తెలంగాణ టాలెంట్ అకాడమీ ప్రారంభం

రూ.5.70 కోట్లతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఖీ×ఖీూ ూ×ఖీఖీ తెలంగాణ టాలెంట్ అకాడమీ ప్రారంభం

రూ.35.95 లక్షలతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్ అకాడమీ ప్రారంభం

రూ.35.94 లక్షలతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్ అకాడమీ ప్రారంభం

రూ.44.50 లక్షలతో బాలికల కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ అకాడమీ ప్రారంభం

రూ.44.50 లక్షలతో బాలుర కోసం గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ అకాడమీ ప్రారంభం

రూ.58.50 లక్షలతో బాలుర కోసం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఫుట్ బాల్ అకాడమీ ప్రారంభం

రూ.49 లక్షలతో బాలుర కోసం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన హ్యాండ్ బాల్ అకాడమీ ప్రారంభం

# నందిగామ బాలరాజు మృతి పట్ల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంతాపం





**రంగారెడ్డి జిల్లా జూన్ 19 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త నందిగామ శంకర్ తండ్రి నందిగామ బాలరాజు మృతి చెందడంతో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బాలరాజు మృతవార్త తెలుసుకున్న ఎమ్మెల్యే శంకర్ శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుమారుడు నందిగామ శంకర్‌ను ఓదార్చి ధైర్యం చెప్పారు. బాలరాజు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొని నందిగామ బాలరాజుకు నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

# స్త్రీ పురష బేధం లేకుండా ప్రతిఒక్కరు తప్పనిసరిగా విద్యను అర్జించాలి...

**షేఖ్ అబ్దుల్ బాసిత్. జమాతే ఇస్లామి హింద్ సభ్యులు....**



**కొత్త గూడెం జూన్ 19( స్కై న్యూస్):**చదువు సంస్కారం నేర్పుతుంది. నైతిక విలువలతో కూడిన చదువును ప్రతిఒక్కరు అర్జించాలని ప్రవక్త ముహమ్మద్ 1450 సంవత్సరాల క్రితమే బోధించారని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు.పవిత్ర శుక్రవారం సందర్బంగా కొత్తగూడెం కార్పొరేషన్ స్థానిక మేదరబస్తి లోని మస్జీద్ ఏ వహీద్ లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ఆయన మాట్లాడుతూ నేడు మానవతా విలువలతో కూడిన విద్య కనుమరుగయ్యి పోతుంది అని, ఆర్జించిన జ్ఞానాన్ని మానవ హితం కన్నా మానవ వినాశనానికే ఎక్కువగా ఉపయోగించబడుతుంది అని ఆవేదన వ్యక్తం చేసారు.నేడు విద్య వ్యాపార వస్తువుగా మారిపోయింది అని, విద్యను డబ్బు సంపాదనే దేయంగా మారిపోయింది అని ఫలితంగా మనుషులు మద్య సత్ సంబంధాలు కనుమరుగు అయ్యాయని అన్నారు.ఇస్లాం జ్ఞానాన్ని మానవ హితం కోసం ఆర్జించాలని కొరుతుంది.విద్య నిజ దైవాన్ని గుర్తించి, చావు పుట్టుక నడుమ జీవిత మర్మాన్ని తెలుసుకుని జీవించేలా చేయాలని ఆకాంక్షిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ సంతానానికి ఇచ్చే అత్యుత్తమ బహుమానం చక్కని చదువు సంస్కారాలే అని, చదువును సమాజ హితం కోసం కాకుండా, స్వార్థం స్వలాభం కోసం వినియోగిస్తే నరక శిక్ష అనుబవించ వలసి ఉంటుంది అని హెచ్చరించారని అన్నారు.ఎప్పుడు? ఎక్కడ? ఎలా? ముగిసి పోతుందో తెలియని క్షణ భంగుర ప్రాపంచిక మాయలో పడకుండా, ఆర్జించిన జ్ఞానాన్ని సాటి మానవాళి బాగు కోసం వినియోగించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మౌలానా గౌసుద్దీన్. అజ్హర్ బేగ్, జబ్బార్ సాబ్, గాజీసలావుద్దీన్, మంజర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు విచారిస్తున్న క్లస్టర్ అధికారి లోక్య నాయక్



**ఆత్మకూర్ జూన్ 19( స్కై న్యూస్)**ఆత్మకూరు మండలంలో ఆయిల్ ఫామ్ సాగు గురించి లాభసాటిగా ఉందని అధికారులు రైతులకు ఆయిల్ ఫామ్ గురించి చర్చించడం జరిగింది అధిక దిగుబడులు ఆయిల్ ఫామ్ పెడితే అధిక లాభాలువస్తాయని రైతులకు హర్షం వ్యక్తం చేశారు ఈరోజు ప్రీ యూనిక్ ప్రైవేట్ లిమిటెడ్ క్లస్టర్ అధికారి లోకానాయక్ రైతులకు ఆయిల్ ఫామ్ సాగు జాగ్రత్తలను విచారించారు ప్రస్తుతం ఆత్మకూరు రైతులు ఆసక్తితో మరింత విస్తీర్ణంలో సాగు చేస్తామన్నారు అలాగే తోటి రైతులకు అవగాహన కల్పిస్తూ ఆయిల్ ఫామ్ సాగు గురించి చెప్పారు అందరు ఆయిల్ఫామ్ పెట్టండి లాభాల బాటలో నడవండి అని సమావేశంలో తెలిపారు

# శంకుస్థాపనకే పరిమితమైన ఆసుపత్రి నిర్మాణం

**ఆత్మకూర్ జూన్ 19 (స్కై న్యూస్)**ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా 50 పడకల ఆసుపత్రి కేవలం శంకుస్థాపనకే పరిమితమైందని స్థానికులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. కాగా ప్రస్తుతమున్న ఆసుపత్రి భవనం శిథిలావ్యస్థకు చేరడంతో ఇబ్బందులు తప్పడం లేదు ఈ ఆస్పత్రి పై ఆత్మకూరు పాటు అమరచింతకుంట మదనాపురం మండలాల ప్రజలు ఆధారపడి ఉన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన ఆసుపత్రి భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు

# ఘనంగా కొలను శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**హైద్రాబాద్(బాలాపూర్ )జూన్ 19;**బిజెపి సీనియర్ నాయకులు బిజెపి తెలంగాణ రాష్ట్ర కో ఆప్ సెల్ కన్వీనర్ కొలను శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు బాలాపూర్ లోని తన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు,మహిళలు హాజరై శంకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .

# శివార్లలో పోలీసుల 'సివిల్ దందా'..?

## భూవివాదాల్లో జోక్యంపై పెరుగుతున్న ఆరోపణలు

**రంగారెడ్డి జిల్లా జూన్ 19 (స్కై న్యూస్):** ప్రజల ప్రాణ, ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ వ్యవస్థలో కొందరు అధికారులు తమ అధికార పరిధిని దాటి సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారన్న ఆరోపణలు నగర శివారు ప్రాంతాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. భూవివాదాల్లో మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ సెటిల్‌మెంట్లకు పాల్పడుతున్నారన్న విమర్శలు పోలీస్ శాఖ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షాద్‌నగర్ ఘటనతో మళ్లీ తెరపైకి ఇటీవల షాద్‌నగర్‌లో తన పట్టా భూమిని రియల్టర్ ఆక్రమించాడని ఫిర్యాదు చేసిన వ్యక్తికి తగిన న్యాయం జరగలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు రాజకీయ నాయకులతో మాట్లాడుకుని సమస్యను పరిష్కరించుకోవాలని సూచించినట్లు ప్రచారం జరగడం పోలీసుల పాత్రపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో గతంలో భూవివాదాల్లో జోక్యం చేసుకున్న పలువురు పోలీసు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నప్పటికీ, కొందరు అధికారులు ఇప్పటికీ అదే ధోరణిని కొనసాగిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో




ఏసీపీ స్థాయి అధికారులు నేరుగా జోక్యం చేసుకుని వ్యవహారాలు నడిపిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. రాజకీయ జోక్యంపై విమర్శలు భూవివాదాల విషయంలో కొందరు రాజకీయ నాయకుల జోక్యం పెరిగిందని, వారి సిఫార్సుల ఆధారంగా కొందరు పోలీసులు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పూర్తిస్థాయి విచారణ లేకుండానే నిర్ణయాలు తీసుకోవడం వల్ల బాధితులు నష్టపోతున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దని గతంలో ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సివిల్ సమస్యల పరిష్కారానికి కోర్టులే సరైన వేదిక అని పేర్కొన్నారు. ఇదే అంశంపై హైకోర్టు కూడా పలుమార్లు అసహనం వ్యక్తం చేస్తూ, కోర్టులో ఉన్న కేసుల్లో పోలీసులు జోక్యం చేసుకోవడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది.

**నూతన డీజీపీ దృష్టి సారించాలని డిమాండ్**

నగర శివారు ప్రాంతాల్లో సివిల్ సెటిల్‌మెంట్ వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి, అధికార దుర్వినియోగానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. భూ మాఫియాలపై ఉక్కుపాదం మోపడంతో పాటు, చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లు ప్రజలకు న్యాయం అందించే కేంద్రాలుగా నిలవాలే గానీ, సెటిల్‌మెంట్ కేంద్రాలుగా మారకూడదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

# యూరియా కలిపిన నీరు తాగి పది ఆవులు మృతి..?!

**కాపరిపై అనుమానం..?**

**ఘటనాస్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**రంగారెడ్డి జిల్లా జూన్ 19 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొత్తూర్ మండలం కుమ్మరిగూడ గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. యూరియా కలిపిన నీటిని తాగినట్లు అనుమానిస్తున్న పది ఆవులు మృతి చెందాయి. ఆవుల యజమాని తెలిపిన వివరాల ప్రకారం, ఆవులకు



తాగునీటిలో యూరియా కలిపినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. ఈ ఘటన అనంతరం ఆవుల కాపరి పాకా నుంచి పరారైనట్లు సమాచారం. దీంతో అతనిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పది ఆవులు మృతి చెందడంతో యజమాని తీవ్ర ఆవేదనకు గురై మృత జంతువుల వద్ద రోదించాడు. సమాచారం అందుకున్న కొత్తూర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఆవుల మృతికి గల అసలు కారణాలపై పోలీసులు విచారణ చేపట్టగా, పశువైద్య శాఖ అధికారులు కూడా వివరాలు సేకరిస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# కార్యకర్తలతో కలిసి రోడ్డు పక్కల హోటల్లో టిఫిన్ చేసిన మంత్రి

**మక్తల్ జూన్ 19 ( స్కై న్యూస్ )** నారంపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో రోడ్డు పక్కన టిఫిన్ చేసిన మంత్రి. నేటి సమాజంలో మామూలు పంచాయతీ వార్డు మెంబర్గా గెలిచిన వ్యక్తి కూడా తన ధర్పాన్ని ప్రదర్శించే ఈ రోజుల్లో రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పటికీ తన సింప్లిసిటీ మరోసారి చాటుకున్నారు. ఈరోజు మంత్రిగారు నారాయణపేట జిల్లా



మక్తల్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం లో అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తున్న సమయంలో రోడ్డు పక్కన ఉన్న ఓ చిన్న హోటల్ దగ్గర ఆగి పార్టీ కార్యకర్తలతో కలిసి మంత్రి రోడ్డు పక్కన టిఫిన్ చేశారు. రోడ్డు పక్కన ఉన్న ఒక చిన్న హోటల్లో హోటల్ దగ్గర మంత్రి టిఫిన్ చేస్తూ కనిపించడంతో ఆ దారి గుండా వెళ్తున్న పరువులు అక్కడ ఆగి మంత్రితో కలిసి ముచ్చటించారు. రాష్ట్ర మంత్రి ఇంత సాధారణంగా రోడ్డు పక్కన టిఫిన్ చేస్తున్నారే అంటూ ప్రజలు గుసగుస మాట్లాడుకున్నారు. మంత్రిగా ఉన్నా లేకున్నా ఎప్పుడు ఒకే స్టైల్ లో సాధారణ జీవితం గడపడమే తనకి ఇష్టం అంటూ ఈ సందర్భంగా మంత్రి గారి పేర్కొన్నారు. హోటల్ దగ్గర పార్టీ నాయకులు కార్యకర్తలను అందరిని అడిగి మరీ టిఫిన్ చేయించారు. మాజీ జెడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి. కాంగ్రెస్ నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తా. బి. గణేష్ కుమార్. బోయ రవికుమార్. చంద్రకాంత్ గౌడ్. వాకిటి హనుమంతు. రంజిత్ రెడ్డి. వల్లంపల్లి లక్ష్మణ్. కృష్ణ గౌడ్. కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.

# భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

**సాదా బైనామా, రీ-సర్వే ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలి**

**రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలి**

**రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ లోకేష్ కుమార్**

**మహబూబాబాద్ జూన్ 19(స్కై న్యూస్):** భూధార్ సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, సాదాబైనామా, రీ-సర్వే ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలని, రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం, హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ లోకేష్ కుమార్ పలు జిల్లాల కలెక్టర్లతో భూధార్ సర్వే, భూభారతి, సాదాబైనామా, నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే, నక్షా కార్యక్రమం, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న భూధార్ సర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి భూ యజమానికి ఖచ్చితమైన భూ వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే భూభారతి కార్యక్రమం కింద వచ్చిన దరఖాస్తులను ఎటువంటి జాప్యం లేకుండా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు రెవెన్యూ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాదాబైనామా దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి, అర్హులైన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, భూములకు సంబంధించిన పెండింగ్ అంశాలను ప్రాధాన్యతగా తీసుకొని పూర్తి చేయాలని పేర్కొన్నారు. జిల్లాల్లో కొనసాగుతున్న నాన్-కడాస్ట్రల్ గ్రామాల రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ఎంపిక చేసిన గ్రామాల్లో నక్షా డిజిటల్ భూ




మ్యాపింగ్ పనులను నాణ్యత ప్రమాణాలతో అమలు చేయాలని ఆదేశించారు. భూముల హద్దుల నిర్ధారణలో పారదర్శకత పాటిస్తూ భూ రికార్డుల ఆధునీకరణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, సంబంధిత రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్ నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభమవుతుంది

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ ఐ ఆర్ అవగాహన సమావేశంలో వ్యాఖ్యలు**

**రంగారెడ్డి జిల్లా జూన్ 19 (స్కై న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వ పతనం కొడంగల్ నియోజకవర్గం నుంచే ప్రారంభమవుతుందని, భవిష్యత్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఓడించి కొడంగల్‌తో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన



ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. కొడంగల్ పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, ఎస్ ఐ ఆర్ అవగాహన సమావేశంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్వర్ రెడ్డి, మెతుకు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడంతో పాటు ఎస్ ఐ ఆర్ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సర్వే సమయంలో సరైన వివరాలు అందించకపోతే ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగిపోయే అవకాశం ఉందని, ప్రతి బూత్ స్థాయిలో ఓటర్ల పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని కోరారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తితో ఉన్నారని పేర్కొంటూ, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకురావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలిగా మారిన కలెక్టర్

**నారాయణపేట జూన్ 19 (స్కైన్యూస్)** నారాయణ పేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఉపాధ్యాయురాలిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. లెక్కలు సులభంగా ఎలా చేయాలో బోర్డు పై చేసి చూపించారు. ఉట్కూర్ మండలంలోని తిప్రస్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైబ్రేరీ, మధ్యాహ్న భోజనానికి వినియోగించే నిత్యవసర సరుకులను పరిశీలించారు. మెనూ పాటించక పోవడంపై వంట ఏజెన్సీ నిర్వాహకులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలోని 2, 4 వ తరగతి గదుల్లోకి వెళ్ళి బోర్డుపై లెక్కలు చేసి చూపించారు.

**ఉట్కూర్ మండల కేంద్రంలోని పాఠశాలల సందర్శన**

ఉట్కూర్ మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ వీధిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, మెనూ పాటించాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో బడి బాట కార్యక్రమం ద్వారా ఎన్ రోల్ మెంట్ ఎంత జరిగిందని హెచ్ ఎం లను అడిగి తెలుసుకున్నారు.



శ్రీరామ్ నగర్ పాఠశాలలో బియ్యం పరిశీలించిన కలెక్టర్ బియ్యంలో పురుగులు ఉన్నాయని, బియ్యం బస్తాలను తిరిగి పంపించి, వేరే బియ్యం బస్తాలను తెప్పించుకోవాలని ఆ పాఠశాల హెచ్ ఎం ను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయురాలు చెబుతున్న ఇంగ్లీష్ పాఠం బోధన తీరును పరిశీలించారు. అర్థం కానీ విషయాలను మళ్ళీ టీచర్ ను అడిగి చెప్పించుకోవాలని విద్యార్థినులకు సూచించారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అందరూ 550 మార్కులకు పైగా సాధించాలన్నారు. మధ్యాహ్న భోజన నాణ్యత ను పరిశీలించారు. చివరగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి కంప్యూటర్ గదిని పరిశీలించారు. పదో తరగతి గదిలో హిందీ పాఠం బోధన విధానాన్ని చూసి, హిందీలో విద్యార్థులకు ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టారు. పాఠశాలలో మరుగు దొడ్ల ను చూశారు. అందుబాటులో ఉన్న మరుగుదొడ్ల ను వినియోగంలోకి తేవాలన్నారు. పాఠశాల ఆవరణలో ఖాళీగా ఉన్న స్థలంలో మరికొన్ని మరుగు దొడ్లు, అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయించాలని ఎంపీడీవో కు సూచించారు. పక్కనే ఉన్న ఉర్దూ మీడియం తరగతిని పరిశీలించారు. ఉర్దూ మీడియం కొనసాగుతున్న తరగతి గదులు శిథిలావస్థకు చేరాయని గ్రామ సర్పంచి రేణుకా భరత్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ తహసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో కిషోర్ కుమార్, ఎంపీవో బాలాజీ, ఉప సర్పంచి, ఆయా పాఠశాలల హెచ్ ఎం లు పాల్గొన్నారు.

# అవసలోనిపల్లి నీ అభివృద్ధి చేసి చూపిస్తా సర్పంచ్

**ఉట్కూరు జూన్ 19 ( స్కై న్యూస్ )** నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం పరిధిలోని హౌస్ లోని పల్లి గ్రామంలో 5 లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పార్టీల కతీతంగా గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా



పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గుర్తించిన వివిధ సమస్యల పరిష్కరించడంతోపాటు గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలు దశాలవారీగా పరిష్కరిస్తానన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీరు వాడుకోవాలని గ్రామంలోని ప్రతి వార్డులో డ్రైనేజీలు సిసి రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. గ్రామ అభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధురికా. మాజీ సర్పంచ్ హనుమంతు. మాజీ ఎంపీటీసీ వెంకటయ్య. వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవలా.. వసూళ్ల కేంద్రాలా?

**ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్న నిర్వాహకులపై ఆరోపణలు**

**పేరుకే రుసుములు.. వసూలు చేసేది వందలు, వేలల్లో!**

**తనిఖీల కొరతతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు**

**రంగారెడ్డి జిల్లా జూన్ 19 (స్కై న్యూస్):** ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభంగా అందించేందుకు ఏర్పాటు చేసిన మీ సేవ కేంద్రాలు కొన్నిచోట్ల వసూళ్ల కేంద్రాలుగా మారాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కులం, ఆదాయం, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, పాన్ కార్డు సేవల కోసం వచ్చే ప్రజల నుంచి నిబంధనలకు మించి భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రుసుములు తక్కువగా ఉన్నప్పటికీ, కొందరు నిర్వాహకులు ఒక్కో సేవకు రూ.350 నుంచి రూ.800 వరకు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. సర్టిఫికెట్లలో తప్పులు సరిచేయడం, వివరాల మార్పులు వంటి సేవలకు రూ.500 నుంచి రూ.1000 వరకు వసూలు చేస్తున్నట్లు ప్రజలు చెబుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తులు పెరగడంతో కొందరు నిర్వాహకులు ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని అధిక వసూళ్లకు పాల్పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని షాద్‌నగర్, కొత్తూర్, నందిగామ, కేశంపేట, ఫరూఖ్‌నగర్, కొందుర్గు, జిల్లేడు చౌదరిగూడ మండలాల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొత్తగా ఏర్పడిన మండల కేంద్రాల్లో అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉందని చెబుతున్నారు. మీసేవ కేంద్రాల్లో ప్రభుత్వ రుసుముల వివరాలు, సేవల ధరల జాబితా బోర్డులు ప్రదర్శించాల్సి ఉన్నప్పటికీ, చాలా కేంద్రాల్లో అవి కనిపించడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ, తనిఖీలు లేకపోవడం వల్లే



TGTS Ltd. RECEIPT AA 50474441
Revenue - INCOME CERTIFICATE RECEIPT

| | | | |
|---|---|---|---|
| Payment Mode: | T-Wallet | Date of Payment: | 21/04/2026 |
| Transaction ID: | TTIC022647930937 | Authorized Agent: | TS-FMB039-1 |
| Application No: | IC022647930937 | Applicant Name: | TIRLAPURAM NAVYA |
| District: | RANGA REDDY | User Charges: | 67.80 |
| Mandal: | Farooqnagar | GST Charges: | 12.20 |
| Village: | Vittyal | Total Amount: | 80 |
| Delivered in: | Within 7 working days from requested date. | | |

Sd/-
B Shivadarshan

The Transaction Id should be kept for further correspondence.

TGTS Limited, 2nd Floor, HACA Bhavan, Near Assembly, Hyderabad - 500 004.
Help Line Number : 18004251110 / 1100

ఈ పరిస్థితి నెలకొన్నదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మీసేవ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అధిక వసూళ్లకు పాల్పడుతున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను పట్టించుకోకపోతే మండల కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

## బిజినెస్

### భారీగా లాభపడ్డ స్టాక్ మార్కెట్లు..
### 544 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

భారతీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీగా లాభపడ్డాయి. వరుసగా మూడో సెషన్‌లోనూ లాభాలు పొందడం విశేషం. సెన్సెక్స్ 544 పాయింట్లు, నిఫ్టీ 135 పాయింట్లు లాభపడ్డాయి. హోర్ముజ్ జలసంధి తెరిచి ఉంచడం, ఇరాన్-అమెరికా మధ్య శాంతి ఒప్పందం మార్కెట్‌కు లాభాలు తెచ్చిపెట్టాయి. మంగళవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 544.15 పాయింట్లు లాభపడి 76,808.48 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ50 కూడా 135.25 పాయింట్లు లాభపడి, 23,989.15 పాయింట్ల వద్ద ముగిసింది. 24,000 మార్క్‌కు నిఫ్టీ దాదాపు 11 పాయింట్ల దూరంలో నిలిచిపోయింది. గత మూడు సెషన్లు కలిపి సెన్సెక్స్ 4 శాతం, నిఫ్టీ 3.6 శాతం లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధర 2.57 శాతం తగ్గింది. బ్యారెల్ క్రూడాయిల్ ధర 81.03 డాలర్ల వద్ద ట్రేడయింది. అలాగే, డబ్ల్యూటీఐ క్రూడాయిల్ ధర కూడా 2.71 శాతం తగ్గింది. బ్యారెల్ క్రూడాయిల్ ధర 78.56 డాలర్ల వద్ద కొనసాగింది. ఆసియా మార్కెట్లు కూడా మంగళవారం 0.8 శాతం లాభాలు పొందాయి. రూపాయి కూడా స్వల్పంగా లాభపడింది. డాలర్‌తో రూపాయి విలువ 94.6 వద్ద కొనసాగింది. బీఎస్ఈ30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్, ఎన్టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, హిందుస్తాన్ యునీలీవర్ లాభాలు పొందాయి. వీటిలో అత్యధికంగా హెచ్‌సీఎల్ టెక్ సంస్థ షేర్లు 3.59 శాతం పెరిగాయి. మరోవైపు మారుతి, అల్ట్రాటెక్ సిమెంట్, బీఈఎల్, టాటా స్టీల్, ఇండిగో సంస్థల షేర్లు నష్టపోయాయి. ఇండిగో షేర్లు 0.86 శాతం నష్టాలు చవిచూశాయి. సెన్సెక్స్30 సూచీలో 21 కంపెనీలు లాభాలు పొందగా, 9 సంస్థలు నష్టపోయాయి. శుక్రవారం నుంచి హోర్ముజ్ జలసంధి పూర్తిస్థాయిలో తెరుచుకుంటుందనే ప్రకటన, ఇరాన్‌తో శాంతి ఒప్పందం, చమురు ధరలు తగ్గడం మార్కెట్‌కు సానుకూల ఫలితాలు తీసుకొచ్చాయి.

### ఇన్ఫినిక్స్ స్మార్ట్ 20 4జీ ఫోన్ విడుదల..
### ఎంట్రీ లెవెల్ ధరలోనే ఏఐ ఫీచర్లు, హెచ్‌డీం స్క్రీన్




ఇన్ఫినిక్స్ సంస్థ స్మార్ట్ సిరీస్‌లో వరుసగా ఫోన్లు రిలీజ్ చేస్తుంటుంది. తాజాగా ఇన్ఫినిక్స్ స్మార్ట్ 20 పేరుతో 4జీ ఫోన్ విడుదల చేసింది. ఇప్పటికే ఈ ఫోన్ సేల్‌లో అందుబాటులోకి వచ్చింది. ధర ఎంట్రీ లెవెల్‌లోనే ఉన్నప్పటికీ ఏఐ ఫీచర్లు, హెచ్‌డీం స్క్రీన్, ఫాస్ట్ ఛార్జింగ్ వంటి ఫీచర్లున్నాయి. బేసిక్ ఫోన్ కావాలనుకునేవారు ఈ ఫోన్ కొనుగోలు చేయొచ్చు. ఫ్లిప్‌కార్ట్, ఇన్ఫినిక్స్ సైట్‌లలో మొబైల్ కొనుగోలు చేయవచ్చు. డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ వంటి ఫీచర్లున్నాయి. ఈ ఫోన్‌కు సంబంధించిన పూర్తి ఫీచర్లివి. 4జీబీం64జీబీ, 4జీబీం128జీబీ, 6.78 అంగుళాల హెచ్‌డీం ఎల్‌సీడీ స్క్రీన్, 120 హెర్జ్ రిఫ్రెష్‌రేట్, 700 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, ఆల్వేస్ ఆన్ డిస్‌ప్లే, డైనమిక్ బార్ నోటిఫికేషన్స్, మీడియాటెక్ హీలియో జీ81 ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 16 బేస్డ్ ఎక్స్ఓఎస్ 16, తెలుగు, తమిళ్, హిందీ, గుజరాతీ, మరాఠీల్లో పని చేసే ఫోలక్స్ వాయిస్ అసిస్టెంట్, బ్లూటూత్ 5.2, 8ఎంపీ రేర్ కెమెరా విత్ ఫ్లాష్, 8 ఎంపీ సెల్ఫీ కెమెరా, 5,200 ఎంఏహెచ్ బ్యాటరీ, 15 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్, 5 వాట్స్ రివర్స్ వైర్డ్ ఛార్జింగ్, 7.7 ఎంఎం థిక్‌నెస్, ఐపీ 64 రేటింగ్ వంటి ఫీచర్లున్నాయి. సన్‌లైక్ ఆరెంజ్, షాడో బ్లాక్, పోలారిస్ టైటానియం, క్లౌడ్‌లైన్ బ్లూ కలర్స్‌లో లభ్యం. ధరలు రూ.12,499/రూ.13,999.

# ఇదీ భారత్ దెబ్బ

### పాక్‌కు టర్కీ మద్దతు ఇచ్చిన ఫలితం..
### 500 మిలియన్ డాలర్లు తుడిచిపెట్టుకుపోయిన టర్కీ సంస్థ




ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పాకిస్తాన్‌కు అండగా నిలిచినందుకు టర్కీకి భారీ బుద్ధి చెప్పింది ఇండియా. ఆ దేశానికి సంబంధించిన ఏవియేషన్ సంస్థను నిషేధించడంతో ఆ సంస్థ ఒక్కరోజులోనే 500 మిలియన్ డాలర్లు నష్టపోయింది. ఈ విషయాన్ని తాజాగా ఆ సంస్థ చైర్‌పర్సన్ వెల్లడించారు. ఈ ఉదంతంలో నష్టపోయింది టర్కీకి చెందిన సెలెబి ఏవియేషన్ సంస్థ. బ్లూమ్‌బర్గ్ అనే మీడియా సంస్థతో సెలెబి ఏవియేషన్ సంస్థ చైర్‌పర్సన్ క్యానన్ సెలెబియోగ్లు మాట్లాడారు. భారత్ తీసుకున్న నిర్ణయంతో తమ సంస్థ ఎంతగా నష్టపోయిందో ఆమె వివరించారు. గత ఏడాది పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు జరిపిన దాడికి ప్రతీకారంగా ఇండియా గత మే నెలలో ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే.

పాకిస్తాన్‌పై నాలుగైదు రోజులపాటు ఇండియా దాడి చేసింది. దీంతో ఇండియా, పాక్ మధ్య యుద్ధ వాతావరణం ఏర్పడింది. అయితే, ఈ యుద్ధంలోకి దూరింది టర్కీ. అది కూడా పాకిస్తాన్‌కు మద్దతుగా. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చిన టర్కీ.. ఆ దేశానికి 350కి పైగా డ్రోన్లు పంపింది. అలాగే, యుద్ధ నౌక, ఒక యుద్ధ విమానాన్ని కూడా పంపించింది. తాము పాకిస్తాన్‌కు అండగా ఉంటామని టర్కీ బహిరంగంగా ప్రకటించింది. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన భారత్.. అప్పట్లో ఆ దేశంతో అనేక వాణిజ్య పరమైన ఆంక్షల్ని విధించింది. ఆ దేశానికి మన ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్ని నిలిపివేసింది. అలాగే, ఆ దేశం నుంచి అనేక ఉత్పత్తుల దిగుమతుల్ని కూడా నిషేధించింది. ఇదే సమయంలో టర్కీకి చెందిన సెలెబి ఏవియేషన్‌పై కూడా నిషేధం విధించింది. సెలెబి ఏవియేషన్.. మన దేశంలో ఏవియేషన్ సంబంధిత సేవలు అందిస్తుంది. అంటే కార్గో విమానాలకు, ప్యాసింజర్లకు, కార్గో సేవలకు సంబంధించిన పనులు నిర్వహిస్తుంటుంది. దేశంలో ముంబై, ఢిల్లీ సహా పలు చోట్ల ఎయిర్‌పోర్టుల్లో ఈ సంస్థ సేవలు అందించేది. ఎయిర్‌పోర్టులలో కార్గో వేర్‌హౌజ్, స్టోరేజ్, హ్యాండ్లింగ్ వంటి ఆపరేషన్స్ నిర్వహించేది. నేరుగా విమానాలు నడపకపోయినప్పటికీ వాటి సంబంధిత సేవల వ్యాపారం నిర్వహించేది. ఇండియాలోనే ఈ సంస్థకు అతిపెద్ద మార్కెట్ ఉంది. అయితే, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌కు టర్కీ మద్దతు ఇచ్చినందుకు ఆగ్రహించిన ఇండియా.. సెలెబి ఏవియేషన్ సంస్థపై నిషేధం విధించింది. దేశ భద్రత రీత్యా ఈ సంస్థకు సెక్యూరిటీ అనుమతులు రద్దు చేసింది. తక్షణమే సేవల్ని ఉపసంహరించాలని సూచించింది. సంస్థకు చెందిన ఉద్యోగుల్ని ఇతర సంస్థలకు బదలాయించింది. దీంతో ఈ సంస్థ సేవలు ఇండియాలో ఉన్నట్లుండి నిలిచిపోయాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. దీని ఫలితంగా ఒక్క రోజులోనే 500 మిలియన్ డాలర్లు సంస్థ నష్టపోయింది. తాము దశాబ్దాలుగా నిర్మించుకున్న వ్యాపార సామ్రాజ్యం.. భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఒక్క రోజులోనే కూలిపోయిందని, 500 మిలియన్ డాలర్ల నుంచి సున్నాకు పడిపోయామని సంస్థ చైర్‌పర్సన్ క్యానన్ సెలెబియోగ్లు అన్నారు. ఇండియా నిర్ణయం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. గత మే నెలలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కంపెనీ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. అయితే, దేశ భద్రత విషయంలో కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించింది. తమకు వ్యాపారం కన్నా, దేశ భద్రతే ముఖ్యమని కోర్టు తెలిపింది. తమకు, టర్కీ ప్రభుత్వానికి సంబంధం లేదని సెలెబి కంపెనీ చేసిన వాదనను కోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. కోర్టు విచారణలో టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ కూతురుకు సెలెబి సంస్థలో వాటా ఉన్నట్లు కూడా తేలింది. దీంతో కేంద్రానికి అనుకూలంగా, సంస్థకు వ్యతిరేకంగా గత జూలైలో కోర్టు నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచి సంస్థ సేవలు దేశంలో నిలిచిపోయాయి. కేంద్రం తీసుకున్న ఒక్క నిర్ణయంతో టర్కీ కంపెనీ నష్టాల బాటలో నడుస్తోంది.

### డబ్ల్యూపీఐకి గుడ్‌బై.. పీపీఐకి మారనున్న కేంద్రం!



ధరల తీరును మరింత ప్రతిఫలించే విధంగా వస్తు, సేవలకు ఉత్పత్తిదారుల ధరల సూచీ (పీపీఐ)ని కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రకటించింది. ప్రస్తుతం ప్రతి నెలా విడుదల చేస్తున్న టోకు ధరల ఆధారిత సూచీ స్థానంలో వచ్చే ఐదేళ్లలోపు దీన్ని పూర్తిస్థాయిలో ప్రవేశపెట్టనుంది. దేశవ్యాప్తంగా మే నెలకు అన్ని కమోడిటీలకు సంబంధించి అవుట్‌పుట్ పీపీఐ 109.6 శాతంగా నమోదైంది. ఏప్రిల్‌లో ఇది 108.6 శాతంగా ఉంది. తయారీ రంగానికి సంబంధించి ప్రయోగాత్మక ఇన్‌పుట్ పీపీఐ మే నెలకు 104.9గా ఉంది. ప్రయోగాత్మక విధానంలో విడుదల చేస్తున్న ఈ డేటా నాణ్యతను పరిశీలించి, భాగస్వాముల అభిప్రాయాలను తెలుసుకుని అవసరమైన దిద్దుబాటు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తెలిపింది. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రస్తుతం ఇదే విధానం అమల్లో ఉంది. దీంతో భారత్ సైతం డబ్ల్యూపీఐ నుంచి పీపీఐకి మారాలంటూ ప్రపంచ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) చాన్నాళ్లుగా కోరుతోంది. దీనికితోడు నీతిఆయోగ్ వర్కింగ్ గ్రూప్ ఇటీవలే చేసిన సిఫారసుల మేరకు పీపీఐకి మారాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఒక ఉత్పత్తి తయారీ లేదా సేవను అందించేందుకు కంపెనీకి అయ్యే వ్యయాన్ని ఇన్‌పుట్ ప్రైస్ రూపంలో, తయారీ అనంతరం ఆయా సంస్థలు విక్రయించే ధరను అవుట్‌పుట్ ప్రైస్ రూపంలో డేటాను విడుదల చేయనున్నారు. ఇన్‌పుట్ ధరలు పెరుగుతుంటే (కంపెనీలు వినియోగించే ముడి సరుకులు, విడిభాగాలు, మైక్రోచిప్‌లు తదితర), అంతిమంగా కంపెనీలు ఆ భారాన్ని వినియోగదారులకు బదిలీ చేస్తుంటాయి. దాంతో రిటైల్ ధరలు పెరుగుతాయి. ఈ డేటాకు అనుగుణంగా ఆర్‌బీఐ, కేంద్ర ప్రభుత్వం తగిన దిద్దుబాటు చర్యలు తీసుకునేందుకు వీలుంటుంది. పీపీఐ అవుట్‌పుట్ ప్రైస్‌కు రవాణా, పన్నులు, వర్తకుల మార్జిన్‌లు కలసి రిటైల్ ధరలు నిర్ణయమవుతాయి

### స్పెయిన్‌ను వణికించి ఒక్క మ్యాచ్‌తో ఓవర్‌నైట్ స్టార్..
# 24 గంటల్లో 60 లక్షల మంది ఫ్యాన్స్



2026 ఫిఫా ప్రపంచకప్‌లో ఎవరూ ఊహించని ఒక అద్భుతం జరిగింది. ప్రపంచ ఫుట్‌బాల్‌లోనే అత్యంత బలమైన జట్లలో ఒకటైన మాజీ ఛాంపియన్ స్పెయిన్‌ను, టోర్నీలోకి అనామక జట్టుగా అడుగుపెట్టిన చిన్న దేశం కేప్ వర్డే (ఝుఎశీ ఎవతీఎవ) 0-0 తో నిలువరించి అందరిని ఒక్కసారిగా షాక్‌కి గురిచేసింది. వరల్డ్ నెం 2 ర్యాంక్ ఉన్న దేశంతో మ్యాచ్ ఆడుతున్నాం అన్న భయం లేకుండా స్పానిష్ జట్టుకు చుక్కలు చూపించింది. అయితే ఈ చారిత్రాత్మక డ్రా వెనుక ఆ జట్టు 40 ఏళ్ల వెటరన్ గోల్ కీపర్ వోజిన్హా (జోసిమార్ జోస్ ఎవోరా డయాస్) చూపిన అసాధారణ పోరాటపటిమ ఉంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు కేవలం 50 వేల మంది ఇన్స్టాగ్రామ్ ఫాలోవర్లు మాత్రమే ఉన్న వోజిన్హా ఖాతాకు, మ్యాచ్ ముగిసిన 24 గంటల్లోనే ఏకంగా 6 మిలియన్ల (60 లక్షల) మంది కొత్త అభిమానులు వచ్చి చేరారంటే అతడు ఏ రేంజ్‌లో జట్టును ఆదుకున్నాడో అర్థం చేసుకోవచ్చు. కేప్ వర్డే దేశ మొత్తం జనాభా సుమారు 5.3 లక్షలు మాత్రమే కాగా, ఆ దేశ జనాభా కంటే పది రెట్లకు పైగా ఫాలోవర్లను సంపాదించుకుని అతను రాత్రికి రాత్రి గ్లోబల్ సోషల్ మీడియా స్టార్‌గా అవతరించాడు. ఇక ఈ మ్యాచ్‌లో స్పెయిన్ జట్టు పూర్తి ఆధిపత్యం చెలాయిస్తూ ఏకంగా 27 సార్లు కేప్ వర్డే గోల్ పోస్ట్‌పై దాడులు చేసింది. అయితే ప్రపంచ స్థాయి స్టార్ ఆటగాళ్లు కొట్టిన ప్రమాదకరమైన షాట్లను వోజిన్హా గోడలా అడ్డుకున్నాడు. ముఖ్యంగా మ్యాచ్ చివరి నిమిషాల్లో ఫెర్రాన్ టోరెస్, ఐమెరిక్ లాపోర్టేలు చేసిన గోల్ ప్రయత్నాలను అతను ఒంటిచేత్తో తిప్పికొట్టిన తీరు అభిమానులను ఫిదా చేసింది. మొత్తం 8 అద్భుతమైన సేవ్స్‌తో స్పెయిన్‌కు చుక్కలు చూపించిన వోజిన్హా, ప్రపంచకప్ అరంగేట్రం మ్యాచ్‌లో ప్రత్యర్థికి ఒక్క గోల్ కూడా ఇవ్వకుండా రికార్డు సృష్టించిన అత్యంత వృద్ధ గోల్ కీపర్‌గా చరిత్రకెక్కాడు. అతని ఈ అసమాన ప్రదర్శనకు గాను 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. మరోవైపు మ్యాచ్ ముగిసిన వెంటనే వోజిన్హా మైదానంలోనే మోకాళ్లపై కూలబడి ఎమోషనల్ అవుతూ కన్నీరు పెట్టుకున్న దృశ్యాలు అందరినీ కదిలించాయి. తన కన్నీళ్ల వెనుక ఉన్న బాధను పంచుకుంటూ, తాను చిన్నప్పుడు తాతయ్య, అమ్మమ్మల వద్ద పెరిగానని, తన జీవితంలో సర్వస్వమైన వారు ఈ చారిత్రాత్మక క్షణాన్ని చూడటానికి ఇప్పుడు బతికి లేరని ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేకాకుండా, అమెరికా కఠినమైన వీసా నిబంధనలు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా తన తల్లి కూడా ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడటానికి స్టేడియానికి రాలేకపోయిందని, తన జీవితకాల స్వప్నం నెరవేరిన వేళ వారు పక్కన లేకపోవడం బాధగా ఉన్నప్పటికీ, తన దేశానికి ఈ గౌరవం తెచ్చిపెట్టడం గర్వంగా ఉందంటూ భావోద్వేగానికి గురయ్యాడు.

### తన పేరుతో ఉన్న ఎఫ్‌బీ పేజీపై సౌరవ్ గంగూలీ ఫిర్యాదు



**కోల్‌కతా:** భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ ఇవాళ కోల్‌కతా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన పేరుతో ఫేస్‌బుక్ పేజీని ఆపరేట్ చేసి.. తన ప్రతిష్టను దిగజార్చుతున్నట్లు ఆయన ఆరోపించారు. సౌరవ గంగూలీ ఫ్యాన్స్ అన్న సోషల్ మీడియా పేజీలో తనకు సంబంధం లేకుండానే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్పోర్ట్స్‌వికీ అనే మరో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌పై కూడా సౌరవ్ గంగూలీ ఫిర్యాదు చేశారు. ఠాకుర్‌పుకుర్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తన ప్రతిష్టను కళంకం చేసే రీతిలో ఫేస్‌బుక్ పేజీలో నిరంతరం పోస్టులు చేస్తున్నారని, ప్రజల్లో తన పట్ల నెగటివ్ భావన వచ్చేలా ప్రవర్తిస్తున్నారని గంగూలీ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను పబ్లిక్ ఫిగర్ కావడం వల్ల సమస్య మరింత పెరుగుతోందని, కానీ తప్పుడు విషయాలను వ్యాప్తి చేస్తున్నారని, అభ్యంతరకర, డ్యామేజింగ్ కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నారని, తన గౌరవాన్ని భంగపరిచే రీతిలో వ్యవహరిస్తున్నారని, ఈ నేపథ్యంలో కఠినన న్యాయపరమైన చర్య తీసుకోవాలని గంగూలీ తన ఫిర్యాదులో కోరారు. సౌరవ్ గంగూలీ ఫ్యాన్స్ పేరుతో ఫేస్‌బుక్ పేజీని ఆపరేట్ చేస్తున్నవారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## స్పోర్ట్స్

### జపాన్‌పై సూపర్ విక్టరీ..
### నేషన్స్ కప్ సెమీఫైనల్లో టీమిండియా..!



ఎఫ్ఐహెచ్ నేషన్స్ కప్‌లో భారత మహిళల హాకీ జట్టు అజేయంగా దూసుకెళుతోంది. ఆక్లాండ్ వేదికగా మంగళవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో జపాన్‌పై కాస్త కష్టపడి గెలిచిన టీమిండియా సెమీఫైనల్ చేరుకుంది. తద్వారా సలీమా టెటె సారథ్యంలోని భారత్ గ్రూప్ ఏ నుంచి సెమీస్ బెర్తు దక్కించుకుంది. న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో జరుగుతున్న ఎఫ్ఐహెచ్ నేషన్స్ కప్‌లో భారత జట్టు గొప్పగా ఆడుతోంది. జపాన్ రూపంలో క్వార్టర్ ఫైనల్లో కఠినమైన ప్రత్యర్థికి ఎదురైనప్పటికీ 2-1తో టీమిండియా గెలుపొందింది. కెప్టెన్ సలీమా టీటె, ఫార్వార్డ్ లల్‌ర్మెసియామి చెరొక గోల్ చేయడంతో జపాన్‌కు ఓటమి తప్పలేదు. మూడో అర్ధ భాగంలో 33వ నిమిషంలో సలీమ, 49వ నిమిషంలో లల్‌రెస్మియామి గోల్ చేయడంతో భారత్ ఆధిక్యం 2-1కు చేరింది. తద్వారా ఆరు పాయింట్లో గ్రూప్ ఏ నుంచి అగ్రస్థానంలో నిలిచిన టీమిండియా సెమీస్ బెర్తు పట్టేసింది. అంతేకాదు వచ్చే ఏడాది జరుగబోయే ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌కు టీమిండియా అర్హత సాధించింది.



# నిశ్చితార్థం తర్వాత షాకింగ్ ట్విస్ట్.. ప్రియుడితో బ్రేకప్ అయ్యిందా?

టాలీవుడ్, కోలీవుడ్ సినీ వర్గాల్లో ప్రస్తుతం నటి సునయన వ్యక్తిగత జీవితం హాట్ టాపిక్‌గా మారింది. గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నట్లు వార్తల్లో నిలిచిన ఈ హీరోయిన్, ఇప్పుడు తన ప్రియుడితో విడిపోయిందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకపోయినా, ఆమె సోషల్ మీడియా ఖాతాల్లో జరిగిన మార్పులు ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చుతున్నాయి. ఇటీవల విడుదలైన కుబేర చిత్రంలో కీలక పాత్ర పోషించి మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన సునయన, గత ఏడాది నుంచి దుబాయ్‌కు చెందిన ఓ వ్యాపారవేత్తతో ప్రేమలో ఉన్నట్లు ప్రచారం జరిగింది. సినీ వర్గాల్లో కూడా వీరి సంబంధంపై చర్చలు జరిగాయి. అంతేకాకుండా కొద్ది నెలల క్రితం ఆమె సోషల్ మీడియాలో పరోక్షంగా తన నిశ్చితార్థాన్ని ప్రకటించినట్లు భావించారు. అప్పుడు సునయన తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక వ్యక్తి చేయి పట్టుకున్న ఫోటోను షేర్ చేస్తూ, త్వరలోనే తన జీవిత భాగస్వామిని పరిచయం చేస్తానంటూ సంకేతాలు ఇచ్చింది. ఆ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో పెళ్లి వార్త కూడా వినిపిస్తుందని చాలామంది భావించారు. అయితే తాజాగా పరిస్థితి పూర్తిగా మారిపోయినట్లు కనిపిస్తోంది. సునయన తన సోషల్ మీడియా ఖాతాల నుంచి నిశ్చితార్థానికి సంబంధించిన ఫోటోలు, ప్రియుడితో ఉన్న పోస్టులు, సంబంధాన్ని సూచించే పలు చిత్రాలను తొలగించినట్లు నెటిజన్లు గుర్తించారు. దీంతో వీరిద్దరి మధ్య విభేదాలు తలెత్తాయా? లేక నిజంగానే బ్రేకప్ జరిగిందా? అనే ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. సోషల్ మీడియాలో సెలబ్రిటీలు తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పోస్టులను తొలగించడం తరచుగా చర్చనీయాంశంగా మారుతుంది. ఈ నేపథ్యంలో సునయన కూడా తన సంబంధానికి సంబంధించిన ఫోటోలను డిలీట్ చేయడంతో, పెళ్లికి ముందే ఈ ప్రేమకథకు ముగింపు పడిందని కొందరు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు మాత్రం అధికారిక ప్రకటన వచ్చే వరకు ఎలాంటి నిర్ణయానికి రావడం సరైంది కాదని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటివరకు ఈ ప్రచారంపై సునయన స్పందించలేదు. ఆమె మౌనం పాటించడంతోనే ఈ వార్తలు మరింత వేగంగా వ్యాపిస్తున్నాయి. అభిమానులు కూడా అసలు విషయంపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. కన్నడ చిత్రంతో సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆమె, తెలుగులో పలు చిత్రాల ద్వారా ప్రేక్షకులకు దగ్గరయ్యారు. 'కుమార్ వర్సెస్ కుమారి' సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన సునయన, ఆ తర్వాత '10వ్ర జశ్రీఖంం', 'మిస్సింగ్', 'వేటాడు వెంటాడు', 'ఎంతవరకు ఈ ప్రేమ' , రాజ రాజ చోర, లత్తి వంటి చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.



## తెరపైకి మరో స్టార్ కిడ్.. రాజ్‌కుమార్ హిరాణీ కొడుకు 'ప్రీతమ్ అండ్ పెడ్రో' ట్రైలర్ రిలీజ్!

ఇటీవలే 'జాలీ ఎల్ఎల్‌బీ 3'తో ప్రేక్షకులను అలరించిన బాలీవుడ్ ప్రముఖ నటుడు అర్షద్ వార్సి, ఇప్పుడు సరికొత్త సైబర్ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ప్రీతమ్ అండ్ పెడ్రో' వెబ్ సిరీస్ అధికారిక ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ ట్రైలర్‌లో డిజిటల్ ప్రపంచంలో జరిగే సైబర్ క్రైమ్, కిడ్నాప్ కేసు చుట్టూ తిరుగుతూ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. ఒక పోలీస్ ఆఫీసర్, ఒక హ్యాకర్ మధ్య కుదిరిన వింతైన భాగస్వామ్యం, వారిద్దరూ కలిసి చేసే ప్రమాదకరమైన సైబర్ ఛేజింగ్, దీనికి తోడు కామెడీ, సస్పెన్స్, మిస్టరీ కలబోతగా ఈ సిరీస్ రూపొందింది. ఈ సిరీస్‌లో అర్షద్ వార్సి ఒక క్రైమ్ బ్రాంచ్ పోలీస్ ఆఫీసర్ 'పెడ్రో' పాత్రను పోషించారు. పనిష్మెంట్ ట్రాన్స్‌ఫర్‌పై సైబర్ సెల్‌కు వచ్చిన ఆయన, అక్కడ ఒక మినిస్టర్ కొడుకును రక్షించే క్రమంలో 'ప్రీతమ్' అనే యంగ్ హ్యాకర్‌తో కలిసి పనిచేయాల్సి వస్తుంది. ఈ ప్రీతమ్ పాత్రలో ప్రముఖ స్టార్ దర్శకుడు రాజ్‌కుమార్ హిరాణీ కుమారుడు 'వీర్ హిరాణీ' నటుడిగా బాలీవుడ్‌కు పరిచయమవుతున్నారు. గతంలో 'మున్నాభాయ్ వీదీదీ' క్లైమాక్స్‌లో సర్ప్రైజ్ కొడుకుగా కాసేపు మెరిసిన వీర్, ఇప్పుడు పూర్తిస్థాయి హీరోగా ఎంట్రీ ఇస్తుండటం విశేషం. కాగా, ఈ ఇద్దరినీ ముప్పతిప్పలు పెట్టే ప్రమాదకరమైన సైబర్ క్రిమినల్ పాత్రలో నటుడు విక్రాంత్ మాస్సే కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. దర్శకుడు అవినాష్ అరుణ్ తెరకెక్కించిన ఈ సిరీస్‌ను రాజ్‌కుమార్ హిరాణీ క్రియేటర్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తూ ఓటీటీ ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారు.



# 'భ్రమయుగం' దర్శకుడితో పృథ్వీరాజ్ కొత్త చిత్రం.. నిర్మాతగా కరణ్ జోహార్!

ప్రముఖ బాలీవుడ్ నిర్మాత, దర్శకుడు కరణ్ జోహార్ మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. ఆయనకు చెందిన ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ 'ధర్మ ప్రొడక్షన్స్' నిర్మిస్తున్న మొదటి మలయాళ చిత్రాన్ని మంగళవారం అధికారికంగా ప్రకటించారు. రాహుల్ సదాశివన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రానికి 'ఒడియన్: ది ఏజ్ ఆఫ్ ఇల్యూజన్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమాలో మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, సీనియర్ నటి మంజు వారియర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కేరళ జానపద కథల్లోని ఒక రూపాన్ని మార్చే శక్తులున్న వ్యక్తి, ఒక శక్తివంతమైన మాతృస్వామ్య కుటుంబంపై పగ తీర్చుకునే నేపథ్యంలో, నిజానికి భ్రమకు మధ్య జరిగే పోరాటంగా ఈ చిత్రం రూపొందనుంది. ధర్మ ప్రొడక్షన్స్ మరియు పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను మలయాళంతో పాటు హిందీ, తెలుగు, కన్నడ, తమిళ భాషల్లో పాన్-ఇండియా లెవెల్లో భారీగా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటిస్తూ సోషల్ మీడియాలో పోస్టర్‌ను పంచుకున్న కరణ్ జోహార్, మలయాళ సినిమా రంగంలోకి అడుగుపెట్టడం గర్వంగా ఉందన్నారు. పృథ్వీరాజ్‌తో కలిసి మరిన్ని ప్రాజెక్ట్స్ చేయబోతున్నామని, దర్శకుడు రాహుల్ సదాశివన్ జానపద కథలను వెన్నులో వణుకు పుట్టించేలా తెరకెక్కించడంలో దిట్ట అని కొనియాడారు. 'భూతకాలం', 'భ్రమయుగం', 'డైస్ ఇరై' వంటి మైండ్ బెండింగ్ హారర్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న రాహుల్ సదాశివన్‌కు ఇది కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన చిత్రమని చెప్పవచ్చు.

# 'కల్కి 2' లో ఆలియా భట్.. సైలెంట్‌గా షూటింగ్ కూడా పూర్తి చేసిన బాలీవుడ్ బ్యూటీ?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన సైన్స్ ఫిక్షన్ వండర్ 'కల్కి 2898 ఏడి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. పురాణాల నేపథ్యంతో తెరకెక్కిన ఈ విజువల్ వండర్‌కు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి దిగ్గజాల నటన ఈ సినిమాను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లింది. ప్రస్తుతం ఈ భారీ బ్లాక్‌బస్టర్ సీక్వెల్ 'కల్కి-2' కూడా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ క్రమంలోనే 'కల్కి' ఫ్రాంచైజీ నుంచి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సీక్వెల్‌లో బాలీవుడ్ స్టార్ బ్యూటీ ఆలియా భట్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. గతంలో మొదటి భాగంలో నటించిన దీపికా పదుకొనె కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆలియా భట్ దీపికా పోషించిన 'సుమతి' పాత్రను చేయడం లేదని తెలుస్తుంది. ఈ సినిమాలో వచ్చే ఒక పవర్‌ఫుల్ స్పెషల్ రోల్‌లో ఆమె కనిపించనున్నట్లు సమాచారం. మరింత షాకింగ్ విషయమేమిటంటే.. ఆలియా భట్ ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన కొంతమేర షూటింగ్‌ను కూడా సైలెంట్‌గా పూర్తి చేసిందని టాక్. 'ఆర్ఆర్ఆర్' చిత్రంతో ఇప్పటికే తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన ఆలియా.. ఇప్పుడు ఈ క్రేజీ సైన్స్ ఫిక్షన్ సీక్వెల్‌లో భాగం కావడం సినిమాపై అంచనాలను మరింత పెంచేస్తోంది. ఈ అలియా ఎంట్రీపై త్వరలోనే వైజయంతీ మూవీస్ టీమ్ నుండి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

## 12 ఏళ్ల విశ్వాసం, వికాసం, ప్రజా సంక్షేమం అంశంపై
# మహబూబ్ నగర్ లో పిఐబి వార్తాలాప్ వర్క్ షాప్




**మహబూబ్‌నగర్, జూన్19(స్త్రైన్యూస్ )** ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో విలేకరులు క్రియాశీలక పాత్ర పోషించాలని మహబూబ్‌నగర్ జిల్లా పౌర సంబంధాల అధికారి (డి.పి.ఆర్.ఓ) పి. శ్రీనివాస్ అన్నారు. "12 ఏళ్ల విశ్వాసం, వికాసం, ప్రజా సంక్షేమం' పేరిట దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) హైదరాబాద్ విభాగం ఈ రోజు మహబూబ్‌నగర్‌లో ప్రత్యేక వార్తాలాప్ మీడియా వర్కుషాపును నిర్వహించింది. వర్కుషాపును డి.పి ఆర్.ఓ శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని అన్నారు కృత్రిమ మేధ యుగంలో వాస్తవ నిర్ధారణకు ప్రాధాన్యమివ్వాలని సూచన చేశారు.కృత్రిమ మేధ, డిజిటల్ సమాచార యుగంలో వాస్తవ నిర్ధారణ, బాధ్యతాయుతమైన పాత్రికేయానికి ఉన్న ప్రాధాన్యం గురించి వివరిస్తూ, ప్రచురణకు ముందే సమాచారాన్ని సరిచూసుకోవాలని, నైతిక విలువలతో కూడిన రిపోర్టింగు ద్వారా సమాజంలో అవగాహన పెంపొందించడానికి తోడ్పడాలని విలేకరులను కోరారు. ఈ కార్యక్రమంలో పి ఐ.బిహైదరాబాద్ విభాగం మీడియా, కమ్యూనికేషన్ అధికారి శ్రీమతి వర్గంటి గాయత్రి మాట్లాడుతూ వార్తాలాప్ కార్యక్రమ విశిష్టత గురించి వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు అందించడంలోని ప్రాధాన్యాన్ని ఆమె తెలియజేశారు. విశ్వసనీయ, పారదర్శక సమాచారాన్ని అందించడం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలకూ, ప్రజలకూ మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో పీఐబీ కీలకపాత్ర పోషిస్తోందన్నారు.గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలపై ఈ వర్కుషాపులో ప్రముఖ పాత్రికేయులు శ్రీ ముద్దం నరసింహస్వామి ప్రజెంటేషన్ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, పాలన సంస్కరణలపై ఆయన పాత్రికేయులకు సమగ్ర అవగాహనను అందించారు.

**డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్-చెకింగ్**

డిజిటల్ యుగంలో ఫ్యాక్ట్-చెకింగ్, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడంపై ఫ్యాక్ట్ చెక్ శిక్షకురాలు శ్రీమతి బీఎన్ సత్యప్రియ అవగాహన కల్పించారు. విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారాన్ని ధ్రువీకరించుకోవడం, అసత్య కథనాలను గుర్తించడం, బాధ్యతాయుతమైన వార్తా నివేదనకు ఉత్తమ పద్ధతులను స్వీకరించడానికున్న ప్రాధాన్యాన్ని ఆమె వివరించారు. ప్రభుత్వ విధానాలకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు వాస్తవ నిర్ధారణ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని, విశ్వసనీయతకు ప్రాధాన్యమివ్వాలని పాత్రికేయులకు సూచించారు. సుమారుగా 140 మంది జర్నలిస్టులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ వర్కుషాపులో ఎంతో ఉత్సాహంతో పాల్గొన్న జర్నలిస్టులు- జర్నలిజం, సమాచార ప్రసారం, డిజిటల్ మీడియా పద్ధతుల గురించి నిపుణులతో చర్చించారు. విలేకరుల సందేహాలకు నిపుణులు సమాధానాలిచ్చారు. వృత్తిపరమైన నైతిక విలువలనూ, వార్తలను అందించడంలో కచ్చితత్వాన్ని పాటిస్తూనే మారుతున్న పాత్రికేయ రంగానికి అనుగుణంగా సిద్ధం కావడంపై వారు పాత్రికేయులకు సూచనలు అందించారు. బాధ్యతాయుతమైన పాత్రికేయం, డిజిటల్ అక్షరాస్యత, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని సమర్థంగా ప్రజలకు చేరవేయడానికి ఉన్న ప్రాధాన్యం గురించి ఈ కార్యక్రమం తెలియజేసింది.కార్యక్రమంలో పాల్గొన్న పాత్రికేయులను డీపీఆర్వో పీ శ్రీనివాస్ ప్రశంసిస్తూ... ప్రజలకు కచ్చితమైన, విశ్వసనీయమైన సమాచారాన్ని సకాలంలో అందించడంలో మీడియా పాత్రను బలోపేతం చేయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని వ్యాఖ్యానించారు.

# యువ పారిశ్రామిక వేత్తలను తయారు చేద్దాం

**: ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**




**మహబూబ్ నగర్, జూన్ 29(స్త్రైన్యూస్ )**నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శివం కన్వెన్షన్ సెంటర్ లో పారిశ్రామికవేత్తల అవగాహన, ప్రత్యేక విక్రేతల అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం మరియు దళిత ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (డిఐసిసిఐ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత తమ ఆసక్తులు, అర్హతలకు అనుగుణంగా సాఫ్ట్‌వేర్ సేవలు, రిటైల్ వ్యాపారాలు, నెట్‌వర్కింగ్ సేవలు తదితర రంగాల్లో వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని, అటువంటి వారికి తోడ్పాటు అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం యువత సాధికారత కోసం పలు పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన యువత వాటిని వినియోగించుకోవాలని సూచించారు. వ్యాపారం ప్రారంభించేందుకు అవసరమైన రుణాల కోసం బ్యాంకులు ప్రాజెక్టు నివేదికలు, విద్యార్హతలు, వ్యాపార ప్రణాళికలను పరిశీలిస్తాయని తెలిపారు. అందువల్ల యువత సరైన ప్రణాళికతో, ఆచరణ సాధ్యమైన వ్యాపార నమూనాలతో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. యువతకు మార్గదర్శనం, ప్రోత్సాహం అందించి స్వయం ఉపాధి రంగంలో విజయవంతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. యువత తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడంతో పాటు ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. బ్యాంకులు సైతం ఎదిగే వారికి సహాయం చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఇప్పటికే వ్యాపారంలో స్థిరపడిన పారిశ్రామిక వేత్తలకు కోట్ల రూపాయలు లోన్లు ఇస్తారు కానీ ఎదిగేందుకు అవకాశం ఉండేవారికి మాత్రం బ్యాంకులు ఆటంకం కల్పించడం ఆవేదన కలిగిస్తోందని, కానీ కొన్ని దేశాల్లో యువత లోన్లు కావాలని వస్తే వారికి ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సహాయం చేస్తాయని అన్నారు. మన దేశంలో కూడా అలాంటి అవకాశాలు ఇవ్వాలని తద్వారా యువత పారిశ్రామిక వేత్తలు గా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో యువతకు అవసరమైన శిక్షణ తరగతులను ఏర్పాటు చేస్తామంటే దానికి తన సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్, నిర్వాహకులు సీతారాం , కుసుమ, తదితరులు పాల్గొన్నారు

# కొత్తగా 3కోట్ల మందికి రేషన్ కార్డులు



దేశవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు మరో 3 కోట్ల కొత్త రేషన్ కార్డులు జారీ చేసే అవకాశం ఉందని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. పలు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) జాబితాల నుంచి 2.21 కోట్ల మంది అనర్హులను తొలగించిన నేపథ్యంలో కొత్త లబ్ధిదారులను చేర్చేందుకు అవకాశం ఏర్పడిందని చెప్పారు. దిల్లీలో ఏర్పాటు చేసిన ఓ ప్రహ్లాద్ జోషి ఈ మేరకు వ్యాఖ్యానించారు.

**అనర్హుల జాబితాలో 8.51 కోట్ల మంది**

అనర్హుల తొలగింపు ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలే తమ ప్రమాణాల ప్రకారం నిర్వహించాయని ప్రహ్లాద్ జోషి స్పష్టం చేశారు. మరణించిన వ్యక్తులు, ఆదాయపు పన్ను చెల్లింపుదారులు, ఫోర్? వీలర్? వాహనాలు కలిగిన వారు సహా మొత్తం 8.51 కోట్ల మంది అనర్హుల జాబితాను కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ గుర్తించి రాష్ట్రాలకు పంపిందన్నారు. అందులో ఇప్పటివరకు 2.21 కోట్ల మందిని మాత్రమే రాష్ట్రాలు తొలగించాయని వివరించారు. కొన్ని రాష్ట్రాలు ఈ ప్రక్రియను పూర్తిచేయగా, మరికొన్ని రాష్ట్రాలు ఇంకా అనర్హులను గుర్తించే పనిలో ఉన్నాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం దేశంలో మొత్తం 79 కోట్ల మంది రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ లక్ష్యం ఖర్చు తగ్గించడం కాదని, నిజంగా అవసరమైన వారికి ఆహార ధాన్యాలు చేరేలా చూడడమేనని స్పష్టం చేశారు.

**ఆహార ధాన్యాలు పంపిణీ**

ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు పంపిణీ చేసే లక్ష్యం యథావిధిగా కొనసాగుతోందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్? జోషి తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ డిజిటలీకరణ వల్లే లబ్ధిదారుల వివరాల ధ్రువీకరణ సులభమైందన్నారు. ప్రస్తుతం పీఎంజీకేవై కింద పంపిణీ అవుతున్న ఆహార ధాన్యాల్లో 98.5 శాతం ఆధార్ ధ్రువీకరణ, ఈ-పాయింట్ ఆఫ్ సేల్ (ఈ-పీఓఎస్) యంత్రాల ద్వారా అందుతున్నాయని చెప్పారు.

**స్మార్ట్ గోదాములు, డిపోలు**

ఆహార ధాన్యాల నిల్వ, పంపిణీ వ్యవస్థలో స్మార్ట్ గోదాములు, డిపోలు వంటి ఆధునిక సాంకేతికతలను ప్రవేశపెడుతున్నామని ప్రహ్లాద్ జోషి చెప్పారు. పూర్తిస్థాయి డిజిటల్ పంపిణీ వ్యవస్థ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. కొవిడ్ తర్వాత ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన సహా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కారణంగా సుమారు 25 కోట్ల మంది కడు పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. దీనిని ఐఎమ్?ఎఫ్?, నీతి ఆయోగ్ వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా ప్రస్తావించాయని మంత్రి చెప్పారు. ఈ ఏడాది ఆహార సబ్సిడీ భారం పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, కేటాయించిన బడ్జెట్‌తోనే ప్రభుత్వం నిర్వహించగలదని ఆయన వెల్లడించారు. ఇదిలా ఉండగా, కొద్ది రోజుల క్రితం ఏపీ పర్యటనకు వచ్చిన ప్రహ్లాద్ జోషి కీలక ప్రకటన చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పౌరసరఫరాల బియ్యం పక్కదారి పట్టకుండా బస్తాలపై క్యూఆర్ కోడ్ ముద్రించడంతో పకడ్బందీగా సరఫరా జరుగుతోందన్నారు. ఈ పైలట్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు బాగా పర్యవేక్షించడంతో విజయవంతమైందని చెప్పారు. ఈ స్ఫూర్తితోనే దేశవ్యాప్తంగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కు చెందిన బియ్యం బస్తాలపై క్యూఆర్ కోడ్ ముద్రించడాన్ని అమలు చేస్తామని వెల్లడించారు. తిరుపతి పర్యటనకు వచ్చిన ప్రహ్లాద్ జోషి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

## రోడ్డు ప్రమాదాల పెరుగుదలలో తెలంగాణ టాప్..



దేశంలోని ఇతర ప్రధాన రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో రహదారి ప్రమాదాలు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2023లో రాష్ట్రవ్యాప్తంగా 22,903 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, 2024 నాటికి ఆ సంఖ్య 25,986కి చేరింది. కేవలం ఏడాది కాలంలోనే ప్రమాదాల సంఖ్య 13.5 శాతం పెరగడం గమనార్హం. ఇది జాతీయ సగటు వృద్ధి రేటు (1.5 శాతం) కంటే చాలా రెట్లు అధికంగా ఉండటం గమనార్హం. ఈ ప్రమాదాల్లో కారణంగా సంభవిస్తున్న మరణాల సంఖ్య సైతం భారీగానే ఉంది. 2024లో రాష్ట్రంలో జరిగిన వివిధ ప్రమాదాల్లో సుమారు 7,900 మంది ప్రాణాలు కోల్పోయారు. మరణాల వృద్ధి రేటు (3.7 శాతం) దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో కంటే తెలంగాణలోనే అత్యధికంగా నమోదైంది. ఈ ప్రమాదాలకు ప్రధాన కారణంగా మితిమీరిన వేగాన్ని అధికారులు గుర్తించారు. ఒక్క అతివేగం వల్లే 7,500 కంటే ఎక్కువ ప్రమాదాలు జరగ్గా, సుమారు 2,760 మంది మృత్యువాత పడ్డారు. వీటితో పాటు హిట్ అండ్ రన్ కేసులు, వాహనాలను వెనుక నుంచి లేదా పక్క నుంచి ఢీకొట్టడం వంటి ఘటనల కూడా వేలాది మంది మరణాలకు కారణమవుతున్నాయి. అయితే, ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరగడంపై రవాణా శాఖ (ఆర్టీఏ) అధికారులు భిన్నమైన వాదన వినిపిస్తున్నారు. గతంలో నమోదు కాని చిన్న చిన్న ప్రమాదాలను కూడా ప్రస్తుతం రికార్డు చేస్తుండటం వల్లే గణాంకాలలో ఈ పెరుగుదల కనిపిస్తోందని వారు చెబుతున్నారు. రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు ఇప్పటికే జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తద్వారా రోడ్ల ఇంజినీరింగ్ లోపాలను సరిదిద్దడం, నిబంధనల అమలును కట్టుదిట్టం చేయడం మరియు ప్రమాద సమయాల్లో తక్షణ అత్యవసర స్పందన వంటి చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## వదంతులు నమ్మొద్దు, ప్రశాంతంగా ఉండండి

నీట్ యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్‌కు మరో మూడు రోజులే సమయం ఉన్న నేపథ్యంలో, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) అభ్యర్థులకు కీలక సూచనలు చేసింది. జూన్ 21 (ఆదివారం) జరగనున్న ఈ పరీక్షకు ప్రశాంతంగా సిద్ధం కావాలని, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులను నమ్మవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎన్టీఏ 'ఎక్స్' వేదికగా విద్యార్థులకు భరోసానిస్తూ ఒక సందేశాన్ని పోస్ట్ చేసింది. "మీరు ఎంతో కష్టపడి సిద్ధమయ్యారు. ఇప్పుడు మీ శ్రమపై నమ్మకం ఉంచాల్సిన సమయం వచ్చింది. ఆందోళన చెందకుండా, తగినంత విశ్రాంతి తీసుకుని పరీక్షలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చండి" అని పేర్కొంది. మే 3న జరిగిన పరీక్ష పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో నీట్ యూజీ-2026 పరీక్ష రద్దయిన సంగతి తెలిసిందే. ప్రతిభావంతులైన విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్టీఏ పునరుద్ఘాటించింది. పరీక్షల పారదర్శక నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వ వివిధ మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా సంస్థల సమన్వయంతో బహుళ అంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అభ్యర్థులు అధికారిక సమాచారం కోసం ఎన్టీఏ వెబ్‌సైట్‌ను మాత్రమే సంప్రదించాలని సూచించింది. పరీక్షల ఒత్తిడిని ఎదుర్కొంటున్న విద్యార్థుల కోసం 'మానస్' (14416) మానసిక ఆరోగ్య హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని ఎన్టీఏ సూచించింది. "ఒత్తిడికి లోనవుతుంటే మీరు ఒంటరి వారని భావించకండి. సహాయం కోరడం బలహీనత కాదు, అది మీ బలానికి నిదర్శనం" అని పేర్కొంది. నిర్ధారణ లేని సమాచారాన్ని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయవద్దని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా కోరింది.

## భవిష్యత్తు ఇంధనంపై కొత్త ఆశలు..

భవిష్యత్‌లో పెట్రోల్, డీజిల్ వంటి సంప్రదాయ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా గ్రీన్ హైడ్రోజన్‌ను భావిస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి నుంచి పరిశ్రమలు, రవాణా రంగం వరకు అనేక అవసరాలకు ఉపయోగపడే ఈ స్వచ్ఛ ఇంధనాన్ని తక్కువ ఖర్చుతో తయారు చేయడం కోసం ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జర్మనీకి చెందిన ఓ స్టార్టప్ కొత్త సాంకేతికతను అభివృద్ధి చేసింది. ఎండ, నీటిని ఉపయోగించి నేరుగా హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేసే ప్రత్యేక ప్యానెల్‌ను రూపొందించినట్లు ప్రకటించింది. జర్మనీలోని కార్ల్‌స్రూహే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (కేఐటీ) నుంచి ఏర్పడిన 'ఫోట్రియాన్' అనే స్టార్టప్ ఈ ప్యానెల్‌ను అభివృద్ధి చేసింది. సాధారణంగా గ్రీన్ హైడ్రోజన్ తయారీకి ముందుగా సోలార్ ప్యానెల్‌లతో విద్యుత్ ఉత్పత్తి చేసి, దానితో ఎలక్ట్రోలైజర్ ద్వారా నీటిని విడదీసి హైడ్రోజన్‌ను పొందుతారు. అంటే రెండు వేర్వేరు వ్యవస్థలు అవసరం అవుతాయి. అయితే ఫోట్రియాన్ రూపొందించిన కొత్త ప్యానెల్‌లో ఈ రెండు దశలు అవసరం ఉండవని సంస్థ చెబుతోంది. ఏప్రిల్‌లో జర్మనీలో నిర్వహించిన హానోవర్ మెస్సే వాణిజ్య ప్రదర్శనలో ఒక చదరపు మీటర్ విస్తీర్ణం గల నమూనా ప్యానెల్‌ను సంస్థ ప్రదర్శించింది. ఈ ప్యానెల్ సూర్యరశ్మిని గ్రహించి, నీటిలోని అణువులను నేరుగా విడదీసి హైడ్రోజన్, ఆక్సిజన్‌లుగా మారుస్తుంది. ఇందులో ఎక్కడా విద్యుత్ ఉత్పత్తి జరగదు. 'ఫోటోక్యాటలిసిస్' అనే ప్రక్రియ ఆధారంగా ఈ సాంకేతికత పనిచేస్తుంది. హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో తాజా పరిశోధన కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. తక్కువ ఖర్చుతో భారీ స్థాయిలో తయారు చేయగలిగే విధంగా ప్యానెళ్లను రూపొందించినట్లు ఫోట్రియాన్ వెల్లడించింది. చిన్న పరిశ్రమల నుంచి భారీ సౌర హైడ్రోజన్ కేంద్రాల వరకు వీటిని వినియోగించే అవకాశం ఉందని పేర్కొంది.

## ఇప్పట్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడం సాధ్యం కాదు




పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా-ఇరాన్ ఒప్పందంతో ముడిచమురు ధరలు తగ్గిన వెంటనే ఇంధన ధరలను తగ్గించలేమని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గినంత మాత్రాన ఇదివరకు పెంచిన ధరలను వెంటనే తగ్గించలేమని పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ తెలిపారు. హర్మూజ్ జలసంధి తెరుచుకున్నప్పటికీ ప్రస్తుతం అక్కడ నౌకల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. తక్కువధరకు లభించే ముడిచమురు భారత్‌కు వచ్చేందుకు ఇంకా సమయం పడుతుందని తెలిపారు. పలు అంశాల వల్ల ఇంధన ధరలను వెంటనే తగ్గించలేమని సురేశ్ గోపి తేల్చిచెప్పారు. ఇటీవల ఇంధన ధరల్లో నమోదైన పెరుగుదలపై స్పందించిన సురేశ్ గోపి, లీటర్?కు సుమారు రూ.3.94 మేర పెరుగుదల ప్రభావం మాత్రమే వినియోగదారులపై పడిందన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు తగ్గాయని చెప్పి వెంటనే ఆ పెరుగదలను వెనక్కి తీసుకోవడం సాధ్యం కాదని పేర్కొన్నారు. చౌకైన ముడి చమురును భారత్?కు తీసుకురావడనాకి హర్మూజ్ జలసంధి గుండా రవాణా చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం ఆ మార్గంలో నౌకల రాకపోకలు అధికంగా ఉండటంతో పరిస్థితులు సాధారణ స్థితికి చేరేందుకు కొంత సమయం పడుతుందని వివరించారు.

**పశ్చిమాసియా యుద్ధ ప్రభావం**

పశ్చిమాసియాలో ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల కారణంగా చమురు కంపెనీలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని సురేష్ గోపీ తెలిపారు. పెరిగిన వ్యయభారాన్ని కొంత మేర కేంద్ర ప్రభుత్వం భరించిందని చెప్పారు. ఈ ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వానికి సుమారు రూ.12 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. అధిక ఇంధన ధరల సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని తగ్గించుకునేలా పన్నుల్లో తగ్గింపు చేయలేదని, అయితే కేంద్ర ప్రభుత్వం, చమురు సంస్థలు వ్యవస్థను కొనసాగించాల్సిన బాధ్యతను నిర్వర్తించాయని అన్నారు.

**కేరళలో ఎయిమ్స్ ఏర్పాటుపై వ్యాఖ్యలు**

కేరళలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్?) ఏర్పాటు అంశంపైనా సురేష్ గోపీ స్పందించారు. ఎయిమ్స్ ఏర్పాటు సాధారణ కొనుగోలు ప్రక్రియ కాదని, దీనికి నిర్దిష్ట విధానాలను అనుసరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ఎయిమ్స్ కోసం గుర్తించిన ప్రదేశాల వివరాలను సంబంధిత కమిటీకి అందించాలని, అనంతరం ఆ ప్రదేశాలపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఆరోగ్య మంత్రి కే మురళీధరన్ ఎయిమ్స్‌ను కేరళలో ఎక్కడైనా ఏర్పాటు చేయవచ్చని చేసిన వ్యాఖ్యల్లో కొంత స్పష్టత లోపించిందని సురేష్ గోపీ అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై చర్చించేందుకు తనను సంప్రదిస్తానని ఆరోగ్య మంత్రి చెప్పినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ఆహ్వానం అందలేదని వెల్లడించారు. ఫిబ్రవరి నుంచి కొనసాగుతున్న పశ్చిమాసియా ఉద్రిక్తతలు ముగిశాయి. ఇటీవల ఇరాన్- అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. తాజాగా ఇరు దేశాలు అధ్యక్షులు అవగాహన ఒప్పందంపై డిజిటల్ సంతకాలు కూడా చేశారు. ఈ ఒప్పందం కుదరడం వల్ల చమురు ధరలు కూడా పడిపోయాయి. అయితే ఈ యుద్ధం కారణంగా గత మూడు నెలలుగా చమురు ధరలు భారీగా పెరిగాయి. అంతేకాకుండగా చమురు సరఫరా వ్యవస్థలో ఏర్పడిన అంతరాయాలు ఏర్పాడ్డాయి. దీంతో ఈ ప్రభావం పూర్తిగా తొలగిపోవడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. చమురు, సహజవాయు సరఫరాలు సాధారణ స్థితికి చేరాయని షిప్పింగ్, బీమా సంస్థలు

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137